Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా “సత్యమేవ జయతే” తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

సంపుటి : 01 సంచిక : 253 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ బుధవారం 08-10-2025 పేజీలు : 12 వెల : 2/-




## నగరం నడిబొడ్డున పొలిటికల్ హీట్.. గెలిస్తే బలం.. ఓడితే సంకటం!

జూబ్లీహిల్స్‌లో గెలిచిన పార్టీ రాష్ట్ర రాజకీయాలను శాసిస్తుందా? వినడానికి కాస్త ఎబ్బెట్టుగా, పెద్ద స్టేట్‌మెంట్‌గా కనిపిస్తోంది గానీ.. అలా అనడానికి కొన్ని కారణాలు కనిపిస్తున్నాయ్. ఎవరు గెలిచినా సరే.. గెలిచిన పార్టీకి అటు లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో అడ్వాంటేజ్ దొరుకుతుంది. పట్టు సడలలేదు అని చెప్పుకోడానికి వీలుంటుంది. స్థానిక సంస్థల ఎన్నికలే కాదు అటుపైన జరిగే గ్రేటర్ హైదరాబాద్ ఎలక్షన్స్‌కు కూడా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికే అన్ని పార్టీలకు ఒక గేట్‌వే అవుతుంది. ఇటు లోకల్‌లో, అటు గ్రేటర్‌లో జెండా ఎగరేస్తే.. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు తాము ఫిట్‌గా ఉన్నామని చెప్పుకోడానికి వీలవుతుంది. అందుకే, రాష్ట్ర రాజకీయాలను శాసించే ఉప ఎన్నిక అనే టాక్ నడుస్తోంది. %జూబ్లీహిల్స్ ఎలక్షన్స్‌ను మినీ అసెంబ్లీ వార్‌గా ఎందుకు చూడకూడదు? ఈ ఎన్నికను ఒక రిఫరెండంగా ప్రభుత్వం తీసుకుంటోందో లేదో గానీ ప్రతిపక్షాలు మాత్రం రిఫరెండమే అంటున్నాయి. స్లమ్ ఏరియాల నుంచి సెలబ్రిటీలుండే హై క్లాస్ ఏరియాల దాకా.. మిడిల్ క్లాస్, అప్పర్ క్లాస్, సెటిలర్స్ ఇలా అన్ని వర్గాల వాళ్లు ఉండే సెగ్మెంట్ జూబ్లీహిల్స్..! అదో మినీ కాస్మోపాలిటన్ కాన్‌స్టిట్యూషన్. పైగా ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు దాటింది. ఈ ఒక్క నియోజకవర్గంలో వచ్చే ఫలితం.. ప్రభుత్వ పాలనాతీరుకు ప్రజలు ఇచ్చే మార్కులుగా, ప్రతిపక్షాల పనితీరుపై ఓ ప్రజాభిప్రాయంగా ఎందుకు తీసుకోకూడదు? సో, ఒక నియోజకవర్గంలో జరిగే బై ఎలక్షన్‌గా చూడకూడదు దీన్ని. తెలంగాణ రాజకీయాలను ములుపుతిప్పే ఒక మినీవార్‌గా చూడొచ్చు. పార్టీలు కూడా అంతే ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. గెలవడానికి కావాల్సిన వ్యూహ ప్రతివ్యూహాలు రెడీ చేసుకుంటున్నాయి. ఇంతకీ%% ఏంటా వ్యూహాలు? జూబ్లీహిల్స్‌లో గెలుపు పార్టీలకు ఎందుకంత ప్రతిష్టాత్మకం. తెలంగాణ రాజకీయాలను టర్న్ చేసే ఎన్నికగా జూబ్లీహిల్స్ వార్‌ను ఎందుకు చూస్తున్నారు..? గెలిచిన పార్టీ రాష్ట్ర రాజకీయాలను శాసిస్తుందా? జూబ్లీహిల్స్‌లో గెలిచిన పార్టీ రాష్ట్ర రాజకీయాలను శాసిస్తుందా? వినడానికి కాస్త ఎబ్బెట్టుగా, పెద్ద స్టేట్‌మెంట్‌గా కనిపిస్తోంది గానీ.. అలా అనడానికి కొన్ని కారణాలు కనిపిస్తున్నాయి. ఎవరు గెలిచినా సరే.. గెలిచిన పార్టీకి అటు లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో అడ్వాంటేజ్ దొరుకుతుంది. పట్టు సడలలేదు అని చెప్పుకోడానికి వీలుంటుంది. స్థానిక సంస్థల ఎన్నికలే కాదు అటుపైన జరిగే...



## గ్రూప్-1 నియామకాలు.. సుప్రీంకోర్టులో ఊరట

- గ్రూప్-1 నియామకాలపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరణ
- హైకోర్టు బెంచ్ మధ్యంతర తీర్పు ఇచ్చినందుకు జోక్యం చేసుకోలేమని వెల్లడి
- డివిజన్ బెంచ్ ఇచ్చే తుది ఉత్తర్వులకు అనుగుణంగా నియామకాలు ఉండాలని వెల్లడి

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి భారత అత్యున్నత న్యాయస్థానంలో ఊరట లభించింది. గ్రూప్-1 నియామకాలపై స్టే విధించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ నియామకాలపై హైకోర్టు బెంచ్ మధ్యంతర తీర్పు వెలువరించినందున ఈ దశలో జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చే తుది ఉత్తర్వులకు అనుగుణంగా నియామకాలు ఉండాలని తేల్చి చెప్పింది. గ్రూప్-1 నియామకాలపై ఇటీవల హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై పలువురు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించడంపై స్టే విధించాలని వాకు కోరారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం స్టే ఇచ్చేందుకు నిరాకరించింది.



## సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీ లోగో ఆవిష్కరణ..

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో కలిసి ధర్మేంద్ర ప్రధాన్ సమ్మక్క - సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ లోగోను ఆయన ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ.. సమ్మక్క - సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ “జ్ఞానం పరమం ధ్యాయం” అనే నినాదంతో, ఇది అనువర్తిత, పరిశోధన, ఆవిష్కరణ-ఆధారిత విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. సాంస్కృతిక వారసత్వం, సంచార జాతుల ప్రజలు ఉండే ప్రాంతంలో సమ్మక్క %-% సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పడుతుందని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. అత్యుత్తమ రీసెర్చ్ యూనివర్సిటీగా సమ్మక్క %-% సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ నిలుస్తుందని.. ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు.. మంగళవారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో కలిసి ధర్మేంద్ర ప్రధాన్ సమ్మక్క %-% సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ లోగోను ఆయన ఆవిష్కరించారు..

ఈ సందర్భంగా ధర్మేంద్ర ప్రధాన్ మాట్లాడుతూ.. సమ్మక్క %-% సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ “జ్ఞానం పరమం ధ్యాయం” అనే నినాదంతో, ఇది అనువర్తిత, పరిశోధన, ఆవిష్కరణ-ఆధారిత విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. యూనివర్సిటీ ద్వారా చాలా విషయాలు వెలుగులోకి తేవచ్చని ధర్మేంద్ర ప్రదాన్ చెప్పుకొచ్చారు. తెలుగు, హిందీ, మరాఠీతో సహా లోకల్ ట్రైబల్ భాషలను మెరుగు పరచవచ్చని వెల్లడించారు.



## శబరిమల అయ్యప్ప భక్తులకు గుడ్ న్యూస్

శబరిమల అయ్యప్ప భక్తులకు గుడ్ న్యూస్. కేరళ పతనంతిట్ట జిల్లాలోని శబరిమల అయ్యప్ప ఆలయాన్ని తులం మాస పూజల కోసం అక్టోబర్ 17-22 వరకు తెరవనున్నారు. అక్టోబరు 17న సాయంత్రం 5 గంటలకు ఆలయాన్ని తెరవనున్నట్లు ట్రావెన్ కోర్ దేవస్వమ్ బోర్డు (టీడీబీ) ప్రకటించింది. ఉదయాస్తమాన పూజ, పడిపూజ, కలశాభిషేకం, పుష్పాభిషేకం వంటి ఐదు రోజుల ప్రత్యేక ఆచారాల తర్వాత అక్టోబర్ 22న రాత్రి 10 గంటలకు మూసివేస్తామని తెలిపింది. ఈ మేరకు ట్రావెన్ కోర్ దేవస్వమ్ బోర్డు ప్రకటన విడుదల చేసింది. మరోవైపు, శబరిమల గర్భగుడి ముందున్న ద్వారపాలక విగ్రహాలకు బంగారు పూతపూసిన రాగి తాపడాలను ఆలయం తెరిచిన వెంటనే అంటే అక్టోబర్ 17న ఏర్పాటు చేస్తామని ట్రావెన్ కోర్ దేవస్వమ్ బోర్డు స్పష్టం చేసింది. కేరళ హైకోర్టు, ఆలయ ప్రధాన పూజారి నుంచి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. కాగా, శబరిమల ఆలయంలోని విగ్రహాల బంగారం తాపడం బరువు తగ్గడంపై జరుగుతున్న వివాదంపై కేరళ దేవస్వమ్ మంత్రి కె. రాధాకృష్ణన్ స్పందించారు. శబరిమల వద్ద అన్ని కార్యకలాపాలు పూర్తి పారదర్శకతతో జరుగుతున్నాయని చెప్పారు. ఈ అంశంపై హైకోర్టు పూర్తి విచారణకు ఆదేశించిందని, నివేదికను అందిన తర్వాత నిందితులపై తదుపరి చర్యలు తీసుకుంటామని

## భారత్ కు విద్యుత్ విక్రయిస్తూ భారీగా ఆదాయం



భారీ వరదలు, కొండచరియలు విరిగిపడటంతో పలు జలవిద్యుత్ ప్రాజెక్టులు దెబ్బతిన్నప్పటికీ, పొరుగు దేశాలకు విద్యుత్ ఎగుమతుల విషయంలో హిమాలయ దేశం నేపాల్ ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) జూలై మధ్యలో ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు భారత్, బంగ్లాదేశ్‌లకు కరెంట్ విక్రయించి ఏకంగా 15 బిలియన్ల నేపాలీ రూపాయలు (భారత కరెన్సీలో సుమారు రూ.937 కోట్లు) ఆర్జించింది. నేపాల్ ఇంధన శాఖ మంత్రి కుల్ మాన్ ఘిసింగ్ కార్యాలయం ఈ వివరాలను అధికారికంగా వెల్లడించింది. ఇటీవల వరదల వల్ల దెబ్బతిన్న జలవిద్యుత్ ప్రాజెక్టుల పరిస్థితిని సమీక్షించేందుకు లోడ్

మిగతా 2లో




## ఆయుధ కొనుగోళ్లలో స్వావలంబనకు పెద్దపీట : రాజ్‌నాథ్ సింగ్

## సహచర మంత్రిపై వ్యాఖ్యలు.. పొన్నం ప్రభాకర్‌పై ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు



తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌పై ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు దాఖలైంది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని, అందుకు ఆయనపై అట్రాసిటీ కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. సహచర మంత్రి అన్న విజ్ఞత లేకుండా, ప్రజల్లో ఉన్నామనే ఆలోచన లేకుండా మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి లక్ష్మణ్‌ను దూషించడం సరికాదని, దీనిని తాము ఖండిస్తున్నామని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆ 'పండిత్ రసగుల్లా' తింటే- ఎన్నికల్లో అభ్యర్థుల విజయం పక్కా!



: బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ గయాలోని పండిత్‌జీ మిఠాయి దుకాణం మరోసారి వార్తల్లోకెక్కింది. ఇక్కడ అర కిలో నుంచి 2 కేజీల వరకు రసగుల్లాలు తయారు చేస్తారు. ఇతర దుకాణాల్లోనూ తయారు చేసినప్పటికీ వీటికి ప్రత్యేకత ఉందని స్థానికులు చెబుతారు. గతంలో ఈ రసగుల్లాలను మాజీ ముఖ్యమంత్రులు, కేంద్ర నాయకులు, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వంటి ప్రముఖ రాజకీయ వ్యక్తులు రుచి చూడడం గమనార్హం. మరోవైపు బిహార్ అసెంబ్లీ ఎన్నిలకు నగారా మోగిన నేపథ్యంలో ఈ దుకాణం వైపు రాజకీయ నాయకులను ఆకర్షిస్తోంది.

బిహార్‌లో ఇప్పుడు అన్ని రాజకీయ పార్టీలు విజయం సాధించేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ రాజకీయ సందడి మధ్య, గయాలోని పండిత్‌జీ మిఠాయి షాప్‌లో తయారుచేసే రసగుల్లా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆ రసగుల్లా రుచితో పాటు ఎన్నికల్లో విజయం అందిస్తుందనే నమ్మకమే ఇందుకు కారణం. టేకరీ అసెంబ్లీ ప్రాంతంలోని పంచన్‌పూర్ మార్కెట్‌లో ఉన్న ఈ షాప్, 'గల్ఫార్ రసగుల్లాల'కు ప్రసిద్ధి చెందింది. ఈ రసగుల్లాలు అర కిలోగ్రాము నుండి రెండు కిలోగ్రాముల వరకు బరువు ఉంటాయి. ఒక రసగుల్లా ధర రూ.300 నుంచి రూ.600 వరకు ఉండగా, చిన్న వేరియంట్లు రూ.10%-%రూ.15కి లభిస్తాయి.గయా జిల్లాలో టికారి అసెంబ్లీ సెగ్మెంట్ ఉంది. ఈ నియోజకవర్గం పరిధిలోని పంచన్‌పుర్ మార్కెట్ లో ఉన్న పండిట్ జీ మిఠాయి దుకాన్ అనే స్వీట్ షాప్ ఎన్నికల సమయంలో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంది. పండిట్‌జీ రసగుల్లా దుకాణాన్ని 1969లో నలుగురు సోదరులు ప్రారంభించారు. చిన్న గుడిసెలో ప్రారంభమైన ఈ షాప్, ఇప్పుడు బాగా అభివృద్ధి చెందింది. ఇక్కడ 50 గ్రాముల రసగుల్లా నుంచి రెండున్నర కేజీల రసగుల్లా లభిస్తుంది. అయితే 2 కేజీల కంటే ఎక్కువ బరువున్న రసగుల్లాలను ఎన్నికల సమయంలో, వివాహ వేడుకలకు ఆర్డర్ చేస్తారు. పండగ సందర్భాలలో ప్రజలు వాటిని కొనుగోలు చేస్తుంటారు. అలాగే పండిట్ జీ దుకాణంలో దొరికే రసగుల్లా ప్రముఖ రాజకీయ నాయకులకు సుపరిచితమే. ఎన్నికల ప్రచార సమయంలో, విజయం తర్వాత స్థానిక నాయకులు తరచుగా రసగుల్లాలను తమ పార్టీ అగ్ర నాయకత్వానికి బహుమతులుగా పంపుతారు.జననాయక్ కర్పూరి ఠాకూర్, దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, సీఎంలు జగన్నాథ్ మిశ్రా, సీఎం నీతీశ్ కుమార్, లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీ దేవి, జితన్ రామ్ మాంఝీ సహా అనేక మంది ఈ ఎన్నికల రసగుల్లా లేదా గల్ఫర్ రసగుల్లాను రుచి చూశారు. ఈ రసగుల్లాను ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు శుభసూచికంగా భావిస్తారు. అందుకే చాలా మంది ముఖ్యమంత్రులు, మంత్రులు ఎన్నికల ప్రచార సమయంలో పండిట్ జీ రసగుల్లాలను రుచి చూస్తారు. ముఖ్యంగా టెకారి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసే అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించినప్పుడు వారు పండిట్ జీ రసగుల్లాలను శు భసూచకంగా తినడం ఎప్పటికీ మర్చిపోరు.%తొలి ఎన్నికలో కాంగ్రెస్ జయకేతనం- ఇప్పుడు హెచ్ఏఎం పార్టీటికారి జనరల్ రిజర్వ్‌డ్ సీటు. ఇక్కడ షెడ్యూల్డ్ కులాల జనాభా దాదాపు 23.88 శాతం. 6 శాతం ముస్లిం ఓటర్లు ఉన్నారు. 1957లో ఇక్కడ తొలిసారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన రామేశ్వర్ మాంఝీ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2020లో హిందుస్థానీ అవామీ మోర్చా (హెచ్ఏఎం) పార్టీకి చెందిన అనిల్ కుమార్ విజయకేతనం ఎగురవేశారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో అనిల్ కుమార్‌కు 70,359 ఓట్లు రాగా, ఆయన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ నేత సుమంత్ కుమార్ కు 67,729 ఓట్లు వచ్చాయి. దీంతో 2,630 ఓట్ల తేడాతో అనిల్ కుమార్ గట్టెక్కారు. టికారి ఒక అద్భుతమైన పర్యటక ప్రాంతం, అందుకే దీన్ని జిల్లాగా చేయాలని డిమాండ్లు ఉన్నాయి.కాగా, యావత్ దేశం ఆసక్తిగా ఎదురు చూసిన బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది. నవంబరు 6, 11 తేదీల్లో రెండు విడతల్లో బీహార్‌లో పోలింగ్, నవంబరు 14వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ క్రమంలో అన్ని పార్టీలు ఇప్పటికే బలమైన అభ్యర్థుల వేటలో పడ్డాయి. అలాగే ఎన్‌డీఏ, మహాగట్ బంధన్ కూటములు సీట్ల సర్దుబాటును మరింత వేగవంతం చేశాయి. త్వరలో సీట్ల సర్దుబాటును పూర్తి చేసి అభ్యర్థులను ప్రకటించనున్నాయి.

# శబరిమల అయ్యప్ప భక్తులకు గుడ్ న్యూస్

అన్నారు.శబరిమల అయ్యప్పను దర్శించుకోవాలనుకునే భక్తులు తప్పనిసరిగా వర్చువల్ క్యూ విధానంలో దర్శన టికెట్లు పొందొచ్చు. తులం మాస దర్శనం కోసం బుకింగ్‌లు సోమవారం సాయంత్రం 5 గంటలకు అధికారిక వెబ్ సైట్ sabarimala online.org ద్వారా ప్రారంభమయ్యాయి. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలకు ఆన్‌లైన్ బుకింగ్ నుంచి మినహాయింపును ఇచ్చారు. ప్రస్తుతం వర్చువల్ క్యూ వ్యవస్థను నిర్వహిస్తున్న కేరళ పోలీసులు భక్తుల భద్రత గురించి చర్యలు తీసుకుంటున్నారు. సజావుగా తీర్థయాత్ర అనుభవాన్ని పొందడానికి భక్తుల సహకారం కూడా తమకు అవసరమని తేల్చిచెప్పారు. రోజువారీ యాత్రికుల సంఖ్యను పరిమితం చేసే వర్చువల్ క్యూ వ్యవస్థను, అంచనా వేసిన రద్దీని నిర్వహించడానికి అమలు చేస్తున్నారు.కేరళలోని శబరిమల ఆలయంలోని స్వర్ణతాపడం వివాదం విషయంలో కేరళ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వివాదాన్ని పరిశీలించడానికి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. దర్యాప్తు నివేదికను ఒక నెలలోపు సమర్పించాలని, దానిని బహిర్గతం చేయకూడదని నొక్కి చెప్పింది. ఐదుగురు సభ్యులతో కూడిన ఈ సిట్‌కు ఏడీజీపీ హెచ్ వెంకటేశ్ నేతృత్వం వహిస్తారు. స్వర్ణతాపడంపై ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డు విజిలెన్స్ టీమ్ జరిపిన ప్రాథమిక విచారణ నివేదికను పరిశీలించిన అంతరం కేరళ హైకోర్టు కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. ప్రముఖ శబరిమల ఆలయంలోని విగ్రహాల బంగారం తాపడం బరువు తగ్గడంపై కోర్టు తీవ్రంగా పరిగణించింది. ఈ ఘటన భారత శిక్షాస్మృతి (ఐపీసీ) ప్రకారం తీవ్రమైన నేరంగా పరిగణిస్తామని పేర్కొంది.మరోవైపు, శబరిమల ఆలయంలోని గర్భగుడిలో ఉపయోగించిన స్వర్ణ తాపడాలు అదృశ్యమయ్యాయనే ఆరోపణలపై కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కేరళ అసెంబ్లీలో నిరసన చేపట్టింది. ఆలయంలో జరిగిన తీవ్రమైన ప్రజా విశ్వాస ఉల్లంఘనపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని విపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. అలాగే బ్యానర్లు పట్టుకుని నినాదాలు చేస్తూ స్పీకర్ వెల్‌లోకి దూసుకెళ్లారు. దీంతో సభలో కాసేపు గందరగోళ వాతావరణం నెలకొంది. స్పీకర్ ఏఎన్ షంషేర్ ప్రశ్నోత్తరాలను నిలిపివేసి, సభను కాసేపు తాత్కాలికంగా వాయిదా వేశారు.2019లో చెన్నై వర్క్ షాపుకు గోల్డ్ ప్లేటింగ్ కోసం అయ్యప్ప ఆలయంలోని స్వర్ణ తాపడాలను పంపారు. అయితే వీటి నిర్వహణలో అవకతవకలు జరిగాయని ఇటీవల టీడీబీ విజిలెన్స్ నివేదికలో వెల్లడైంది. బంగారం బరువులో వ్యత్యాసాలు కనిపించాయి. ఇక 2019లో ఆలయానికి తాను విరాళంగా ఇచ్చిన రెండు బంగారు తాపడాలు కనిపించడం లేదని ఉన్నికృష్ణన్ పొట్టి ఆరోపించిన తర్వాత వివాదం మరింత తీవ్ర రూపం దాల్చింది. ఈ క్రమంలో కేరళ హైకోర్టు ఈ అంశంపై సిట్ విచారణకు ఆదేశించింది.

# భారత్ కు విద్యుత్ విక్రయిస్తూ భారీగా ఆదాయం

డిస్పాచ్ సెంటర్‌ను సందర్శించిన అనంతరం ఈ ప్రకటన విడుదల చేశారు. సుమారు 1000 మెగావాట్ల విద్యుత్‌ను పొరుగు దేశాలకు విక్రయించడం ద్వారా ఈ ఆదాయం సమకూరినట్లు తెలిపారు.

దేశీయ అవసరాలు తీరిన తర్వాత మిగులు విద్యుత్‌ను ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ (%×జు-శ%) ద్వారా భారత్‌కు నేపాల్ విక్రయిస్తోంది. అంతేకాకుండా, హర్యానా, బీహార్ రాష్ట్రాలతో నేరుగా ద్వైపాక్షిక ఒప్పందాలు కూడా కుదుర్చుకుంది. మరోవైపు, భారత ట్రాన్స్‌మిషన్ వ్యవస్థను ఉపయోగించుకుని బంగ్లాదేశ్‌కు కూడా రోజుకు 40 మెగావాట్ల విద్యుత్‌ను ఎగుమతి చేస్తోంది.ఇటీవల సంభవించిన వరదల కారణంగా 32 జలవిద్యుత్ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయని, అయినప్పటికీ విద్యుత్ ఎగుమతులపై ఎలాంటి ప్రభావం పడలేదని నేపాల్ విద్యుత్ అథారిటీ ప్రతినిధి రాజన్ ధాకల్ స్పష్టం చేశారు. "వరదల వల్ల దెబ్బతిన్న ప్రాజెక్టుల ఉత్పత్తి సామర్థ్యం తక్కువే. దానికి తోడు పండుగల సీజన్ కావడంతో దేశంలో విద్యుత్ వాడకం కూడా తగ్గింది. దీంతో ఎగుమతులకు ఎలాంటి ఆటంకం కలగలేదు" అని ఆయన వివరించారు.ఒకప్పుడు తీవ్రమైన విద్యుత్ కోతలతో సతమతమైన నేపాల్, 2021 నుంచి మిగులు విద్యుత్‌ను భారత్‌కు ఎగుమతి చేస్తూ కీలక ఆదాయ వనరుగా మార్చుకుంది. ప్రస్తుతం దేశంలో దాదాపు 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉంది. 2035 నాటికి 28,500 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసి, అందులో 15,000 మెగావాట్లను ఎగుమతి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# ఆయుధ కొనుగోళ్లలో స్వావలంబనకు పెద్దపీట : రాజ్‌నాథ్ సింగ్

**దిల్లీలో జరిగిన రక్షా నవాచార్ సంవాద్ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్‌నాథ సింగ్ - ఆయుధ కొనుగోళ్లలో స్వావలంబనకు పెద్దపీట వేస్తున్నట్లు వెల్లడి**

జాతీయ భద్రత సవాళ్లను ఎదుర్కొనేందుకు ఆయుధ కొనుగోళ్లలో స్వావలంబనకు పెద్దపీట వేస్తున్నట్లు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో దేశీయ సంస్థల నుంచి రూ.1.20లక్షల కోట్లు విలువ చేసే ఆయుధాలు కొనుగోలు చేసినట్లు చెప్పారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడానికి అవసరమైన మూడు ప్రధాన లక్ష్యాల ప్రాధాన్యత గురించి వివరించారు. మంగళవారం దిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ కీలకమైన రక్షణ సామర్థ్యాల్లో స్వావలంబన సాధించాలని పేర్కొన్నారు. యుద్ధరంగంలో మారుతున్న పరిస్థితుల పట్ల ప్రభుత్వం పూర్తి అవగాహనతో ఉందన్నారు.

'భారత్ ఇప్పటికే ఆధునిక సాంకేతిక రంగాలలో ముందంజలో ఉంది. కానీ దేశాన్ని అగ్రగామిగా మార్చడానికి కొత్త, ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానాల్లో మరింత అభివృద్ధి సాధించాలి. 2047 నాటికి వికసిత్ భారత్ మారాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నప్పుడు మూడు ప్రధాన అంశాలను గుర్తుంచుకోవాలి. మొదటిగా కీలక రక్షణ సామర్థ్యాలలో ఉన్నత స్థాయి స్వావలంబన సాధించాలి. రెండవది, రక్షణ రంగంలో ప్రపంచ ఎగుమతిదారుగా మారాలి. మూడవది, ఆధునిక సాంకేతిక రంగాలలో భారత్‌ను ముందుకు తీసుకెళ్లేందుకు, కొత్త, ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానాల్లో పురోగతి సాధించాలి. ఈ మూడు లక్ష్యాలను చేరుకోగలిగితే, భారత్‌ను 2047 నాటికి వికసిత దేశంగా మాత్రమే కాకుండా, రక్షణ ఆవిష్కరణలో ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా మార్చవచ్చు' అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.ఆధునిక యుద్ధాలు సాంకేతికత ఆధారంగా మారిపోయాయని మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ఈ మార్పును స్పష్టంగా చూశామని చెప్పారు. డ్రోన్లు, యాంటీ-డ్రోన్ వ్యవస్థలు, వైమానిక రక్షణ వ్యవస్థలు వంటి నాన్-కాంటాక్ట్ వార్‌ఫేర్ ప్రాముఖ్యత గణనీయంగా పెరిగిందని తెలిపారు. ఫలితంగా సవాళ్లు, బాధ్యతలు రెండు కూడా పెరిగాయని చెప్పారు. మనం ప్రస్తుత అత్యాధునిక సాంకేతికతలు ఏఐ, క్వాంటం టెక్నాలజీ వంటి వాటిని నేర్చుకోవాలని చెప్పారు. వాటినే కాకుండా ప్రపంచంలో ఇంకా ఆవిష్కరించని భవిష్యత్ సాంకేతికతలపైనా కూడా దృష్టి పెట్టాలని రాజనాథ్ సింగ్ పేర్కొన్నారు.

2024-25 ఆర్థిక సంవత్సరంలో దేశీయ సంస్థల నుంచి రూ.1.20లక్షల కోట్లు విలువ చేసే ఆయుధాలు కొనుగోలు చేసినట్లు రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. '2021-22లో దేశీయంగా ఆయుధాల కొనుగోళ్లు దాదాపు రూ.74వేల కోట్లు ఉండేవి. కానీ 2024-25లో దేశీయంగా ఆయుధాల కొనుగోళ్లు రూ.1.20లక్షల కోట్లకు చేరాయి. ఈ మార్పు కేవలం డేటా మాత్రమే కాదు ప్రభుత్వ ఆలోచన విధానం కూడా. ఏటా రక్షణ శాఖ చేసే ఆయుధ కొనుగోళ్లలో 25శాతం సూక్ష్మ, చిన్న సంస్థల నుంచి సేకరించాలని విధానపరమైన నిర్ణయం తీసుకున్నాం. ప్రస్తుతం 350కిపైగా రక్షణ పరికరాలను సూక్ష్మ, చిన్న సంస్థల నుంచే కొనుగోలు చేస్తున్నాం.

## కాల్పుల భయాలు పటాపంచలు- కంటిచూపు లేకపోయినా మనసులను కదిలించే పాటలు



: ఆమె కళ్లతో ఈ ప్రపంచాన్ని చూడలేదు. కానీ మనుషులను బాగా అర్థం చేసుకోగలదు. వారి మనసులను తేలికపరిచే చక్కటి పాటలను పాడగలదు. ప్రతీ మదిలో భక్తిభావాన్ని రగల్చగలదు. మావోయిస్టుల కంచుకోటలోని పోలంపల్లి గ్రామానికి చెందిన ఆ బాలికను అందరూ 'సుక్మా లతా మంగేష్కర్' అని పిలుస్తుంటారు. ఆమె పాటలు బుల్లెట్ల కంటే పదునైనవని, తమ హృదయాల్లో నిలిచిపోయాయని గ్రామస్థులు అంటున్నారు. ఇంతకీ ఆ బాలిక కంటిచూపును ఎలా కోల్పోయింది ? సుక్మా లతా మంగేష్కర్ అనే పేరును ఎలా సంపాదించింది ? తుపాకీ కాల్పుల శబ్దాలతో ఏర్పడిన భయాలను ఆమె పాటలు ఎలా మటుమాయం చేశాయి ? ఈ కథనంలో తెలుసుకుందాం.ఆమె పేరు సోధి వీరే. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా పోలంపల్లి గ్రామానికి చెందిన సోధి లక్మా కుమార్తె. ఆయన దోర్నపాల్‌లోని ఒక మిల్లులో దినసరి కూలీగా పని చేస్తున్నారు. సోధి వీరే జన్మించిన కొన్నేళ్లకే కంటిచూపును కోల్పోయింది. పేదరికం కారణంగా ఆమెకు తల్లిదండ్రులు వెంటనే వైద్యం చేయించలేకపోయారు. దీంతో సోధి వీరేకు శాశ్వతంగా కంటిచూపు దూరమైంది. ఆకార్ సంస్థకు చెందిన గురుకుల పాఠశాలలో ఆమెను చదివించారు. అక్కడ సాధారణ విద్యతో పాటు సంగీతాన్ని కూడా నేర్పించారు. ఈవిధంగా పాటలు, గేయాలు, గీతాలను అద్భుతంగా ఆలపించడాన్ని సోధి వీరే నేర్చుకున్నారు. ప్రస్తుతం సుక్మాలోని పీఎం శ్రీ స్కూల్‌లో ఆమె ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నారు. కష్టాలను ఎదుర్కొంటూ, పేదరికం, వైకల్యంతో పోరాడుతున్నప్పటికీ సోధి వీరే ఎన్నడూ ఆత్మ స్థైర్యాన్ని కోల్పోలేదు. ఆత్మవిశ్వాసంతో ప్రతి కష్టాన్ని ధైర్యంగా ఎదుర్కొంది.పోలంపల్లి గ్రామంలో సోధి వీరే చాలా ఫేమస్. అందరూ ఆమెను 'సుక్మా లతా మంగేష్కర్' అని పిలుస్తుంటారు. ఈ ఊరి చుట్టూ ఉన్న అడవులు ఒకప్పుడు మావోయిస్టులకు కంచుకోట. ఈ అడవుల్లో గతంలో ఎన్నో ఎన్‌కౌంటర్లు జరిగాయి. రక్తపాతం చోటుచేసుకుంది. తుపాకీ కాల్పుల మోతల వల్ల ఇక్కడి ప్రజల మనసుల్లో భయాలు నాటుకుపోయాయి. ఈ భయాలు, ఆందోళనలను పటాపంచలు చేసే మహత్తర అస్త్రంగా సోధి వీరే గొంతుక మారింది. 'ఆవో గాయే మహిమా భోలేనాథ్ కి' లాంటి ఎన్నో భక్తిగీతాలతో పోలంపల్లి గ్రామస్థులను ఆమె చైతన్యవంతం చేస్తున్నారు. ఈ పాటలు విన్నవారు ఎవరైనా సరే సోధి వీరేకు కంటిచూపు లేదంటే అస్సలు నమ్మరు. ఆమె పాటల నుంచి తాము పొందిన స్ఫూర్తి గురించి వివరిస్తారు. ఊరిలోని ఆలయ సమావేశం, గ్రామసభల్లోనూ సోధి వీరే పాటలు పాడుతుంటుందని గ్రామస్థులు ఈటీవీ భారత్‌కు చెప్పారు. మ్యూజిక్ టీచర్ కావాలనేది సోధి వీరే జీవిత లక్ష్యమని, ఆమెకు సంగీతపరంగా మరింత శిక్షణ అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఉన్నతాధికారులు సహకారాన్ని అందించాలని వారు కోరారు.'సోధి వీరే భక్తి పాటలు పాడుతుంటే, దేవుడే ఆమె ద్వారా మాట్లాడుతున్నట్లు అనిపిస్తుంది. మా ఊరిలో జరిగే ప్రతీ పెద్ద కార్యక్రమంలోనూ ఆమె తప్పకుండా పాటలు పాడుతుంటుంది. మా అందరిలో భక్తిభావాన్ని పెంచుతుంది. సోధి వీరే పాటలు విని మాలోని భయాలు, ఆందోళనలు తొలగిపోతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఆమెకు ప్రభుత్వం చేయూతను అందించాలి. వారి కుటుంబాన్ని ఆదుకోవాలి' అని పోలంపల్లి గ్రామస్థుడు మాధవ్ భీమా అన్నారు.

'నా కూతురు సోధి వీరే చిన్నప్పుడే కంటి చూపు కోల్పోయింది. మా చేతిలో డబ్బుల్లేక అప్పట్లో సరైన చికిత్స చేయించలేకపోయాం. దేవుడు ఆమెకు కళ్లకు బదులుగా గొంతును బహుమతిగా ఇచ్చాడు. అందుకే సోధి వీరే అద్భుతంగా పాటలు పాడుతోంది. కంటిచూపు లేకపోయినా, ఆమె ఎప్పుడూ ఎవరిపైనా ఆధారపడదు. ప్రతీ పనిని స్వయంగా చేసుకుంటుంది. నా కుమార్తె పాటల ద్వారా సుక్మా జిల్లాలో ఫేమస్ అయినందుకు గర్వంగా ఉంది' అని సోధి వీరే తండ్రి సోధి లక్మా తెలిపారు.

'మా ఊరి వాళ్లు నన్ను సుక్మా లతా మంగేష్కర్ అని పిలుస్తుంటారు. నాది అంత పెద్ద స్థాయి కాదు. లతా మంగేష్కర్ ముందు నేను చాలా చిన్నదాన్ని. నా ప్రతిభకు ప్రభుత్వం మద్దతు, శిక్షణ అవసరం. మ్యూజిక్ టీచర్ కావాలనేది నా జీవిత లక్ష్యం. నా గొంతుక ద్వారా ఇతరులకు మనశ్శాంతిని అందిస్తున్నందుకు సంతోషంగా, సంతృప్తిగా ఉంది' అని సోధి వీరే చెప్పారు.

## నెట్ ఫ్లిక్స్ తో చేతులు కలిపిన కేంద్ర ప్రభుత్వం

యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్, ఎక్స్‌టెండెడ్ రియాలిటీ (ఏవీజీసీ-ఎక్స్ఆర్) రంగాల్లో రాణించాలనుకునే భారతీయ విద్యార్థులకు ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ అండగా నిలవనుంది. ఈ రంగంలో నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీ (ఐఐసీటీ), ఫిక్కీతో కలిసి నెట్‌ఫ్లిక్స్ ఒక కీలక ఒప్పందం కుదుర్చుకుంది.

ఫిక్కీ ఫ్రేమ్స్ 25వ ఎడిషన్ సందర్భంగా కేంద్ర సమాచార, ప్రసార శాఖ కార్యదర్శి సంజయ్ జాజు సమక్షంలో ఈ మూడు సంస్థలు అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకాలు చేశాయి. ఈ భాగస్వామ్యంలో భాగంగా, ఐఐసీటీ విద్యార్థుల కోసం పాఠ్యప్రణాళిక (కరికులం) అభివృద్ధిలో నెట్‌ఫ్లిక్స్ సహకరించనుంది. అంతేకాకుండా, పరిశ్రమలోని నిపుణులతో విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవాన్ని అందించేందుకు కృషి చేయనుంది.ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు వర్క్‌షాప్‌లు, మాస్టర్‌క్లాస్‌లు, గెస్ట్ లెక్చర్‌లు నిర్వహించనున్నారు. తద్వారా విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను అందించి, వారిని పరిశ్రమకు సిద్ధం చేయనున్నారు. ఐఐసీటీతో కలిసి ఎంపిక చేసిన కొంతమంది ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు కూడా అందజేయనున్నట్లు నెట్‌ఫ్లిక్స్ ప్రకటించింది.

ఈ సందర్భంగా నెట్‌ఫ్లిక్స్ ఇండియా గ్లోబల్ అఫైర్స్ డైరెక్టర్ మహిమా కౌల్ మాట్లాడుతూ, "భారత ఏవీజీసీ రంగాన్ని బలోపేతం చేయాలన్న ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా ఈ ఒప్పందం కుదిరింది. ప్రతి సృజనాత్మక విద్యార్థికి సరైన అవకాశాలు కల్పించి, వినోద రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడమే మా లక్ష్యం" అని తెలిపారు.ఐఐసీటీ సీఈఓ డాక్టర్ విశ్వాస్ దేవ్‌స్కర్ మాట్లాడుతూ, "విద్యా రంగానికి, సృజనాత్మక పరిశ్రమకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుంది. ప్రపంచ స్థాయి శిక్షణతో తర్వాతి తరం కథకులను, టెక్నాలజీ నిపుణులను తయారు చేస్తాం" అని అన్నారు. ఫిక్కీ ఏవీజీసీ-ఎక్స్ఆర్ ఫోరమ్ ఛైర్మన్ ముంజల్ ష్రాఫ్ కూడా ఈ ఒప్పందంపై హర్షం వ్యక్తం చేశారు. ఇది భవిష్యత్తుకు అవసరమైన ప్రతిభను ప్రోత్సహించడానికి, స్థిరమైన వృద్ధికి మార్గం సుగమం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## మరో విశిష్ట గౌరవం అందుకున్న మోహన్ లాల్...

భారతీయ సినీ రంగంలో అత్యంత ప్రజాదరణ పొందిన నటులలో ఒకరైన మోహన్‌లాల్‌కు సైన్యం నుంచి అరుదైన గౌరవం లభించింది. సమాజానికి ఆయన అందిస్తున్న విశిష్ట సేవలు, సాయుధ దళాలతో కొనసాగిస్తున్న అనుబంధాన్ని గుర్తిస్తూ భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది ఆయన్ను ప్రత్యేకంగా సత్కరించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో మోహన్‌లాల్‌కు 'చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ కమెండేషన్ కార్డ్'ను అందజేశారు.ఆయనలోని సేవా స్ఫూర్తి, దాతృత్వం, సైన్యం పట్ల చూపిస్తున్న అపారమైన గౌరవానికి చిహ్నంగా ఈ ప్రశంసాపత్రాన్ని అందజేసినట్లు ఆర్మీ వర్గాలు తెలిపాయి. మోహన్ లాల్ కు విశిష్ట పురస్కారంపై ఆర్మీ ఓ ప్రకటన చేసింది.దేశ నిర్మాణ కార్యక్రమాలలో, సైన్యం చేపట్టే మానవతా సహాయక చర్యలలో మోహన్‌లాల్ నిరంతరం అందిస్తున్న మద్దతుకు గుర్తింపుగా ఈ గౌరవం అందిస్తున్నట్టు సైన్యం వెల్లడించింది.సాయుధ దళాలకు మోహన్‌లాల్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నారని ప్రశంసించింది. ముఖ్యంగా, సైనికులను గౌరవించే కార్యక్రమాలలో ఆయన చురుకుగా పాల్గొనడం, యువత సైన్యంలో చేరేలా స్ఫూర్తి నింపడం, సమాజంలో సైన్యం పాత్రపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను ఆర్మీ ప్రత్యేకంగా కొనియాడింది.మోహన్‌లాల్ వంటి ప్రముఖులు సైన్యానికి మద్దతుగా నిలవడం వల్ల సాయుధ దళాలకు, పౌరులకు మధ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఈ సందర్భంగా ఆర్మీ పేర్కొంది. 'సేవ... దేశ ప్రథమ కర్తవ్యం' అనే స్ఫూర్తిని మోహన్‌లాల్ తన చర్యల ద్వారా ప్రతిబింబిస్తున్నారని అభిప్రాయపడింది. ఈ సత్కారం ద్వారా ఆయన నిబద్ధతకు తగిన గౌరవం ప్రకటిస్తున్నామని సైన్యం వివరించింది.మోహన్‌లాల్ కేవలం నటుడిగానే కాకుండా భారత టెరిటోరియల్ ఆర్మీలో గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదాలో కూడా ఉన్నారు. 2009 మే నెలలో ఆయనకు ఈ గౌరవం దక్కింది. అప్పటి నుంచి ఆయన సైన్యంతో లోతైన సంబంధాన్ని కొనసాగిస్తూ, దేశ సేవ, క్రమశిక్షణ, జాతీయ భావం వంటి విలువలకు ప్రతీకగా నిలుస్తున్నారు. ముఖ్యంగా, 2024 ఆగస్టులో కేరళలోని వాయనాడ్‌లో సంభవించిన ప్రకృతి విపత్తు సమయంలో ఆయన స్వచ్ఛందంగా సహాయక చర్యల్లో పాల్గొని తన సేవాభావాన్ని చాటుకున్నారు.విశ్వశాంతి ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా మోహన్‌లాల్ దేశవ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. విద్య, వైద్యం, నైపుణ్యాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో ఆయన ఫౌండేషన్ అలుపెరగని కృషి చేస్తోంది.

## చిట్టిగిద్ద లో విషాద ఘటన

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య..



సత్యమేవ జయతే – వికారాబాద్ జిల్లా /నవాబ్ పేట్ : నవాబుపేట మండలం చిట్టి గిద్ద గ్రామ శివారులో ఓ విషాదకర ఘటన చోటుచేసుకుంది. రాములు అనే వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడడం స్థానికులను షాక్‌కు గురి చేసింది.ప్రాథమిక సమాచార ప్రకారం, రాములు కొంతకాలంగా కుటుంబ సమస్యలతో మానసికంగా ఒత్తిడికి గురయ్యాడని స్థానికులు చెబుతున్నారు. ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## మత తత్వం ఎక్కువైతే

## దేశ మనుగడకు ముప్పు




సత్యమేవ జయతే/హత్నూర:దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయ్ పై ధర్మాసనం లోనే చెప్పు లేపీ అవమానపర్చడం అత్యంత హేయమైన చర్యగా ఖండిస్తున్నాను. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ లో ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ రాజ్ సామాజిక కార్యకర్త కిషన్ రావు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం గల మన భారత దేశంలో అతి పోకడలు విపరీత ధోరణ స్థాయికి చేరుకుంటున్నాయి. సోమవారం నాడు సుప్రీమ్ కోర్టులో ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయ్ పై బీజేపీ ఎంపీ రాకేష్ కులవివక్ష చూపిస్తూ చెప్పు లేపి అవమాన పరిచడం మత అహంకారానికి నిదర్శనం.రాజ్యాంగ స్ఫూర్తితోనే పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికై అదే రాజ్యాంగ బద్ధంగా నియమితులైన ప్రధాన న్యాయమూర్తి ని గౌరవించక పోవడం మూరత్వం. ముమ్ముందు పరిస్థితులు ఇలాగే ఉంటే దేశ మనుగడకు ముప్పు తప్పదు. ప్రధాన న్యాయమూర్తిని అవమాన పరిచిన ఎంపీనీ భర్తరఫ్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం

## కొమురం భీమ్ 65వ వర్ధంతి సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ హాల్లో ఘనంగా నివాళులు అర్పించిన వికారాబాద్ జిల్లా కలెక్టర్పించిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా. వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు గౌరవప్రదంగా నివాళి అర్పించారు.మంగళవారం ఐ.డి.ఓ.సి. ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హార్స్ చౌదరి, డి.ఆర్.ఓ. మంగీలాల్, డి.టి.డి.ఓ. కమలాకర్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.కొమురం భీమ్ స్ఫూర్తిని స్మరించుకుంటూ ఆయన త్యాగాలు, పోరాటం గురించి కలెక్టర్ మాట్లాడారు.. అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సీజేఐపై దాడికి నిరసనగా విధుల బహిష్కరణ




సత్యమేవ జయతే : మెట్‌పల్లిమెట్‌పల్లి : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై దాడికి నిరసనగా మంగళవారం మెట్‌పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. కోర్టు ప్రాంగణం ఎదుట న్యాయవాదుల నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ న్యాయవ్యవస్థను దేశంలోని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, కించపరిచే విధంగా ఎవరు వ్యవహరించినా చట్టపరంగా శిక్షార్హులే అవుతారని అన్నారు.దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిపై దాడికి పాల్పడిన న్యాయవాదిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఏజీపీ అబ్దుల్ హఫీజ్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఆర్.ఆర్. లైన్‌మెంట్ వ్యతిరేక ధర్నాకు రైతుల యత్నం

## ముందస్తు అరెస్టులు ఉద్రిక్తతకు దారితీశాయి






సత్యమేవ జయతే – వికారాబాద్ జిల్లా/నవాబుపేట: రీజినల్ రింగ్ రోడ్ (ఆర్.ఆర్.ఆర్.) లైన్‌మెంట్ మార్పు కోసం ఉద్యమానికి సిద్ధమైన నవాబుపేట ప్రాంత రైతులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఎండీఏ కార్యాలయం వద్ద ధర్నా పెట్టేందుకు రైతులు బయలుదేరే ముందు పోలీసులు తెల్లవారుజామునే గ్రామాల్లో బందోబస్తు పెంచి, పలువురు రైతులను అరెస్ట్ చేశారు. దీంతో జిల్లాలో ఉద్రిక్తత చోటుచేసుకుంది.రైతుల ప్రకారం, తాము శాంతియుతంగా తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయాలనే ఉద్దేశ్యంతో బయలుదేరేందుకు సిద్ధమయ్యామని పేర్కొన్నారు. “మేము ఎలాంటి చట్టవ్యతిరేక చర్య చేయలేదు, అయినా పోలీసు బలగాలు ఇళ్ల వద్దకు చేరుకొని, ఎలాంటి కారణం లేకుండా అదుపులోకి తీసుకున్నారు,” అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.“దొంగలను పట్టుకున్నట్టుగా అరెస్టులు” ు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ రైతుల అరెస్టులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “రైతులు దొంగతనం చేయలేదు, దోపిడీ చేయలేదు, రోడ్లపై హింసకు దిగలేదు. అయినా దొంగలను పట్టుకున్నట్టుగా అరెస్టు చేయడం ఎలా న్యాయం?” అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికే భూములు కోల్పోయి ఇబ్బందులు పడుతున్న రైతులపై ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యాన్ని అవమానపరుస్తున్నాయని ఆయన విమర్శించారు. అనంతరం ఆయన స్థానిక ప్రజాప్రతినిధుల వ్యవహారంపై కూడా ఘాటుగా వ్యాఖ్యానించారు. “రైతుల భూములు పోతుంటే స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎక్కడ? ఈ చర్యలు స్థానిక ఎమ్మెల్యే ఒత్తిడితోనా, లేక సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకైనా?” అని మండిపడ్డారు.మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మద్దతు వెల్లడిరైతులు తమ సమస్యలను వివరించేందుకు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలవడానికి బయలుదేరే ప్రయత్నంలో ఉండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారని మెతుకు ఆనంద్ తెలిపారు. ఈ పరిణామంపై సబితా ఇంద్రారెడ్డి కూడా స్పందించారు. ఉద్యమకారుడు శాంతి కుమార్ ఆమెకు సమాచారం ఇవ్వడంతో, ఆమె వెంటనే నవాబుపేట పోలీస్ స్టేషన్‌లో ఉన్న రైతులతో ఫోన్ ద్వారా మాట్లాడారు.సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, ఆర్.ఆర్.ఆర్. లైన్‌మెంట్ మార్పు కోసం చేస్తున్న రైతుల డిమాండ్‌ను తాను సమర్థిస్తున్నానని, ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును ఎవరు హరించలేరని అన్నారు.

# శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని

# వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఘన నివాళులు

## వికారాబాద్ జిల్లా ఎస్పీ

## కె.నారాయణ రెడ్డి...

సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని, ఈ రోజు వికారాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ఎస్పీ శ్రీ కె.నారాయణ రెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొని, మహర్షి వాల్మీకి గారి చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, శ్రీ మహర్షి వాల్మీకి కేవలం ఒక కవి మాత్రమే కాదని, ఆయన ఒక యుగ పురుషుడని కొనియాడారు. “ఆది కవిగా ప్రసిద్ధి చెందిన మహర్షి వాల్మీకి రచించిన ‘రామాయణం’ కేవలం ఒక ఇతిహాసం కాదు, అది సత్యం, నీతి, ధర్మం, కర్తవ్యం వంటి మానవ విలువలకు అద్దం పడుతుంది. ఈ పవిత్ర గ్రంథం అనాదిగా సమాజంలో సత్యం, న్యాయం, సమానత్వం స్థాపనకు ప్రేరణగా నిలుస్తుంది,” అని తెలిపినారు.ప్రజలకు సేవ చేస్తూ బాధ్యతాయుతమైన జీవనం గడపడానికి, నిస్వార్థ సేవకు వాల్మీకి మహర్షి ఆశయాలే మనకు మార్గదర్శకమని ఎస్పీ తెలిపారు.




## రైతులకు శుభవార్త.. దీపావళి కానుకగా పీఎం కిసాన్ 21వ విడత నిధులు విడుదల!

కేంద్ర ప్రభుత్వం అన్నదాతలకు మరో శుభవార్త అందించడానికి సిద్ధమైంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (%ూవీ-ఖ×ూాచీ%) పథకంలో భాగంగా 21వ విడత నిధులను విడుదల చేసేందుకు రంగం సిద్ధం చేసింది.జాతీయ మీడియాలో వస్తున్న కథనాల ప్రకారం, ఈ నిధులను దీపావళి పండుగ కానుకగా రైతుల ఖాతాల్లో జమ చేయాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలుస్తోంది. మరో వారంలోపే ప్రతి రైతుకు ₹2,000 చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ కానున్నాయి. ఈ నిర్ణయంతో కోట్లాది మంది రైతన్నలకు పండుగ సమయంలో ఆర్థిక ఊరట లభించనుంది.

ఈ నిధుల విడుదలకు సంబంధించి అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశం ఉంది. అయితే, లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసే ప్రక్రియ ఇప్పటికే తుది దశకు చేరుకుందని తెలుస్తోంది. కేంద్రం ఈ పథకం కింద అర్హులైన రైతులందరికీ ఏటా మూడు విడతల్లో మొత్తం ₹6,000 ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న విషయం



తెలిసిందే. ఈ 21వ విడత నగదు బదిలీ ప్రక్రియను పారదర్శకంగా, వేగంగా పూర్తి చేయడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, పి ఎం –కిసాన్ లబ్ధిదారులు తమ ఖాతాల్లో డబ్బులు జమ కావడానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చూసుకోవాలని అధికారులు ముఖ్య సూచనలు జారీ చేశారు. ముఖ్యంగా, %వఖ్జ% ప్రక్రియను ఇంకా పూర్తి చేయని వారు వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నారు. అంతేకాకుండా, ఆధార్ కార్డును బ్యాంక్ ఖాతాతో లింక్ చేయని రైతులు వెంటనే ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచిస్తున్నారు. ఈ రెండు ముఖ్యమైన పనులు పూర్తి కాకపోతే, నిధులు పొందడంలో జాప్యం జరిగే లేదా నిధులు నిలిచిపోయే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

పీఎం కిసాన్ పథకం రైతుల ఆదాయాన్ని పెంచడానికి, వారి దైనందిన అవసరాలకు సహాయపడటానికి ఉద్దేశించిన కార్యక్రమం. 21వ విడత నిధులు దీపావళి పండుగ వేళ విడుదల కావడం అనేది రైతు కుటుంబాల్లో మరింత సంతోషాన్ని నింపుతుందనడంలో సందేహం లేదు. అన్నదాతలు తమ వ్యవసాయ పనులకు, ఇతర ఖర్చులకు ఈ డబ్బును వినియోగించుకోవచ్చు. రైతులు తమ వివరాలను సరిచూసుకొని, నగదు జమ అయ్యేందుకు అవసరమైన అన్ని ప్రక్రియలను సకాలంలో పూర్తి చేసుకోవడం ఉత్తమం.

# సీల్డ్ కవర్.. సీన్.. మారితే..!ప్లాన్ బీ.. సిద్ధం చేసిన అధిష్టానం

## - అభ్యర్థులకు నిరాశ లేకుండా నిర్ణయం
## - ఎప్పుడు.. ఎలా.. ప్రయోగించే టైం కూడా ఫిక్స్...



.సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా : తెలంగాణ రాష్ట్రంలో ఇంకా కొన్ని రోజుల్లో మొదలువున్న స్థానిక సమరంలో అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ అధిష్టానం కొత్త ఒరవడితో ముందుకు సాగుతోంది. వివిధ స్థానాలకు అభ్యర్థుల నుంచి పోటీ అధికమవుతున్న నేపథ్యంలో అధిష్టానం సీల్డ్ కవర్ ప్రయోగానికి సిద్ధమైన సంగతి తెలిసిందే. స్థానిక ఎన్నికల్లో జెడ్పీటీసీలుగా పోటీ చేసే అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఇప్పటికే ఒక్కో జెడ్పీటీసీ స్థానానికి ముగ్గురు చొప్పున దరఖాస్తులు చేసుకున్నట్లు పార్టీ వర్గాల సమాచారం..

ఎంపీటీసీ, సర్పంచుల, వార్డు సభ్యుల అభ్యర్థుల ఎంపికను దాదాపు ఇదే తరహాలో ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయి. రోజు రోజుకు ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో సీల్డ్ కవర్ ఎంపిక పట్ల ఆశావాహులు ఉత్కంఠకు గురవుతున్నారు. ఇందులో ఎవరు పేరు వస్తుందో.. ఎవరిది రాదో అనే ఆలోచనలతో సతమతమవుతున్నారు. అయితే కొత్త ఒరవడిలో భాగంగా సీల్డ్ కవర్ విధానంను కూడా పక్కాగా అమలు చేయాలని అధిష్టానం దృష్టిసారించింది. జెడ్పీటీసీ స్థానాలకు దరఖాస్తు చేసుకున్న ముగ్గురిలో ఒక్కరికే అవకాశం కల్పించాల్సి ఉంటుంది. మిగతా ఇద్దరిలో బలమైన నాయకుడు కూడా వుంటే వారిని ఎలా సముదాయించాలో ప్రణాళికలు సిద్ధం చేసింది.

అభ్యర్థులను నొప్పించకుండా.. పార్టీకి చెడ్డ పేరు రాకుండా చూసేందుకు ప్లాన్ బీని కూడా సిద్ధం చేసుకుంది అధిష్టానం. ఈ ప్లాన్ ఎప్పుడు.. ఎలా అమలు చేయాలో అనే విషయాన్ని కూడా సంసిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. జెడ్పీటీసీ బరిలో అభ్యర్థులు ఎక్కువగా ఉంటే ముందుగా అభ్యర్థులతో చర్చలు జరపాలని నిర్ణయించింది. ఇందులో ఏ ఒక్కరికి ఏకాభిప్రాయం కుదరకుంటే ఎలా ముందుకు సాగాలో అనే దానిపై కూడా మంత్రాన్ని సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. సీల్డ్ కవర్‌లో ఎంపిక చేసిన వారితో పాటు మిగతా వారు కూడా పోటీలో ఉంటే%౩% అధిష్టానం నిర్ణయాన్ని పక్కన పెట్టి.. అందరు నామినేషన్లు వేసే వరకు అభ్యర్థుల ఎంపికను పెండింగ్‌లో ఉంచాలని నిర్ణయించింది. అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ గడువు వరకు బుజ్జగింపులు జరిపి.. చివరకు ఒక్కరు మాత్రమే బరిలో ఉండే విధంగా చూడాలని పాచికలు వేసింది. ఈ నిర్ణయం తరువాత ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే తదుపరి చర్యలు తీసుకోవాలని భావిస్తోంది..

## బీఆర్ఎస్ పార్టీకి షాక్!

### - కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు
### - 200ల మంది కార్యకర్తలతో నేతల చేరిక
### - ఆహ్వానించిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా: తాండూర్.. స్థానిక సంస్థల ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. తాండూరు మండలం బీఆర్ఎస్ పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.మంగళవారం తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో హస్తం గూటిలోకి వచ్చారు. మండలంలోని చెన్ గేష్ పూర్, కోనాపూర్ గ్రామానికి చెందిన ప్రవీణ్ గౌడ్, మరి కొంత మంది నాయకులతో పాటు కార్యకర్తలు మొత్తం 200ల మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, యూత్ కాంగ్రెస్ తాండూరు పట్టణ అధ్యక్షులు బంటు వేణుగోపాల్, పార్టీ నేతలు, కార్యకర్తలు ఉన్నారు..

## బొంగునూరి కిషోర్ రెడ్డి ని కలిసిన గాగిల్లాపూర్ గ్రామస్తులు



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 7, సత్యమేవ జయతే ప్రతినిధి :- దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోనీ గాగిలాపూర్ గ్రామస్థులు మంగళవారం రాష్ట్ర యువనాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ని కలిసి స్థానికంగా నెలకొన్న తమ సమస్యలను వివరించారు. అందుకు సానుకూలంగా స్పందించన కిషోర్ రెడ్డి సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ, లౌకిక, ప్రజా స్వామ్య శక్తులను గెలిపించండి! మతోన్మాద బిజెపిని ఓడించండి!!

### ఆర్.మహిపాల్ సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్...




సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..తాండూర్: స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ, ప్రజాస్వామ్య లౌకిక శక్తులను గెలిపించాలని,మతోన్మాద బిజెపి ని ఓడించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వికారాబాద్ జిల్లా పరిధిలోని తాండూర్,పరిగి,కొడంగల్ వికారాబాద్ నియోజకవర్గలల్లో జడ్పీటీసీ,ఎంపీటీసీ,సర్పంచ్, స్థానాలలో సిపిఎం పార్టీ ఎన్నికల బరిలో నిలవడం జరుగుతుందని అన్నారు.సిపిఎం నిరంతరం పేద ప్రజల మరియు కార్మిక కర్షక సంక్షేమం కోసం పనిచేయడం జరుగుతుందన్నారు. సిపిఎం పోరాట ఫలితంగా అనేక రకాలుగా వ్యవసాయ కార్మికులకు రైతులకు అనేక ప్రయోజనాలు చేకూరడం జరిగిందని నిరంతరం ప్రజల కోసం పనిచేసే ఎర్రజెండా సిపిఎం పార్టీని ప్రజలందరూ గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఎన్నికల్లో సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అందుకు వివిధ రంగాల్లో పనిచేస్తున్న అంగన్వాడీ,ఆశ గ్రామపంచాయతీ,మున్సిపల్ వ్యవసాయ కార్మికులు రైతులు దళిత గిరిజనులు పేదలు సిపిఎం పార్టీ విజయానికి కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం జరుగుతుందని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు కర్షకులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అదేవిధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేకంగా మరియు దళిత గిరిజనులకు పేదలకు వ్యతిరేకంగా పరిపాలన కొనసాగించడం జరుగుతుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు వ్యతిరేకంగా లేబర్ కోడు చట్టాలను తెచ్చి కార్మికులను వెట్టిచాకి గురి చేసే విధంగా పని గంటలు పెంచే విధంగా ప్రయత్నం చేయడం జరుగుతుందని బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలందరూ తిరగబడి బిజెపి మతోన్మాదాన్ని వ్యతిరేకించి బిజెపిని ఎన్నికల్లో ఓడించాలని లౌకిక,ప్రజాస్వామ్య,శక్తులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యు.బుగ్గప్ప,నాయకులు ఉప్పలి మల్కయ్య పాల్గొన్నారు.

# మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని నిరూపించిన సంగారెడ్డి యువకుడు సతీష్ గౌడ్

## తెలంగాణ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కూన వేణు సన్మానం




సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి : సంగారెడ్డి పట్టణానికి చెందిన యువకుడు సతీష్ గౌడ్ అసాధారణ సంకల్పబలం, క్రమశిక్షణతో ఆరోగ్య పరిరక్షణలో కొత్త మైలురాయిని సృష్టించారు. ఒకప్పుడు ఆయన బరువు 140 కిలోలు ఉండగా, క్రమమైన నడక, వ్యాయామం, నియంత్రిత ఆహార పద్ధతుల ద్వారా 104 కిలోల వరకు తగ్గించి అందరికి ఆదర్శంగా నిలిచారు.సతీష్ గౌడ్ సాధించిన ఈ విజయాన్ని గుర్తించి, తెలంగాణ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కూన వేణు గారు ఆయనను ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎ"మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది. సతీష్ గౌడ్ గారు చూపిన పట్టుదల, క్రమశిక్షణ ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తుంది. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి మనిషి నడకను రోజువారీ అలవాటుగా మార్చుకుంటే అనేక వ్యాధులను దూరం పెట్టవచ్చు" అని పేర్కొన్నారు.డాక్టర్ కూన వేణు గారు యువతకు పిలుపునిస్తూ ఎ ఆధునిక జీవనశైలిలో ఫిట్నెస్‌కి ప్రాధాన్యం ఇవ్వాలని, శారీరక వ్యాయామం, మానసిక ప్రశాంతత, సానుకూల ఆలోచనలు సమతౌల్యం కలిగిన జీవితానికి మార్గం చూపుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి యువజన సంఘం నాయకులు, స్థానిక ప్రముఖులు, వైద్యులు పాల్గొని సతీష్ గౌడ్ విజయాన్ని అభినందించారు.సతీష్ గౌడ్ ఉదాహరణ ఎ సంకల్పం ఉంటే అసాధ్యం ఏదీ లేదని నిరూపించిన స్ఫూర్తిదాయక కథగా నిలిచింది.

## తండ్రి జ్ఞాపకార్థంగా నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం నిర్వాహకులను అభినందించిన తెలంగాణ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కూన వేణు గోపాల్ కృష్ణ




సత్యమేవ జయతే - సంగారెడ్డి

సంగారెడ్డి : తండ్రి జ్ఞాపకార్థంగా రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఎర్రోళ్ల బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ రక్తదాన కార్యక్రమంలో యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కూన వేణు గోపాల్ కృష్ణ మాట్లాడుతూ రక్తదానం చేయడం మానవతా సేవలో అత్యున్నతమైనదని, హృదయ సంబంధిత వ్యాధుల నివారణకు, శరీరంలో కొత్త రక్తం ఏర్పడటానికి రక్తదానం ఉపయోగపడుతుందని తెలిపారు.

ఆయన మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో ప్రాణాలకు ప్రమాదం వాటిల్లిన వారిని రక్షించగల శక్తి రక్తదానంలో ఉందని, ప్రతి ఒక్కరూ తమ శక్తి మేరకు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు డాక్టర్ కూన వేణు గారు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చంద్రశేఖర్, జగన్, ప్రవీణ్ తదితరులు పాల్గొని రక్తదాతలను ప్రోత్సహించారు. తండ్రి జ్ఞాపకార్థంగా నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం సమాజంలో సేవా స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచింది.

## సమన్వయంతో పనిచేద్దాం.. పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకొద్దాం : బీఆర్ఎస్ నేత అనిల్

సత్యమేవ జయతే - నిర్మల్

నిర్మల్ : కేసిఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీకి ఎక్కడా వన్నె తగ్గలేదని పార్టీ నాయకులు , కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఎక్కువ సంఖ్యలో గెలిపించుకోవాలని పార్టీ మండల అధ్యక్షుడు ఎన్నిల అనిల్ అన్నారు.

నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలో ఎంపీటీసీ పోటీ చేసే అభ్యర్థుల ఎంపికకుగాను ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని పోగొట్టుకుందని.. దీనికిగాను పార్టీ అధిష్టానం రూపొందించిన బాకీ కార్డులను ఇంటింటికి వెళ్లి బాకీ పడ్డ పథకాలను గురించి వివరించాలని సూచించారు. పోటీ చేసే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థులు రంగంలో ఉంటారని పేర్కొన్నారు.

రానున్నది కేసీఆర్ ప్రభుత్వమేనని ఎవరు నిరాశలో ఉండకూడదని కోరారు. అనంతరం కుబీర్ టౌన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా



సీనియర్ పార్టీ నాయకుడు గంధం పోశెట్టిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా గోరెకర్ కాశీనాథ్ ను ఎన్నుకొని సత్కరించి అభినందించారు. సీనియర్ పార్టీ నాయకులు, ఉద్యమకారుడు పుప్పాల పీరాజీ, మాజీ వైస్ ఎంపీపీ మోహియోద్దీన్, మాజీ సర్పంచ్ గోరెకర్ బాబు, గిరి పోశెట్టి, అశ్వక్, దంతుల దత్తాత్రి, పోగుల పోతన్న, బంక మధు, ముచిండ్ల సాయినాథ్, బి గంగాధర్, నర్సింలు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



## రాకంచర్లలో శ్రీ లక్ష్మీకాంతరావు బాబా గారి ఆరాధనలో పాల్గొన్న ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి..



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. పరిగి నియోజకవర్గం పూడూరు మండలం రాకంచర్ల గ్రామంలో పూజ్యపాదులు శ్రీ లక్ష్మీకాంతరావు బాబా గారి దశమ వార్షిక ఆరాధన కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే %డ% డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాబా గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు.

## ఆర్టీసీ బస్సులు సమయ పాలన పాటించాలని విద్యార్థుల ఆందోళన



సత్యమేవ జయతే - నిజామాబాద్ నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి గ్రామానికి నిజామాబాద్ 1డిపో కు చెందిన ఆర్టీసీ బస్సులు సమయానికి నడపటం లేదంటూ కోపోద్రిక్తులైన విద్యార్థులు బస్సుకు అడ్డంగా బైఠాయించి ఆర్టీసీ అధికారుల తీరుపై మండిపడ్డారు. ఉదయం 8 గంటలకు రావాల్సిన బస్సు 11గంటలకు వస్తే పరీక్షలు ఎలా రాసేదని విద్యార్థులు ప్రశ్నించారు. రెంజల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్స్‌కు ఉదయం, సాయంత్రం వేళల్లో ఆర్టీసీ అధికారులు సమయపాలన పాటించక పోవటంతో క్లాస్‌లు మిస్సవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.తిరుగు ప్రయాణంలో సాట పూర్ గ్రామం వరకు సుమారు 5కిలో మీటర్లు ప్రతిరోజూ కాలి నడకన నడిచి వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని వాపోయారు. పాఠశాలలకు ప్రతి రోజు ఆలస్యంగా చేరుకోవటంతో ప్రిన్సిపాల్ టిసి ఇచ్చి పంపుతమని బెదిరస్తునారన్ని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉదయం, సాయంత్రం పాఠశాలల వేళల్లో బస్సులు నడపాలని కోరుతున్నారు.

## చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడిని ఖండిస్తూ సిపిఎం నిరసన




సత్యమేవ జయతే - హనుమకొండ హనుమకొండ : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌పై దాడిని నిరసిస్తూ మంగళవారం అంబేడ్కర్ విగ్రహం వద్ద సిపిఎం నేతలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. సంఘ్ పరివార్ వ్యాప్తిచేసిన విద్వేషానికి ప్రతిబింబమే ఈ భయంకరమైన సంఘటన అని అన్నారు. దేశసర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై సనాతనధర్మోన్మాదం తలకెక్కించుకున్న న్యాయవాది రాకేష్‌కిషోర్ బూటు విసిరి దాడికి యత్నించిన అత్యంత ఆందోళనకర ఘటన అన్నారు. దీన్ని ప్రజలు, ప్రజాతంత్ర, లౌకిక వాదులు తీవ్రంగా ఖండించాలన్నారు.

కేంద్రంలో మోదీ ప్రభుత్వం వచ్చాక రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తూ సైద్ధాంతికంగా ఒక పథకం ప్రకారం రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారన్నారు. సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు ఎం.చుక్కయ్య మాట్లాడుతూ ఈ ఘటన ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, వాంకుడోతు వీరన్న, దొగ్గెల తిరుపతి, నాయకులు ఓరుగంటి సాంబయ్య, ఎం.రమాదేవి, మంద మల్లేశం, వల్లెపు రాజు, జంపాల రమేష్, కె.సుదర్శన్, డి.రాజేందర్, సాంబయ్య, మంజుల, మానస, సమ్మయ్య, లచ్చమ్మ, రాధిక పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా

సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : 2024 మార్చి నుంచి పదవీ విరమణ చేసిన ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించాలని, రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. మంగళవారం కలెక్టరేట్ ఎదుట ఉమ్మడి జిల్లా శాఖల ప్రతినిధులు, సభ్యులతో కలిసి మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కోహెడ చంద్రమౌళి మాట్లాడుతూ.. గత ఏడాదిన్నర నుంచి ఇప్పటివరకు ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ప్రభుత్వము నుండి ఎలాంటి ప్రయోజనాలు అందలేదని, కేవలం పెన్షన్ ఉద్యోగ విరమణ పొందిన వారి ఖాతాల్లో జమ చేస్తుండగా, మానసిక వేదనకు గురవుతున్నట్లు వాపోయారు.పదవీ విరమణ ప్రయోజనాల లబ్ధి చేకూరకపోవడంతో మనోవేదనకు గురవుతూ అనేకమంది అసువులు బాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉద్యోగ విరమణ పొందిన వారికి చెల్లించాల్సిన ప్రయోజనాలు వెంటనే



విడుదల చేసేవారని గుర్తు చేశారు. 35 నుంచి 40 ఏళ్ల పాటు ప్రభుత్వ సేవలో పనిచేసి ఉద్యోగ విరమణ పొంది, చివరి అంకంలో ఉన్నవారి పట్ల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుండటం శోచనీయమ న్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ సత్వరమే విడుదల చేయాలన్నారు. జిపిఎఫ్, జిఐఎస్, టీఎస్జిఎల్ ఐ, లీవ్ ఎంక్యాష్మెంట్, కమ్యూటేషన్ గ్రాట్యుటీ, ఐదు పిఆర్సీ బకాయిలు, పెంచిన డి ఏ వాయిదాల పద్ధతి కాకుండా నగదు రూపంలో ఒకేసారి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

## ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష

సత్యమేవ జయతే - పెద్దపల్లి పెద్దపల్లి : రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం జిల్లాలో ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం స్థానిక సంస్థల ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నామినేషన్ స్వీకరణకు మండల కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.

ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో అవసరమైన మేర కౌంటర్లు ఏర్పాటు చేసి సంబంధిత ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరించాలని సూచించారు. ఎన్నికల విధుల పట్ల అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండేలా శిక్షణ అందించాలన్నారు. నామినేషన్ల పరిశీలన, ఉప సంహరణ తర్వాత పోటీ అభ్యర్థుల ప్రకటన, వారికి గుర్తుల కేటాయింపు తదితర అంశాలపై పూర్తి శిక్షణ అందించాలన్నారు. సర్వీస్ ఓటర్లకు, పీడి యాక్ట్ కింద అరెస్ట్ అయిన వారికి, ఎన్నికల విధులు నిర్వహించే వారికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేస్తామన్నారు.నామినేషన్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల మేర ఎటువంటి ర్యాలీ, ప్రచారాలు అనుమతి లేవని, అభ్యర్థితో పాటు 3



మాత్రమే అనుమతించాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచార నిమిత్తం ర్యాలీ, సమావేశాల నిర్వహణకు ముందస్తు అనుమతి తీసుకోవాలని, ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రచారానికి అనుమతి మంజూరు చేయాలని, సౌండ్ సెట్ వామనానికి ప్రత్యేకంగా అనుమతి తీసుకోవాలన్నారు. ఓట్ల కోసం కుల, మత విద్వేషాలు రెచ్చగొట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, డీపీవో వీర బుచ్చయ్య, పెద్దపల్లి ఆర్డీవో బీ గంగయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవ్యవస్థపై మతోన్మాదుల దాడిని ఖండించాలి : కంచర్ల జమలయ్య

సత్యమేవ జయతే - కొత్తగూడెం కొత్తగూడెం : భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై మతోన్మాద ముసుగులో ఉన్న న్యాయవాది జరిపిన దాడి ప్రజాస్వామ్య పునాదులపై జరిగిన దాడి అని, ఈ దాడిని భారతీయ సమాజం ముక్తకంఠంతో ఖండించాలని సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య అన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని నిరసిస్తూ సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం పోస్టాఫీస్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన తెలిపారు. దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని, న్యాయవ్యవస్థకు రక్షణ కల్పించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేశ న్యాయ వ్యవస్థకు ప్రతీక అని, ఆయనపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్య పునాదులపై దాడి చేయడమేనన్నారు. ఇలాంటి సంఘటనలు న్యాయవ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీస్తాయన్నారు. ప్రభుత్వం తక్షణం దాడి వెనుక ఉన్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయం చెప్పే గొంతుకలను బెదిరించడం, దాడులకు పాల్పడటం సరైంది



కాదన్నారు. న్యాయవాదులకు, న్యాయమూర్తులకు రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వానిదేనని, జరిగిన సంఘటనపై ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గనిగళ్ల వీరాస్వామి, వాసిరెడ్డి మురళి, జిల్లా సమితి సభ్యులు కె.రత్నకుమారి, గౌనె మణి, నాయకులు మర్రి గోపి, మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్, షహీన్, పుట్టి భాగ్యలక్ష్మి, కైసర్, కత్తెర రాములు, కె.ధర్మరాజు, గౌనె సురేశ్, గుత్తుల శ్రీనివాస్, బాదావత్ రంజీ, మండల రాజు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఫీరియింబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలి



సత్యమేవ జయతే - హనుమకొండ హనుమకొండ : రాష్ట్రంలో 30 వేల మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుకుంటున్న 200 బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం రూ.180 కోట్ల ఫీజు బకాయి ఉందని, ఆ మొత్తాన్ని వెంటనే చెల్లించాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంటనే స్పందించి ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల భవిష్యతును కాపాడాలని వినోద్‌కుమార్ కోరారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం హనుమకొండలోని వినోద్‌కుమార్ ఇంట్లో ఆయనతో పాటు బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్, మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్‌ను కలిసి సమస్యను వివరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను దసరా సెలవులు తర్వాత యాజమాన్యాలు స్కూల్స్‌కు అనుమతించడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లిస్తే తప్ప తాము విద్యార్థులకు విద్యాబోధన చేయలేమని చేతులెత్తేస్తున్నారని వినోద్‌కుమార్ పేర్కొన్నారు. కాంట్రాక్టర్ల బిల్లులను విడుదల చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుకుంటున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌ఫీరియింబర్స్ మెంట్‌ను ఎందుకు చెల్లించడంలేదని వినోద్‌కుమార్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శోభన్ బాబు, రమేష్ బాబు, చింతల యాదగిరి ఉన్నారు.

### నాయకుల విస్తృత స్థాయి సమావేశం



సత్యమేవ జయతే జహీరాబాద్,అక్టోబర్ 07) జహీరాబాద్ పట్టణంలోని పార్లమెంట్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి అధ్యక్షతన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో రాబోయే ఎంపీటీసీ,జడ్పీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి డాక్టర్ ఎ.చంద్రశేఖర్,సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యస్.గిరిధర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ సిద్దం.ఉజ్వల్‌రెడ్డి,,మహ్మద్.తన్వీర్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని పిలుపు నిచ్చారు.అనంతరం బిఆర్ యస్ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరిన శేఖాపూర్ తాండ కార్యకర్తలు,వారికి కాంగ్రెస్ పార్టీ కాండువ కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్,మాజీ జడ్పీటీసీలునాగిశెట్టి,మాణిక్యమ్మ,పీఎసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి,టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కండెం.నర్సింహులు,మాజీ వైస్ ఎంపీపీ రాములు,మాజీ ఎంపీటీసీలు%&%మాజీ సర్పంచ్ లు యం.జి.రాములు,మల్లారెడ్డి,నాగిశెట్టి,నర్సింహులు,జ్యోతి, జగన్మోహన్,నాగు చౌహన్,వెంకట్ రెడ్డి, రాజు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబ్బాస్సుమ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు భీమయ్య,అక్బర్,శుక్లవర్ధన్ రెడ్డి,జమీలాల్‌రెడ్డి,ఖాజామియా,హర్షద్ పటేల్,కె.నర్సింహులు మరియు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఇకపై కఠిన చర్యలు.. డ్రైవింగ్ చేస్తూ ఇయర్‌ఫోన్స్ వినియోగించడం, వీడియోలు చూడటంపై సీపీ సజ్జనార్ వార్నింగ్



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : కొందరు డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్లలో వీడియోలు చూస్తుంటారు. మరికొందరు ఇయర్‌ఫోన్స్ పెట్టుకుని అదేపనిగా మాట్లాడుతూ ఇతర వాహనాలను పట్టించుకోరు. ఇలాంటి వారికి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ వార్నింగ్ ఇచ్చారు. డ్రైవింగ్ చేస్తున్న సమయంలో వీడియోలు చూడటం, ఇయర్‌ఫోన్స్ వినియోగించడం వంటి చర్యలు ప్రమాదకరమైనవే కాకుండా శిక్షార్హమైనవని, ఇకపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆటో రిక్షా, క్యాబ్, బైక్ టాక్సీలను నడుపుతున్న డ్రైవర్లు ఇలా చేస్తూ తరచూగా కనిపిస్తున్నారని చెప్పారు. వాహనాన్ని నడుపుతున్న సమయంలో ఫోన్ వాడటం వల్ల వారి దృష్టి రోడ్డుపై ఉండదని, ఇది ప్రాణాంతక ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని తెలిపారు. ఇలాంటి నిర్లక్ష్య చర్యలపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు. డ్రైవర్, ప్రయాణికులు, రోడ్డుపై ప్రయాణించే వారి భద్రత అత్యంత ముఖ్యమైనదని పేర్కొన్నారు. ఏ పరధ్యానం కూడా ప్రాణానికి విలువైనదేమీ కాదని, ప్రతి ఒక్కరూ రోడ్డుపై భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. క్షణిక అవసరాల కోసం ప్రాణాలు పోగొట్టుకోవద్దని ఎక్స్ వేదికగా సూచించారు

### బీజేపీలోకి కాంగ్రెస్ నాయకులు: మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం సమక్షంలో చేరికలు..



సత్యమేవ జయతే - వికారాబాద్ జిల్లా / నవాబుపేట్ : భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సిద్ధాంతాలకు ఆకర్షితులై మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు బీజేపీలో చేరారు. చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం మరియు మండల బీజేపీ అధ్యక్షుడు చంద్రకాంత్ గారి ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది.మాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ నాయకులు మాదిగ రవి గారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీని వీడి కాషాయ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం బీజేపీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో బీజేవైఎం మండల అధ్యక్షులు దగ్గుల శ్రీహరి గౌడ్, 28, 29 బూత్ అధ్యక్షులు, మాదిరెడ్డిపల్లి మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి రవి, దుర్గయ్య, గ్రామ కార్యదర్శి తిరుపతి గౌడ్, రవికుమార్, కృష్ణ, వెంకటేశం సహా పలువురు గ్రామ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.బీజేపీ నాయకులు మాట్లాడుతూ, మాదిరెడ్డిపల్లి గ్రామంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కొత్తగా చేరిన నాయకులకు సూచించారు.

### భారీ వర్షాలకు పంట నష్టం: కేశవపల్లి రైతులకు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి భరోసా



సత్యమేవ జయతే - వికారాబాద్ జిల్లా / నవాబుపేట : ఇటీవల వికారాబాద్ జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ నిలుస్తుందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హామీ ఇచ్చారు. ఇటీవల నవాబుపేట మండలం, కేశవపల్లి గ్రామంలో వర్షాల వల్ల నీట మునిగి దెబ్బతిన్న పంట పొలాలను ఆమె, వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్‌తో కలిసి పరిశీలించారు.

**రైతులతో నేతల ముఖాముఖి**

పొలాలను సందర్శించిన సందర్భంగా మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి నష్టపోయిన పంటలను దగ్గర నుంచి చూసి రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. కళ్లముందే పంటలు దెబ్బతినడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని, పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని రైతులు తమ ఆవేదనను నేతలకు వివరించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. భారీ వర్షాల వల్ల పంటలు నష్టపోయి రైతులు కన్నీరు పెడుతున్నా, ప్రభుత్వం తరఫున ఎవరూ పట్టించుకోవడం లేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు."రైతులు వేసిన పెట్టుబడి కూడా నష్టపోయారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, నష్టాన్ని అంచనా వేయాలి. రైతులకు ఎకరాకు సంతృప్తికరమైన పరిహారం చెల్లించి ఆదుకోవాలి," అని ఆమె డిమాండ్ చేశారు.

**రైతులకు అండగా బీఆర్ఎస్**

జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ, ఈ ప్రభుత్వం రైతులకు భరోసా ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులు ఆందోళన చెందవద్దని, నష్టపోయిన రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉండి పోరాడుతుందని ఆయన భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ శ్రేణులు రైతులకు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు బాధిత రైతులు పాల్గొన్నారు.

# కొత్తూరు లో ఫార్మ కంపెనీ వల్ల ప్రజలకు ఇబ్బందులు




**ఫార్మా కంపెనీ వద్దంటూ ఆర్డీఓ ఎం అర్ ఓ లకు వినతి**

సత్యమేవ జయతే జహీరాబాద్ అక్టోబర్ 7జహీరాబాద్ మండలం కొత్తూర్(బి) గ్రామ పంచాయతీ పరిధిలో ఓ కొత్త ఫార్మా కంపెనీ వద్దంటూ అంటూ మంగళవారం జహీరాబాద్ ఆర్డీఓ, ఎం అర్ ఓ లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూత పడ్డ పాత కర్మాగారాన్ని కొత్త యాజమాన్యం కొనుగోలు చేసి ఫార్మాను రన్ చేసేందుకు దొడ్డి దారిన అనుమతులు పొందారని ఆరోపించారు. గ్రామ పంచాయతీ అనుమతి తీసుకోలేదని, ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా ఫార్మాను ఎలా నడుపుతారని అన్నారు.. కర్మాగారం ప్రహరి గోడ నుండి బుర్దిపాడ్ వెళ్లే దారిలోని వాగు వరకు తీసిన కాలువ ద్వారా వ్యర్థ జలాలను వాగులోకి వదిలే ప్రయత్నం జరుగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమం లో ఎస్.శ్రీకాంత్ అయుబ్ రియాజ్ అతీఫ్ జనార్దన్ రెడ్డి సతీష్, శివకుమార్ బాలిరెడ్డి పాల్చప్ప ప్రైరాజ్ ప్రశాంత్ అజయ్ సంజీవ్ ఖదీర్ సంజీవ్ రెడ్డి నాగిరెడ్డి జగన్నాథ్ రెడ్డి సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'ధర్మపీఠంపై దాడి హేయమైన చర్య' - బరితెగించిన మతోన్మాదిని శిక్షించాలి

**-%లౌకిక, ప్రజాస్వామిక, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలి**

**- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు నాగార్జున**




సత్యమేవ జయతే - నల్గొండ నల్గొండ : దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) బిఆర్ గవాయ్ పైనే ఓ మతోన్మాది షూ విసిరే ప్రయత్నం చేయడం హేయమైన చర్య అని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు నాగార్జున అన్నారు. బరితెగించిన మతోన్మాది రాకేష్ కిశోర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుని వెంటనే అరెస్ట్ చేసి దేశ ప్రజలకు ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ శక్తులు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక నల్లగొండ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ.. సోమవారం ఉదయం కేసు విచారణ సమయంలో డయాస్ వద్దకు వెళ్లిన న్యాయవాది రాకేష్ కిశోర్ ఒక్కసారిగా తన షూ తీసి సిజెఐపైకి విసిరే ప్రయత్నం చేయడం రాజ్యాంగ వ్యవస్థకు అవమానకరమన్నారు. భారత చరిత్రలో ఇది చీకటి రోజు అన్నారు. సనాతనం పేరుతో జరిగే దాడులను భారత సమాజం సహించదన్నారు.

**- సమగ్ర దర్యాప్తు చేపట్టాలి : ప్రముఖ న్యాయవాది దర్శనం నరసింహా**

ప్రముఖ అడ్వకేట్ దర్శనం నరసింహ మాట్లాడుతూ.. ప్రధాన న్యాయమూర్తి పైన దాడి మాత్రమే కాదు, రాజ్యాంగంపై జరిగిన దాడి అన్నారు. సమిష్టిగా భారత సమాజం గవాయ్ కు సంఘీభావంగా, అండగా నిలవాలని కోరారు. ఈ బుద్ధిహీనమైన చర్య ఈ సమాజాన్ని ద్వేషం, మతోన్మాదం ఎలా ముంచెత్తాయో చూపిస్తుందని విమర్శించారు. ఈ చర్య దురదృష్టకరమని, ఖండించదగినదని, ఈ ఘటనను న్యాయవ్యవస్థపై దాడిగా పేర్కొన్నారు. ఈ ఘటన సాధారణంగా జరిగింది కాదని, స్వతంత్ర న్యాయవ్యవస్థపై జరిగిన బహిరంగ దాడిగానే పేర్కొన్నారు. దీనిని వికృత మనస్తత్వం కలిగిన వ్యక్తి చేసిన చర్యగా పరిగణించలేమని, సంఘ్ పరివార్ శక్తులు దేశంలో న్యాయ వ్యవస్థ, దాని స్వతంత్రతపై, న్యాయ సమీక్ష శక్తిపై, లౌకికవాద భావనపై, దుర్మార్గపు దుర్వాసన ప్రచారంలో భాగంగా దీనిని చూడాలన్నారు. ఈ ఘటనను క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని, నిందితుడి వెనుక ఉన్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.- రాజ్యాంగ ధర్మమే అంతిమం : పందుల సైదులు

తెలంగాణ విద్యావంతుల వేదిక నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పందుల సైదులు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇందూరి సాగర్ మాట్లాడుతూ.. దేశ అత్యున్నత న్యాయ వ్యవస్థపై దాడి జరిగి 24 గంటలు అవుతున్నా ప్రధానమంత్రి, రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి నోరు మెదపక పోవడం రాజ్యాంగం పట్ల, రాజ్యాంగ వ్యవస్థల పట్ల వారికి ఏపాటి గౌరవం ఉందో ఈ దేశ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. సనాతన ధర్మం అంటే దాడులు చేయడమా అని ప్రశ్నించారు. వందేండ్ల ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ శక్తులు నేర్పుతున్నది ఇదేనా అన్నారు. వందేళ్ల ఆర్ఎస్ఎస్ కార్యచరణ న్యాయ వ్యవస్థపై దాడి చేయడానికి సిద్ధమయిందా అన్నారు. ధర్మ పీఠంపై దురాక్రమణ దాడి జాతి విచ్ఛిన్నానికి నిదర్శనం అన్నారు. సనాతన ధర్మం పేరుతో మను ధర్మాన్ని ప్రతిష్టించుకునేందుకు ఈ దాడులకు తెగబడుతున్నారన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ధర్మం కంటే ఈ భారతదేశంలో మరే ధర్మం గొప్పది కాదన్నారు. షెడ్యూల్ కాస్ట్ కు చెందిన మేధావి ఆ వ్యవస్థ మీద కూర్చోవడం బిజెపి జీర్ణించుకోలేకపోతుందన్నారు. భారతదేశాన్ని ఆదునికరించింది రాజ్యాంగ ధర్మం అన్నసంగతి యాది మరువొద్దు అన్నారు. లౌకిక, ప్రజాస్వామిక, రాజ్యాంగ ధర్మాన్ని కాపాడుకోవాలన్నారు.

ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గోలి సైదులు, ఐద్వా మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ, గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న, కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి గాదె నరసింహ, బొల్లు రవీందర్ కుమార్, మాల మహానాడు జాతీయ నాయకుడు రేఖల సైదులు పాల్గొన్నారు.

# ఆర్ఆర్ఆర్ బాధిత రైతులకు బీఆర్ఎస్ అండ సీఎం రేవంత్ రెడ్డిపై సబితా ఇంద్రారెడ్డి, మెతుకు ఆనంద్ ఫైర్..

సత్యమేవ జయతే - వికారాబాద్ జిల్లా / నవాబుపేట్: రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మాణానికి భూములు కోల్పోతున్న రైతులు ఇక ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నాడు వికారాబాద్ జిల్లా, నవాబ్‌పేట్ మండలం, చిట్టిగిద్ద, చించల్పేట్ గ్రామాల ఆర్ఆర్ఆర్ బాధిత రైతులను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌తో కలిసి ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తుంటే పోలీసులు అడ్డుకొని, అరెస్టు చేయడం తగదని సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు.

"రైతులు ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని ఐక్యంగా పోరాడాలి. రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది," అని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. "రైతులు తమ భూమిని నమ్ముకొని జీవిస్తుంటే, ఈ ప్రభుత్వం ఆ భూములను లాక్కుంటోంది," అని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత జిల్లాలోనే రైతుల భూములపై 'దేగలు వేస్తున్నారు' అని, రైతుల బాధలను ఆయన పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.

రైతులు కోరుకుంటున్న విధంగా పాత అలైన్‌మెంట్ ప్రకారమే ఆర్ఆర్ఆర్ రోడ్డును వేయాలని డిమాండ్ చేశారు. "రైతులను ఇష్టానుసారంగా వేధిస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు. ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలు




రైతులను ఇబ్బందులలోకి నెడతాయి," అని ఆమె హెచ్చరించారు."ముఖ్యమంత్రి భూములు అమ్ముకుని బతుకుతున్నారు": మెతుకు ఆనంద్

ఈ సందర్భంగా మాట్లాడిన వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు. "రాష్ట్రంలో రైతులు తమ భూములు నమ్ముకుని బతుకుతుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం విలువైన భూములు అమ్ముకుని బతుకుతున్నారు. రాష్ట్రంలో విలువైన భూములపై కన్నేసి, వాటిని అమ్మే పనిలో నిమగ్నమైపోయారు," అని ఆయన విమర్శించారు.ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి కనీస అవగాహన లేకపోవడం సిగ్గుచేటని ఆయన పేర్కొన్నారు.ప్రజాప్రతినిధులను నిలదీయండి: పిలుపు

ఆర్ఆర్ఆర్ బాధిత రైతులంతా పార్టీలతో సంబంధం లేకుండా ప్రజాప్రతినిధులను వారి ఇళ్లకు వెళ్లి నిలదీయాలని డాక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు. అంతేకాకుండా, ముఖ్యమంత్రి, స్పీకర్, మంత్రులు,




ఎమ్మెల్యేలు వెంటనే ఆర్ఆర్ఆర్ బాధిత రైతులతో సమావేశం ఏర్పాటు చేసి వారి కష్టాలను వినాలని డిమాండ్ చేశారు."ఆనాటి రోజులు తెస్తా అని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజంగానే అందరినీ రోడ్డుమీదకు లాగారు," అని ఎద్దేవా చేశారు. తన ఫ్యూచర్ ఏంటో తెలియని ముఖ్యమంత్రి 'ఫ్యూచర్ సిటీ' అని గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. పరిహారంపై డిమాండ్

భూములు కోల్పోతున్న రైతులకు భూమికి భూమి లేదా సంతృప్తి కలిగేలా పరిహారం అందించి, వారి పూర్తి అంగీకారంతో మాత్రమే భూసేకరణ జరపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారులు, పాలకుల సమన్వయ లోపం కారణంగా అనేకమైన తప్పులతో జీవోలు జారీ చేసి రైతులను అయోమయానికి గురి చేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో టీఎస్‌ఈడబ్ల్యూఐడీసీ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ సహా ఇతర బీఆర్ఎస్ నాయకులు, పార్టీ శ్రేణులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



## ఆహారాన్ని పదే పదే వేడి చేసి తింటున్నారా?

### - మీ బాడీలో జరిగే మార్పులివేనట!



నాణ్యత లేదనో, నిల్వ ఉంచారనో, ఫుడ్ పాయిజన్ అవుతుందనో బయటి తిండిపై కొన్ని సార్లు విముఖంగా ఉంటాం! కానీ, మన ఇంట్లో వండిన ఆహారం కూడా విషతుల్యమైతే? ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపితే? అందుకే అవగాహన అవసరమంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఆహారం వండేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం!బయట తింటేనే కాదు, ఆహార పదార్థాల విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకోకుండా, నిర్లక్ష్యం వహిస్తే ఇంట్లో తిన్నా ఫుడ్ పాయిజన్ అవుతుందంటున్నారు. మారిన జీవనశైలి, ఉరుకులు, పరుగుల జీవితంలో చాలా ఇళ్లల్లో రెండు, మూడు రోజులకు సరిపడా వండుకుని ఫ్రిజ్‌లో పెట్టుకోవడం, అవసరమైనప్పుడు తిరిగి వేడి చేసుకుని తినడం సర్వసాధారణమైంది. ఈ విషయంలో ఎక్కువ మందిలో సరైన అవగాహన లేకపోవడంతో అనారోగ్యం బారిన పడుతున్నారని చెబుతున్నారు. ఫ్రిజ్‌లో ఆహార పదార్థాలను రోజుల తరబడి నిల్వ ఉంచి, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండానే వేడి చేసి తినడం సురక్షితం కాదని హెచ్చరిస్తున్నారు.వండిన ఆహారాన్ని రెండు గంటల్లోపే ఫ్రిజ్‌లో ఉంచాలి. లేనిపక్షంలో బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఆహార పదార్థాలను వీలైనంత వరకు పదే పదే వేడి చేయడం మానుకోవాలి. ఎన్ని సార్లు వేడి చేస్తున్నామంటే, అంత ఎక్కువ ముప్పు పొంచి ఉందన్న మాట. తప్పనిసరైతే ఒక్కసారి మాత్రమే వేడి చేసుకోవాలి. అధిక సార్లు వేడి చేసి తినాల్సి వస్తే, ఆహార పదార్థాన్ని ఒకే పాత్రలో కాకుండా, చిన్న వాటిల్లో నిల్వ ఉంచుకోవాలి. అవసరమైనప్పుడు ఫ్రిజ్ నుంచి తీసి, అంత వరకే వేడి చేసుకుని తింటే సరిపోతోంది- సుష్మ, పోషకాహార నిపుణురాలుబంగాళాదుంపలు : మిగిలిపోయిన బంగాళాదుంప కూరను తిరిగి వేడిచేసి తినడం ఏ మాత్రం శ్రేయస్కరం కాదని నిపుణులు చెబుతున్నారు. వండిన బంగాళాదుంపలను సరిగా నిల్వ చేయాలని, లేనిపక్షంలో గది ఉష్ణోగ్రతకు వచ్చిన తర్వాత క్లోస్ట్రిడియం బోటులినం బ్యాక్టీరియా వృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. తిరిగి వేడి చేసినా ఈ బ్యాక్టీరియా ముప్పు తొలగదని, ఆలూలో ఉండే నైట్రేట్ల కారణంగా వికారం, వాంతులు అవుతాయని హెచ్చరిస్తున్నారు.కోడిగుడ్లు : వీటిలో చాలా పోషకాలు ఉంటాయి. కానీ, వండిన గుడ్లను వేడి చేసి తినడం వల్ల వాటిలోని పోషక విలువలపై ప్రభావం పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఎసిడిటీ, కడుపుబ్బరం వంటి సమస్యలు కనిపిస్తాయని తెలిపారు. అంతేకాకుండా, పూర్తిగా ఉడికించని గుడ్లను వేడి చేసి తింటే, వాటిలో ఉండే సాల్మనెల్లా బ్యాక్టీరియా కారణంగా డయేరియా, జ్వరం, వాంతులు వస్తాయని పేర్కొన్నారు.పాలకూర : మిగిలిన పాలకూర వంటకాన్ని ఫ్రిజ్‌లో పెట్టడం, తినే ముందు వేడి చేయడం మంచిది కాదంటున్నారు. వీటిలో ఉండే నైట్రేట్లు అమినో యాసిడ్లతో కలసి క్యాన్సర్ కారకాలైన నైట్రేట్లు, నైట్రోసమైన్లుగా మారే అవకాశం ఉందని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. వండిన వెంటనే తినడం ఉత్తమం.

%పుట్టగొడుగులు : పుట్టగొడుగుల్లో ప్రొటీన్లు సమృద్ధిగా ఉంటాయని, ఎక్కువ సమయం గది ఉష్ణోగ్రత వద్ద ఉంచిన అనంతరం వేడి చేసి తింటే, బ్యాక్టీరియా పెరుగుతుందంటున్నారు. అంతేకాకుండా రంగు, రుచి మారుతుందని, జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. వీటితో పాటు గుండె జబ్బులకు దారి తీస్తుందని వెల్లడించారు.

మాంసం : మాంసాన్ని ఎక్కువగా వేడి చేయడం వల్ల దాని ప్రోటీన్ల క్రియాత్మక లక్షణాలు గణనీయంగా ప్రభావితమవుతాయని %చీఫ్ఱశీఱుశ్రీ ాఱఎత్ఱుతీఎ శీట వీవఎఱఎఱఅవ% అధ్యయనంలో పేర్కొంది. ఫ్రిజ్‌లో ఉంచి, తర్వాత వేడి చేసి తినడం వల్ల అందులోని ప్రొటీన్ గట్టిగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనికి తోడు సరిగా నిల్వ చేయకపోవడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయంటున్నారు. ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన మాంసం తినాలంటే, 74 డిగ్రీ సెంటీగ్రేడ్ వద్ద తప్పనిసరిగా వేడి చేయాలని పేర్కొన్నారు. దీంతో బ్యాక్టీరియా చాలా వరకు చనిపోతుందని సూచిస్తున్నారు.అన్నం : మనం తరచూ వేడి చేసే వాటిలో అన్నం కూడా ఒకటి. ఇందులో బ్యాక్టీరియా వేగంగా వృద్ధి చెందుతుందని, చల్లారిన అన్నాన్ని తిరిగి వేడి చేస్తే, ఈ బ్యాక్టీరియా మరింత పెరిగి, విషపదార్థాలను ఉత్పత్తి చేస్తుందని తెలిపారు. దీని వల్ల ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉందని వివరించారు.

## రోజూ "కిడ్నీ బీన్స్" తింటే ఏమవుతుంది? -

### నిపుణుల సమాధానం ఇదే!

'రాజ్మా' వీటినే కిడ్నీ బీన్స్ అని పిలుస్తుంటారు. వీటిలో ఉండే ప్రొటీన్లు, ఫైబర్స్, విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. ఇవి శరీరంలో కొవ్వులు, లిపిడ్లు పేరుకుపోవడాన్ని నిరోధిస్తుందని, దీంతో బరువు నియంత్రణలో ఉంటుందని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఇందులోని యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్ మేటరీ లక్షణాలు డయాబెటిస్ సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తాయంటున్నారు. ఈ క్రమంలోనే కిడ్నీ బీన్స్ వల్ల కలిగే మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.

కిడ్నీ బీన్స్ తినడం వల్ల చాలా మందిని జీర్ణ సమస్యలు, కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యలు ఇబ్బందిపెడతాయని నిపుణులు చెబుతున్నారు. అయితే అవి సరిగ్గా వండనప్పుడు లేదా ఎక్కువగా తిన్నప్పుడు మాత్రమే ఇలాంటి సమస్యలు వస్తాయంటున్నారు. నిజానికి, వీటిని రోజు వారి డైట్‌లో భాగం చేసుకోవడం వల్ల అనేక పోషకాలు శరీరానికి అందుతాయని పేర్కొన్నారు.

'గుండెకు' ముప్పు తెచ్చే అలవాట్లు ఇవే! – వీటికి దూరంగా ఉండాలంటున్న నిపుణులు

రాజ్మాలోని పోషక విలువలు :

ప్రోటీన్ : 7.69 గ్రాములు

కార్బోహైడ్రేట్స్ : 21.5 గ్రాములు

ఫైబర్ : 5.4 గ్రాములు

కాల్షియం : 46 మిల్లీగ్రాములు

ఐరన్ : 1.38 మిల్లీగ్రాములు

పొటాషియం : 215 మిల్లీగ్రాములు

కలరీలు : 123 కేలరీలు

ఫోలేట్ (విటమిన్ ): 130 మైక్రోగ్రాములు

మెగ్నీషియం : 45 మిల్లీగ్రాములు

ఆరోగ్య ప్రయోజనాలు :

మంచి ప్రోటీన్ మూలం: రాజ్మా మొక్కల ఆధారిత ప్రోటీన్‌కు మంచి వనరు. శాకాహారులకు ఇది గొప్ప ఎంపిక. అధిక ప్రోటీన్ కంటెంట్ వల్ల ఇది కండరాల పెరుగుదలకు, ఆకలిని నియంత్రించడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు.%బరువు తగ్గడానికి సహాయం: ఇందులో కొవ్వు తక్కువగా, ఫైబర్, ప్రోటీన్ ఎక్కువగా ఉంటాయంటున్నారు. కాబట్టి, బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఆహారం అని పేర్కొన్నారు. ఎందుకంటే, ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను నెమ్మదిగా చేసి, ఎక్కువసేపు కడుపు నిండిన భావన కలిగిస్తుందని, ప్రోటీన్ జీవక్రియను పెంచి ఆకలిని తగ్గిస్తుందని వివరించారు. కిడ్నీ బీన్స్ తక్కువ సమయంలో బరువు తగ్గడాన్ని గణనీయంగా ప్రేరేపిస్తుందని %చీఫ్ఱశీఱుశ్రీ ాఱఎత్ఱుతీఎ శీట వీవఎఱఎఱఅవ% అధ్యయనంలో పేర్కొంది.షుగర్ నియంత్రించడం : రాజ్మా తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ (%+×%) కలిగి ఉంటుంది. అంటే, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతుందని చెబుతున్నారు. అంతేకాకుండా, టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఇది చాలా అనుకూలంగా ఉంటుందని పలు అధ్యయనాల్లో వెల్లడైనట్లు వివరిస్తున్నారు.%గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: రాజ్మాలో పొటాషియం, మెగ్నీషియం ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుందని, దీంతో గుండె జబ్బులు, గుండెపోటు ప్రమాదం తగ్గుతుందని వివరించారు.జీర్ణక్రియకు మద్దతు : రాజ్మాలో ఉండే అధిక ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుందని, ఇది ప్రేగులలో ఉండే మంచి బ్యాక్టీరియాకు ఆహారంగా పనిచేసి, జీర్ణ వ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని చెబుతున్నారు. అలాగే, మలబద్ధకాన్ని నివారించడానికి కూడా సహాయపడుతుందని పేర్కొన్నారు.క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు: రాజ్మాలో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ క్యాన్సర్, పాలిఫెనాల్స్, ఫ్లేవనాయిడ్లు, లిగ్నాన్స్ వంటి మొక్కల సమ్మేళనాలు ఉంటాయని పలు అధ్యయనాల్లో వెల్లడైంది. ఇవి హృదయ సంబంధ వ్యాధులు, కొన్ని రకాల క్యాన్సర్‌ల నుంచి రక్షిస్తుందని అనే జర్నల్ ప్రచురించింది. ఈ క్రమంలో చిక్కుడు జాతి గింజలు ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపు, కిడ్నీ క్యాన్సర్ ప్రమాదం తగ్గుతుందని అధ్యయనంలో పేర్కొంది.

## కుడి వైపున

## "తలనొప్పి" ఎందుకు వస్తుందో తెలుసా?





తలనొప్పి అనేది ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందిని ప్రభావితం చేసే సర్వసాధారణమైన నొప్పి రూపాలలో ఒకటి. చాలా మందికి తల రెండు వైపులా నొప్పి ఉన్నప్పటికీ, కొందరికి కుడి వైపున మాత్రమే ఉంటుంది. దీనినే కుడివైపు తలనొప్పి అంటారు. ఈ తలనొప్పి తేలికపాటి నుంచి తీవ్రమైన నొప్పి వరకు ఉండవచ్చని అంటున్నారు. కుడివైపు తలనొప్పి రకం, ట్రిగ్గర్‌లు, తీవ్రతను గుర్తించడం సమర్థవంతమైన నిర్వహణకు, సకాలంలో చికిత్సకు, దీర్ఘకాలిక నొప్పిని నివారించడానికి చాలా అవసరమంటున్నారు. ఈ క్రమంలో తలనొప్పి అనేది కుడి వైపు మాత్రమే ఎందుకు వస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం!

కుడివైపు తలనొప్పి అంటే : తల కుడి వైపున, తల చర్మం, పుర్రె అడుగు భాగం, కళ్లు, దవడ లేదా మెడ ప్రాంతాలలో కలిగే నొప్పి లేదా అసౌకర్యం. తలనొప్పి తీవ్రత, వ్యవధి, ఫ్రీక్వెన్సీలో మారవచ్చని, కానీ మెదడు కణజాలంలో నొప్పి గ్రాహకాలు లేకపోవడం వల్ల ఇది నేరుగా మెదడు వలన రాదని నిపుణులు చెబుతున్నారు. ఈ నొప్పి తల చుట్టుపక్కల రక్త నాళాలు, నరాలు, కండరాలు, ఇతర కణజాలాల నుంచి ఉద్భవిస్తుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఎడమవైపు మైగ్రేన్ ఉన్నవారితో పోలిస్తే కుడివైపు మైగ్రేన్ ఉన్నవారికి తక్కువ నొప్పి ఉంటుందని ఓ అధ్యయనంలో వెల్లడైంది. సాధారణంగా, మైగ్రేన్ లక్షణాలు ఒకే విధంగా ఉన్నప్పటికీ, కుడివైపు తలనొప్పి మొత్తం భారాన్ని కొద్దిగా తగ్గిస్తుందంటున్నారు.

**కుడివైపును ప్రభావితం చేసే తలనొప్పి రకాలు :**

మైగ్రేన్ తలనొప్పి : ఇది కేవలం తలనొప్పి మాత్రమే కాదని, చాలా సంక్లిష్టమైన మెదడు సమస్య అని నిపుణులు చెబుతున్నారు. ఇది కొందరికి ఒక వైపుననే వస్తుందని, మరికొందరికి రెండు వైపులా ఉండొచ్చని పేర్కొన్నారు. మైగ్రేయిన్ దాడి చేసినప్పుడు వికారం, వాంతి, మూడ్ మారటం, తీవ్రమైన అలసట వంటి ఇతర లక్షణాలూ ఉంటాయని తెలిపారు. ఈ సమయంలో వెలుగు, చప్పుడు, వాసనలనూ భరించలేకపోవచ్చని, ఇది కొద్ది గంటల నుంచి రోజుల వరకూ ఇబ్బంది పెడుతుందని పేర్కొన్నారు. మెదడులో జ్ఞానేంద్రియాలకు సంబంధించిన నాడులు అతిగా స్పందించటం వల్ల మైగ్రేయిన్‌కు దారితీస్తుందని వివరించారు.

క్లస్టర్ తలనొప్పి : హఠాత్తుగా తలెత్తే ఇందులో నొప్పి చాలా ఎక్కువగా ఉంటుందని, రోజూ ఒకే సమయానికి లేదా రోజు విడిచి రోజు వస్తుంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇలా వారాల కొద్దీ వేధిస్తుంటుందని, నొప్పి కనీసం అరగంట వరకూ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ తలనొప్పి రోజులో చాలాసార్లూ రావొచ్చని తెలిపారు. క్లస్టర్ తలనొప్పి సమయంలో కన్ను ఎర్రబడటం, ముక్కు కారటం, కంటి చుట్టూ వాపు లాంటి లక్షణాలు కనిపిస్తాయని %ఝఎశీఎశ్రీఱఅఱఎ% అధ్యయనంలో పేర్కొంది.

%టెన్షన్ తలనొప్పి : పేరుకు తగ్గట్టుగానే చాలా వరకూ మానసిక ఒత్తిడితో ప్రేరేపితమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఒత్తిడికి లోనైనప్పుడు మెడ, ముఖం, మాడు, దవడ కండరాలు బిగుతుగా అవుతాయని, ఇది నొప్పికి దారితీస్తుందని వివరించారు. అంతేకాకుండా, నిద్రలేమి, ఒంట్లో నీటి శాతం తగ్గటం, శరీర భంగిమ అస్తవ్యస్తం కావటమూ దీనికి దోహదం చేయొచ్చని తెలిపారు. ఈ తలనొప్పి, కొందరికి కొద్ది గంటల నుంచి రోజుల వరకూ ఉంటే, మరికొందరిని విడవకుండా వేధించొచ్చని అంటున్నారు. నెలలో 15 కన్నా ఎక్కువ రోజులు తలనొప్పి వస్తుంటే దీర్ఘకాల సమస్యగా భావిస్తారని, అంటే ఎక్కువ రోజులు దీంతోనే సతమతమవుతుంటారని వెల్లడించారు. కొన్ని టెన్షన్ తలనొప్పులు అలసట, భావోద్వేగ ఒత్తిడి లేదా మెడ లేదా దవడ కండరాలు లేదా కీళ్లకు సంబంధించిన సమస్యల వల్ల ప్రేరేపించబడతాయనిఅధ్యయనంలో పేర్కొంది.

హెమిక్రానియా కంటిన్యూవా : ఈ తలనొప్పి తలలో ఒక వైపు 24 గంటల పాటు నిరంతర నొప్పిని కలిగిస్తుందని %ఎశ్రీవజవశ్రీఝఅఎఎశ్రీఱఅఱఎ% అధ్యయనంలో పేర్కొంది. ఈ రకమైన తలనొప్పికి వైద్య పర్యవేక్షణలో ప్రిస్క్రిప్షన్ మందులు వాడితే, వెంటనే ఉపశమనం లభిస్తుందని వివరించారు.

సాధారణ కారణాలు : కుడివైపు తలనొప్పికి జీవనశైలి, నరాల సంబంధిత, వైద్య, పర్యావరణ కారకాలు అనేక రకాలుగా కారణం కావచ్చని నిపుణులు చెబుతున్నారు.

జీవనశైలి కారకాలు :

ఒత్తిడి, ఆందోళన

అలసట లేదా నిద్ర లేకపోవడం

భోజనం చేయకుండా ఉండటం లేదా రక్తంలో చక్కెర హెచ్చుతగ్గులు

మెడ, భుజాలలో కండరాల ఒత్తిడి

అధిక కెఫెన్ వినియోగం

ఔషధ సంబంధిత తలనొప్పి : నొప్పి నివారణ మందులు లేదా మైగ్రేన్ చికిత్స మందుల అతి వినియోగం వల్ల తలనొప్పి రావచ్చు.

ఆక్సిపిటల్ న్యూరల్జియా : ఆక్సిపిటల్ నరాలు దెబ్బతినడం వల్ల తల వెనుక, మెడలో తీవ్రమైన నొప్పి.

టెంపోరల్ ఆర్టెరైటిస్ : తల, మెడలోని ధమనులు ఉబ్బడం వల్ల తీవ్రమైన నొప్పి, దవడ నొప్పి, అలసట.

ట్రైజెమినల్ న్యూరల్జియ : తీవ్రమైన, సూదితో పొడిచినట్లు ఉండే ముఖ నొప్పి, సాధారణంగా ఒక వైపు మాత్రమే ఉంటుంది.

ఇతర వైద్య కారణాలు :

జన్యుపరమైన అంశాలు

అబ్స్ట్రక్టివ్ స్లీప్ అప్నియా

పళ్లు కొరకడం, దవడ బిగించడం

ఇన్‌ఫెక్షన్లు, అలెర్జీలు : సైనస్ ఇన్‌ఫెక్షన్లు కళ్ల వెనుక, బుగ్గ ఎముకల వెనుక ఒత్తిడి, నొప్పిని కలిగిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

వైద్యుడిని ఎప్పుడు సంప్రదించాలి?

అకస్మాత్తుగా లేదా తీవ్రంగా ఉంటే.

సమయం గడిచే కొద్దీ తీవ్రమవుతుంటే.

దృష్టి మార్పులు, తిమ్మిరి లేదా బలహీనత వంటి నరాల లక్షణాలతో కూడి ఉంటే.

సాధారణ చికిత్సకు స్పందించకపోతే.

## మహిళల ఆరోగ్యానికి "ప్రొబయోటిక్స్" -

## కానీ వీళ్లు మాత్రం తీసుకోకూడదట!




ప్రొబయాటిక్స్.. ఇవి జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరచడమే కాదు, పలు ఆరోగ్య ప్రయోజనాల్నీ అందిస్తాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా మహిళలు తీసుకోవడం వల్ల కొన్ని రకాల ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉండచ్చని చెబుతున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!ప్రొబయోటిక్స్ అంటే ఏమిటి?: ప్రొబయోటిక్స్ అనేవి జీవించి ఉన్న సూక్ష్మజీవులు. వీటిని సేవించినప్పుడు లేదా శరీరానికి అప్లై చేసినప్పుడు ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి పెరుగు, ఇతర పులియబెట్టిన ఆహారాలు, ఆహార సప్లిమెంట్లు, బ్యూటీ ఉత్పత్తులలో లభిస్తాయని అధ్యయనంలో పేర్కొంది.

సాధారణంగా ప్రజలు బ్యాక్టీరియా, ఇతర సూక్ష్మజీవులను హానికరంగా భావించినప్పటికీ, వాటిలో చాలా వరకు ఉపయోగకరమైనవి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. కొన్ని బ్యాక్టీరియాలు ఆహారం జీర్ణం కావడానికి, వ్యాధి కలిగించే కణాలను నాశనం చేయడానికి లేదా విటమిన్లను ఉత్పత్తి చేయడానికి సహాయపడతాయని పేర్కొన్నారు. ప్రొబయోటిక్ ఉత్పత్తులలో ఉండే సూక్ష్మజీవులు చాలా వరకు మన శరీరంలో సహజంగా నివసించే సూక్ష్మజీవుల మాదిరిగానే లేదా వాటికి సమానంగా ఉంటాయని తెలిపారు. అతిసారం, ఇరిటబుల్ బోవెల్ సింద్రోమ్, అల్సరేటివ్ కొలైటిస్, క్రోన్'స్ వ్యాధి (%జతీశ్శ్రఅ%'%ం ఎఱం-ఝుంవ%) వంటి అనేక ఆరోగ్య సమస్యల చికిత్సలో లేదా నివారణలో ప్రొబయోటిక్స్ వల్ల సంభావ్య ప్రయోజనాలు ఉన్నట్లు %ఝతీఝుతీఎ ఎముశ్రీష్ట్రాబఎశ్రీఅంష్ట్రఱఅస్త్ర% అధ్యయనంలో పేర్కొంది.

డీజే సౌండ్ ఎక్కువ పెట్టుకొని డాన్స్ చేస్తున్నారా? – ప్రమాదం పొంచి ఉందంటున్న నిపుణులు!

ఆ ఇన్ఫెక్షన్లకు దూరంగా : పురుషుల కంటే మహిళల్లో మూత్ర నాళ సంబంధిత సమస్యలు ఎక్కువగా వస్తుంటాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా, 50 నుంచి 60 శాతం మంది మహిళలు తమ జీవితకాలంలో ఈ సమస్యను ఒక్కసారైనా ఎదుర్కొంటారని పలు అధ్యయనాల్లో వెల్లడైంది.

ఈ క్రమంలోనే ప్రొబయోటిక్స్ మహిళల్లో యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లు (%ఖ×ం%), యోని ఈస్ట్ ఇన్ఫెక్షన్లు రాకుండా నివారించడానికి తోడ్పడతాయని తెలిపారు. కొంత మంది మహిళల్లో ఈ సమస్య తరచుగా కనిపిస్తుంటుందని, ఇలాంటి వారు ప్రొబయాటిక్స్‌ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చంటున్నారు. వీటిలోని మంచి బ్యాక్టీరియా జననేంద్రియాల దగ్గర ఉండే చెడు బ్యాక్టీరియాతో పోరాడి మూత్ర నాళ ఇన్ఫెక్షన్లు దరిచేరకుండా కాపాడుతాయని వివరించారు. ప్రొబయోటిక్స్ మంచి బ్యాక్టీరియా సంఖ్యను పెంచడం ద్వారా యోనిలో బ్యాక్టీరియా సమతుల్యతను పునరుద్ధరించడంలో సహాయపడతాయని అధ్యయనంలో పేర్కొంది.చర్మ ఆరోగ్యం : గట్-స్కిన్ యాక్సిస్ ప్రకారం, పేగు ఆరోగ్యం చర్మాన్ని ప్రభావితం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ప్రొబయోటిక్స్ పేగులోని అసమతుల్యతను సరిచేసి, మొటిమలు, ఎగ్జిమా, సోరియాసిస్ వంటి చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయని %చీఫ్ఱశీఱుశ్రీ ాఱఎత్ఱుతీఎ శీట వీవఎఱఎఱఅవ% అధ్యయనంలో పేర్కొంది.

బ్యాక్టీరియాకు విరుగుడు : వెజైనాలో హానికారక బ్యాక్టీరియా వృద్ధి చెందితే 'బ్యాక్టీరియల్ వెజైనోసిస్' అనే సమస్య వచ్చే ప్రమాదం ఉందని, ఇది నెలసరిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతేకాదు, ఈ ఇన్ఫెక్షన్ గర్భధారణ సమయంలోనూ పలు సమస్యలకు కారణమవుతుందని, అందుకే ప్రొబయాటిక్స్‌ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఈ సమస్య నుంచి పరిష్కారం పొందవచ్చని సూచిస్తున్నారు. కాబట్టి, ప్రొబయాటిక్స్ అధికంగా ఉండే పెరుగును ఆహారంలో చేర్చుకోవాలని పేర్కొన్నారు. మహిళలు జననేంద్రియ పరిస్థితులలో, ప్రొబయోటిక్స్ బాక్టీరియల్ వెజైనోసిస్, వల్వోవాజినల్ కాన్డిడియాసిస్, లైంగికంగా సంక్రమించే ఇన్ఫెక్షన్లను నివారించడంలో లేదా నిర్వహించడంలో సామర్థ్యాన్ని చూపుతాయని %చీఫ్ఱశీఱుశ్రీ ాఱఎత్ఱుతీఎ శీట వీవఎఱఎఱఅవ% అధ్యయనంలో పేర్కొంది.బరువు నిర్వహణ : కొన్ని రకాల ప్రొబయోటిక్స్ ఆకలిని నియంత్రించే హార్మోన్లను ప్రభావితం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల

## విజన్ 2047 కాదు... ముందు హాస్టళ్లు బాగుచేయండి: షర్మిల

**కురుపాం ఘటన నేపథ్యంలో వైఎస్ షర్మిల విమర్శలు**

**సుదూర లక్ష్యాల కన్నా, హాస్టళ్ల తక్షణ సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు**

**'స్వర్ణాంధ్ర హాస్టల్స్ విజన్ 2027' ప్రకటించాలని ప్రభుత్వానికి డిమాండ్**

**రెండేళ్లలో వసతులు కల్పించకపోతే**

**రాష్ట్రవ్యాప్త ఉద్యమం తప్పదని హెచ్చరిక**

**కురుపాం లాంటి ఘటనలు పునరావృతం**

**కాకుండా కమిటీ వేయాలని విజ్ఞప్తి**



కురుపాంలోని గిరిజన గురుకులంలో ఇద్దరు విద్యార్థినులు మృతి చెందిన ఘటనప నేపథ్యంలో... కూటమి ప్రభుత్వంపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. 22 ఏళ్ల తర్వాత రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేస్తారో చెప్పడం కన్నా, ప్రస్తుతం సంక్షేమ హాస్టళ్లలో గిరిజన విద్యార్థులు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులపై తక్షణం దృష్టి సారించాలని ఆమె ప్రభుత్వానికి హితవు పలికారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, "ఇప్పుడు చదువుకుంటున్న విద్యార్థులకు 2047 విజన్‌తో ఏం ప్రయోజనం? వారి సమస్యలు పరిష్కరించకుండా సుదూర భవిష్యత్తు గురించి మాట్లాడటం సరికాదు" అని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే 'స్వర్ణాంధ్ర హాస్టల్స్ విజన్ 2027'ను ప్రకటించి, రాబోయే రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులను యుద్ధప్రాతిపదికన మెరుగుపరచాలని ఆమె డిమాండ్ చేశారు.

ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా హాస్టళ్లలో పరిస్థితులను చక్కదిద్దకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని షర్మిల హెచ్చరించారు. ఈ ఆందోళనలో భాగంగా తాము అన్ని సంక్షేమ హాస్టళ్లను సందర్శించి, అక్కడి విద్యార్థులతో కలిసి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. కురుపాంలో జరిగినటువంటి భాధాకర ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసేందుకు, హాస్టళ్లపై నిరంతర పర్యవేక్షణ కోసం ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించాలని షర్మిల విజ్ఞప్తి చేశారు.

## పవన్ కల్యాణ్ సూచన మేరకు ఉప్పాడ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కమిటీ

కాకినాడ జిల్లా ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచన మేరకు, ఈ సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించేందుకు ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలో పలువురు కీలక అధికారులు సభ్యులుగా వ్యవహరించనున్నారు. పరిశ్రమల శాఖ, మత్స్యశాఖ కమిషనర్లతో పాటు ఏపీ కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ, కాకినాడ జిల్లా కలెక్టర్ ఇందులో ఉంటారు. స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన కోసం, మత్స్యకార వర్గం నుంచి జిల్లా కలెక్టర్ నామినేట్ చేసే ప్రతినిధులకు కూడా ఈ కమిటీలో స్థానం కల్పించారు. ఉప్పాడ మత్స్యకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు త్వరితగతిన శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ఈ కమిటీ పనిచేయనుంది.

ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. మత్స్యకారుల సమస్యలపై తాను చేసిన సూచనకు తక్షణమే స్పందించి కమిటీ ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయంతో ఉప్పాడ మత్స్యకారుల సమస్యలకు త్వరలోనే ఒక పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విశాఖలో జగన్ పర్యటనకు అనుమతి లేదు... ఆ రోజు క్రికెట్ మ్యాచ్ ఉంది: సీపీ శంఖబ్రత బాగ్చి

**అదే రోజు నగరంలో మహిళల వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్**

**మ్యాచ్ బందోబస్తు కారణంగా సిబ్బంది కొరత అని వెల్లడి**

**జగన్ పర్యటనతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని ఆందోళన**

**ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకుని అనుమతి నిరాకరణ**

**ఈ విషయాన్ని వైసీపీకి లేఖ ద్వారా తెలియజేసిన పోలీసులు**

వైసీపీ అధినేత జగన్ విశాఖపట్నం పర్యటనకు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఈ నెల 9వ తేదీన జగన్ నగర పర్యటనకు రావాల్సి ఉండగా, భద్రతా కారణాల రీత్యా అనుమతి ఇవ్వలేమని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి మంగళవారం స్పష్టం చేశారు.

జగన్ రోడ్డు మార్గంలో మాకవరపాలెం వెళ్లాలని తొలుత ప్రణాళిక వేసుకున్నట్లు వైసీపీ నేతలు పోలీసులకు సమాచారం అందించారు. అయితే, సరిగ్గా అదే రోజు (అక్టోబర్ 9న) విశాఖలో మహిళల ప్రపంచ కప్ క్రికెట్ మ్యాచ్ జరగనుందని సీపీ వివరించారు. ఈ అంతర్జాతీయ మ్యాచ్‌కు ప్రేక్షకులు భారీ సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందని, వారి భద్రత కోసం పెద్ద ఎత్తున పోలీసు బలగాలను బందోబస్తుకు కేటాయించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో, జగన్ పర్యటనకు అదనపు భద్రత కల్పించడం కష్టమవుతుందని అధికారులు పేర్కొన్నారు. అంతేకాకుండా, జగన్ పర్యటన సందర్భంగా వైసీపీ శ్రేణులు ర్యాలీగా తరలివస్తే నగరంలో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల దృష్ట్యా జగన్ పర్యటనకు అనుమతి ఇవ్వలేమని నిర్ణయించుకున్నట్లు సీపీ శంఖబ్రత బాగ్చి వెల్లడించారు. ఈ నిర్ణయాన్ని వైసీపీ నేతలకు అధికారికంగా లేఖ ద్వారా తెలియజేస్తున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు. జగన్ ఈ నెల 9న అనకాపల్లి మాకవరపాలెం వద్ద మెడికల్ కాలేజీని సందర్శించాల్సి ఉంది. అయితే ఈ పర్యటనకు రోడ్డు మార్గంలో అనుమతి ఇవ్వలేమని, జగన్ హెలికాప్టర్ లో వెళ్లాలని జిల్లా ఎస్పీ తుహిన్ కుమార్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ పర్యటన కోసం జగన్ విశాఖ విమానాశ్రయంలో దిగి అక్కడ్నించి రోడ్డు మార్గంలో మాకవరపాలెం వెళ్లాలని షెడ్యూల్ రూపొందించుకున్నారు. ఈ నేపథ్యంలో, విశాఖ వచ్చేందుకు అనుమతి ఇవ్వలేమని సీపీ శంఖబ్రత బాగ్చి స్పష్టం చేయడం పట్ల రాజకీయ విమర్శలకు దారితీసే అవకాశం కనిపిస్తోంది.

# తెలంగాణ టీడీపీ నేతలతో చంద్రబాబు కీలక సమావేశం...

**ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో సమావేశం**

**టీడీపీ బలోపేతంపై చంద్రబాబు ఫోకస్**

**కమిటీల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్**

**తెలంగాణలో పార్టీ పునర్నిర్మాణంపై ప్రధాన చర్చ**

**రాష్ట్రవ్యాప్తంగా 1.78 లక్షల సభ్యత్వ నమోదు**

**కమిటీల నియామకం వేగవంతం చేయాలని ఆదేశం**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు చాలా కాలం తర్వాత తెలంగాణ పార్టీ వ్యవహారాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. తెలంగాణలో పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా ఆయన కీలక నేతలతో సమావేశమయ్యారు. సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టి, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలను ముమ్మరం చేయాలంటూ తెలంగాణ టీడీపీ నేతలకు దిశానిర్దేశం చేశారు. అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం తెలంగాణకు చెందిన పలువురు సీనియర్ టీడీపీ నేతలు చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా తెలంగాణ టీడీపీకి కొత్త అధ్యక్షుడిని నియమించడం, రాష్ట్ర, మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం వంటి సంస్థాగత అంశాలపై చర్చించారు. ఇప్పటికే మండల అధ్యక్షుల నియామకానికి సంబంధించిన కసరత్తు పూర్తయిందని, దానిని వెంటనే పూర్తి చేయాలని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా, తెలంగాణలో పార్టీకి 1.78 లక్షల సభ్యత్వ నమోదు పూర్తయినట్లు నేతలు చంద్రబాబుకు వివరించారు. గ్రామ స్థాయి నుంచి కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారని, సరైన నాయకత్వం అందిస్తే పార్టీని మళ్లీ క్రియాశీలంగా మార్చవచ్చని వారు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడి నియామకం ఆలస్యమైతే, తాత్కాలికంగా ముఖ్య నేతలతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కూడా వారు సూచించారు. నేతల అభిప్రాయాలను పూర్తిగా విన్న చంద్రబాబు, పార్టీ బలోపేతంలో భాగంగా రెండు మూడు రోజుల్లో 638 మండల కమిటీలు, డిజవిన్ కమిటీల నియామకం పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. వీలైనంత త్వరగా కమిటీల నియామకం పూర్తి చేసి, పార్టీ కార్యకలాపాలను ముమ్మరం చేయాలని దిశానిర్దేశం చేశారు. పార్టీని సమర్థవంతంగా నడిపించగల నాయకుడికే రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తామని ఆయన స్పష్టమైన సందేశం ఇచ్చారు. సుదీర్ఘ విరామం తర్వాత తెలంగాణ నేతలతో చంద్రబాబు సమావేశం కావడం పార్టీ వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

ఈ సమావేశంలో పార్టీ నేతలు బక్కని నర్సింహులు, అరవింద్ కుమార్ గౌడ్, కంభంపాటి రామ్మోహన్, నన్నూరి నర్సిరెడ్డి, బంటు వెంకటేశ్వర్లు, నందమూరి సుహాసిని, ఆశోక్ గౌడ్, జోత్స్న, వాసిరెడ్డి రామనాథం, పొగాకు జైరామ్ తో పాటు పలువురు హాజరయ్యారు.

# నారావారిపల్లెలో సీఎం చంద్రబాబు కుటుంబం... రామ్మూర్తినాయుడుకు నివాళి

**స్వగ్రామం నారావారిపల్లెకు**

**సీఎం చంద్రబాబు కుటుంబం**

**నారా రామ్మూర్తినాయుడు ప్రథమ వర్ధంతి**

**కార్యక్రమంలో పాల్గొన్న వైనం**

**నటుడు నారా రోహిత్ చేతుల మీదుగా జరిగిన**

**కార్యక్రమాలు**

**స్మృతివనం వద్ద రామ్మూర్తినాయుడుకు నివాళు**

**లర్పించిన కుటుంబ సభ్యులు**

**ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్న**

**మంత్రి నారా లోకేశ్**





ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులు తమ స్వగ్రామం నారావారిపల్లెను సందర్శించారు. కుటుంబపరమైన ఒక ముఖ్యమైన కార్యక్రమంలో పాల్గొనేందుకు వారు గ్రామానికి విచ్చేశారు. చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తినాయుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా నేడు సంవత్సరీకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో పాటు ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. నారావారిపల్లెలోని వారి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో రామ్మూర్తినాయుడు తనయుడు, నటుడు నారా రోహిత్ సంవత్సరీకం క్రతువు నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులందరూ కలిసి రామ్మూర్తినాయుడు స్మృతివనం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన స్మృతులను గుర్తుచేసుకుని పుష్పాంజలి అర్పించారు. ఈ కుటుంబ కార్యక్రమానికి సంబంధించిన పలు ఫొటోలను మంత్రి నారా లోకేశ్ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు. చంద్రబాబు, లోకేశ్, భువనేశ్వరి, నారా రోహిత్‌తో పాటు ఇతర బంధువులు కూడా ఈ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నారావారిపల్లెలో లోకేశ్... బాబాయికి ఘన నివాళి

**నారా రామ్మూర్తినాయుడు**

**ప్రథమ వర్ధంతి కార్యక్రమం**

**నారావారిపల్లెలో సంవత్సరీకం...**

**పాల్గొన్న మంత్రి నారా లోకేశ్**

**స్మృతివనం వద్ద బాబాయికి**

**నివాళులు అర్పించిన వైనం**

**హాజరైన నారా, నందమూరి కుటుంబ సభ్యులు**

**పాల్గొన్న టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు**



రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన బాబాయి, దివంగత నారా రామ్మూర్తినాయుడికి నివాళులర్పించారు. రామ్మూర్తినాయుడి ప్రథమ వర్ధంతి సందర్భంగా తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. మంగళవారం ఉదయం నారావారిపల్లెలోని తమ నివాసంలో రామ్మూర్తినాయుడు ప్రథమ వర్ధంతికి సంబంధించి నిర్వహించిన ప్రత్యేక క్రతువులో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. అనంతరం, కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి గ్రామంలోని రామ్మూర్తినాయుడు స్మృతివనం వద్దకు చేరుకున్నారు. అక్కడ ఆయన సమాధిపై పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. తన బాబాయిని స్మరించుకుంటూ కొంతసేపు మౌనం పాటించారు.

ఈ కార్యక్రమంలో నారా, నందమూరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వీరితో పాటు పలువురు తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు కూడా హాజరై దివంగత రామ్మూర్తినాయుడికి నివాళులర్పించారు.

## రాత్రిపూట నా భార్య నాగినిగా మారుతోంది - కాపాడండి ప్లీజ్: భర్త వేడుకోలు



తన భార్య రాత్రిపూట పాము(నాగిని)గా మారి ఇబ్బందులకు గురి చేస్తుందని ఓ వ్యక్తి అధికారులను ఆశ్రయించాడు. రాత్రి సమయంలో బుసలు కొడుతూ భయపెడుతుందని, తాను నిద్రపోలేకపోతున్నానని బాధను వ్యక్తం చేశాడు. అందుకే తనకు రక్షణ కల్పించాలని మొరపెట్టుకున్నాడు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సీతాపూర్‌లో ఇటీవల జరిగిందీ వింత సంఘటన.

జిల్లాలోని మహ్మూదాబాద్ మండలంలోని లోధాసా గ్రామానికి చెందిన ఫిర్యాదుదారుడు మెరాజ్ అక్టోబర్ 4న జరిగిన 'సమాధాన్ దివాస్' (ప్రజా ఫిర్యాదుల పరిష్కార రోజు)కు హాజరయ్యాడు. ఆ సమయంలో జిల్లా మేజిస్ట్రేట్ అభిషేక్ ఆనంద్ ముందుకు మెరాజ్ వెళ్లాడు. తన భార్య నసిమున్ మానసికంగా అస్థిరంగా ఉందని తెలిపాడు. నాగిన్ (ఆడ పాము)గా మారి రాత్రులు భయపెడుతోందని తెలిపాడు.

బుసలు కొడుతూ తనను భయపెడుతుందని మెరాజ్ చెబుతున్నాడు. స్థానిక పోలీసులను పదే పదే సహాయం కోరినప్పటికీ, వారు ఎటువంటి చర్య తీసుకోలేదని తెలిపాడు. దీని వల్ల తాను జిల్లా యంత్రాంగం నుంచి సహాయం కోరుతున్నానని చెప్పాడు. ఈ మేరకు ఫిర్యాదు అందించాడు. దీంతో ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మెరాజ్ ఫిర్యాదుతో ఆశ్చర్యపోయారని తెలుస్తోంది.

అయితే జిల్లా మేజిస్ట్రేట్ పోలీసులను మెరాజ్ ఫిర్యాదును పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తమకు ఫిర్యాదు అందిందని, దర్యాప్తు చేయాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఆ తర్వాత పూర్తి విషయాలు వెల్లడిస్తామని పేర్కొన్నారు.

మరోవైపు, కొద్ది రోజుల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో ఇద్దరు ఫాలోవర్స్ తగ్గారంటూ భర్తపై ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఝూరండ్‌లో జరిగిందీ ఘటన. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హాపుర్ జిల్లాలోని పిలువా పోలీస్‌స్టేషన్ ప్రాంతానికి చెందిన ఓ మహిళ, గౌతమ్ బుద్ధ నగర్‌లోని దాద్రికి చెందిన యువకుడిని కొద్ది రోజుల క్రితం వివాహం చేసుకుంది. ఆ తర్వాత భర్తతో పలు కారణాల వల్ల ఇంట్లో గొడవపడి పుట్టింటికి వెళ్లిపోయింది. ఇటీవల తన భర్తపై పిలు□వా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. భార్యాభర్తలిద్దరినీ కౌన్సిలింగ్‌కు పోలీసులు పిలిపించారు. అప్పుడు ఆమె చెప్పిన మాటలకు వారు షాకయ్యారు!తన భార్య ఇంటి పనులు చేయకుండా, ఎప్పుడు రీల్స్ చేస్తూ బిజీగా ఉంటుందని భర్త పోలీసులకు తెలిపాడు. సోషల్ మీడియాలో తన ఫాలోవర్స్ తగ్గినప్పుడు ఆహారం పెట్టడం లేదని చెప్పాడు. అదే విధంగా తన భర్త ఎప్పుడు ఇంటి పనులు చెబుతూనే ఉంటాడని, ఆ సమయంలో తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఇద్దరి ఫాలోవర్స్‌ను కోల్పోయానని తెలిపింది. అలా 3-4 గంటలపాటు కౌన్సిలింగ్ జరిగింది. చివరకు సోషల్ మీడియాలో రోజూ రెండు రీల్స్ షేర్ చేస్తానని భార్య చెప్పడంతో భర్త అంగీకరించాడు. ఇద్దరూ కలిసి వెళ్లిపోయారు. ఈ మేరకు పోలీసులు అధికారులు తెలిపారు. ఇద్దరూ తమ తప్పులను అంగీకరించి ఒకరితో ఒకరు రాజీపడి, భవిష్యత్తులో ఇలాంటి పనులు చేయనని హామీ ఇచ్చారని పోలీసులు చెప్పారు.

## 'బిహార్‌లో ఎన్డీఏ సంగతి అంతే' లాలూ యాదవ్ సెటైరికల్ ట్వీట్ వైరల్



: బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆర్జేడీ (రాష్ట్రీయ జనతాదళ్) అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ అధికార పక్షంపై తనదైన శైలిలో చలోక్తిని సంధించారు. క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నా ఆయనలో చమత్కారం ఏమాత్రం తగ్గలేదని మరోసారి నిరూపించారు. తనదైన చమత్కారమైన శైలిలో సోమవారం ఆయన చేసిన ట్వీట్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారం నుంచి పారిపోవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. ఇంతకీ ఆయన చేసిన ట్వీట్‌లో ఏముందు తెలుసుకుందాం.

- నౌ దో గ్యారహ్" అని లాలూ ప్రసాద్ యాదవ్ ట్వీట్ చేశారు. ఆయన పోస్ట్ ఇప్పుడు వైరల్‌గా మారింది. రాజకీయాల్లో లాలూ యాదవ్ తన ప్రత్యర్థి పార్టీలను సెటైరికల్‌గా విమర్శిస్తుంటారు. ఆయన వేసిన జోక్‌ను గానీ, విమర్శను గానీ అర్థం చేసుకోవడానికి చాలా సమయం పడుతుంది. సరిగ్గా అలాంటి విమర్శనే ఇప్పుడు ట్విట్టర్ వేదికగా లాలూ వదిలారు."చా అండ్ గ్యారహ్" (6,11 ) అంటే, ఇది బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరిగిన తేదీల గురించి లాలూ ప్రస్తావించారు. బిహార్‌లో ఎన్నికలు రెండు దశల్లో జరగనున్నాయి. అంటే మొదటి వ్యాఖ్య ఎన్నికల తేదీలను సూచిస్తుంది. రెండో పాదంలో అధికార కూటమిని ఉద్దేశించి 'ఎన్డీఏ' గురించి ప్రస్తావించారు. మూడో వ్యాఖ్యంగా ఆయన రాసిన 'నౌ దో గ్యారహ్' అనేది ఆయన ప్రత్యేకతను చెబుతుంది. "నౌ దో గ్యారహ్ హెూనా" అనేది హిందీ జాతీయం. దీనర్థం పారిపోవడం, మాయమైపోవడం లేదా తప్పుకోవడం. దీన్ని ప్రాస కోసం ఇక్కడ లాలూ వినియోగించినట్లు తెలుస్తోంది.అంటే రెండు దశల ఎన్నికలు ముగిసిన తర్వాత అధికార ఎన్‌డీఏ కూటమి తప్పుకోవడవం లేదా పారిపోవడం ఖాయమన్న కోణంలో లాలూ కామెంట్ చేశారు. ఎన్నికల తేదీలను ఈసీ ప్రకటించిన ఒక రోజు తర్వాత ఆయన ఈ ట్వీట్ చేయడం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే లాలూ ప్రసాద్ యాదవ్ బిహార్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకోవడం ఇదే మొదటిసారి కాదు. సోషల్ మీడియా పోస్టుల ద్వారా ఆయన తరచుగా డబుల్ ఇంజిన్ ప్రభుత్వంపై వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేస్తుంటారు. ఇప్పుడు కూడా అదే ధోరణిలో పోస్ట్ పెట్టారు. మరో పోస్ట్‌లో ఆర్జేడీ చీఫ్, నీతీష్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని, ఆయన పర్యవేక్షణలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని ఆరోపించారు.

ఎన్నికల తేదీ ప్రకటించిన వెంటనే, నవంబర్ 14 తర్వాత %చీణూ% అధికారంలో ఉండదని ఆర్జేడీ ముఖ్యనేత తేజస్వీ యాదవ్ జోస్యం చెప్పారు. గ్రాండ్ అలయన్స్ ప్రభుత్వం ఏర్పడుతుందని పేర్కొంటూ పోస్ట్ పెట్టారు. బిహార్ ప్రజలు 20 సంవత్సరాల కష్టాన్ని పరిగణనలోకి తీసుకుని బలహీన ముఖ్యమంత్రిని పదవి నుంచి తొలగిస్తారని కూడా ఆయన పేర్కొన్నారు.

మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికల తేదీలను సోమవారం ఈసీఐ ప్రకటించింది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఎన్నికల కమిషన్ ఎన్నికల తేదీలను ప్రకటించిన తర్వాత, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జెపీ నడ్డా బిహార్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీఏ) మరోసారి నిర్ణయాత్మక ఆధిక్యాన్ని పొందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు."ప్రజాస్వామ్య గొప్ప పండుగ"గా అభివర్ణించినందుకు బిహార్ ప్రజలను అమిత్ షా అభినందించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో, ఎన్డీఏ ప్రభుత్వం బిహార్‌ను జంగల్ రాజ్ నుంచి విముక్తి చేసి, అభివృద్ధి, సుపరిపాలన మార్గంలో దృఢంగా ఉంచిందని ఆయన అన్నారు. ఎన్నికల ప్రకటనను స్వాగతించిన నడ్డా, ప్రజాస్వామ్యానికి గొప్ప పండుగగా అభివర్ణించారు."భారత ఎన్నికల సంఘం చేసిన బిహార్ శాసనసభ ఎన్నికల ప్రకటనను నేను స్వాగతిస్తున్నాను. ఎన్నికలు ప్రజాస్వామ్యానికి గొప్ప పండుగ. దేశాన్ని మరియు రాష్ట్రాన్ని అభివృద్ధి, సుపరిపాలన మార్గంలో ఉంచడానికి అవి ప్రాథమిక మార్గాలు" అని నడ్డా తెలిపారు. మరోవైపు, ఎన్నికల సంఘం స్వేచ్ఛగా, నిష్పక్షికంగా ఎన్నికలు నిర్వహించే సామర్థ్యంపై తనకు విశ్వాసం లేదని కాంగ్రెస్ నాయకుడు రషీద్ అల్వి పేర్కొన్నారు.

# దసరా సెలవులను అక్టోబర్ 18 వరకు పొడిగించిన పొరుగు రాష్ట్రం- కారణం ఇదే!

కర్ణాటకలోని సిద్ధరామయ్య ప్రభుత్వం మంగళవారం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొనసాగుతున్న సామాజిక-ఆర్థిక-విద్య (కుల గణన) సర్వేను సజావుగా పూర్తి చేసేందుకు, అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలకు అక్టోబర్ 18 వరకు దసరా సెలవులు పొడిగించింది. మంగళవారం క్యాస్ట్ సర్వే పురోగతిని సమీక్షించిన తరువాత కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు దసరా సెలవులను పొడిగించినట్లు స్వయంగా ప్రకటించారు."రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో సామాజిక-ఆర్థిక-విద్య సర్వే ఇంకా పూర్తి కాలేదు. వాస్తవానికి ఈ సర్వే చేస్తున్న వారిలో ఎక్కువ మంది పాఠశాల ఉపాధ్యాయులు. అందుకే ఈ సర్వే సజావుగా పూర్తి చేయడం కోసం ప్రభుత్వం దసరా సెలవులను పొడిగించాలని నిర్ణయించింది. అయితే రానున్న నెలల్లో అదనపు తరగతులు నిర్వహించి, పాఠ్య ప్రణాళికను పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు సూచించాం."కర్ణాటకలో సామాజిక-ఆర్థిక-విద్య సర్వే సెప్టెంబర్ 22న ప్రారంభమయ్యింది. ఇది ఈ రోజు (అక్టోబర్ 7)తో పూర్తి కావాల్సి ఉంది. అయితే సాంకేతిక లోపాల వల్ల ఇంకా సర్వే పూర్తి కాలేదు. స్పష్టంగా చెప్పాలంటే, ఈ సర్వే చేపడుతున్న వారిలో ఎక్కువగా పాఠశాల ఉపాధ్యాయులే ఉన్నారు. పాఠశాలలు కనుక తెరిస్తే, వీరు వెళ్లి పాఠాలు చెప్పాల్సి ఉంటుంది. లేదా స్కూల్స్‌కు వెళ్లకుండా సర్వే నిర్వహించాల్సి ఉంటుంది. ఏదైనా ఇబ్బందే. అందుకే ప్రభుత్వం దసరా సెలవులు పొడిగించాల్సి వచ్చింది. ఎందుకంటే, కర్ణాటకలో ఈ సర్వే పనుల కోసం దాదాపు 1.2 లక్షల మంది పాఠశాల ఉపాధ్యాయులను నియమించడం జరిగింది.కర్ణాటకలో అక్టోబర్ 12 నుంచి పీయూ విద్యార్థులకు మిడ్ టర్మ్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. దీనితో ప్రభుత్వ పీయూ కళాశాలల లెక్చరర్లకు సర్వే డ్యూటీ నుంచి మినహాయింపు ఇచ్చారు. కర్ణాటక రాజధాని నగరమైన బెంగళూరులో అక్టోబర్ 3న ప్రారంభమైన ఈ సర్వే అక్టోబర్ 19 నాటికి ముగిసే అవకాశం ఉంది. "గ్రేటర్ బెంగళూరు ప్రాంతంలో ఎన్నికల విధులు ఉన్నందున సర్వే ఆలస్యంగా ప్రారంభమైంది. అయితే వెనుకబడిన తరగతుల (బ్యాక్‌వర్డ్ క్లాసెస్) కమిషన్ అక్టోబర్ 19 నాటికి సర్వే పూర్తి చేస్తామని చెప్పింది" అని సీఎం సిద్ధరామయ్య అన్నారు.వారికి రూ.20 లక్షల పరిహారం!ఈ సర్వే నిర్వహిస్తున్న సమయంలో మరణించిన ముగ్గురు ఉపాధ్యాయుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.20



లక్షలు చొప్పున పరిహారం అందిస్తామని సీఎం సిద్ధరామయ్య తెలిపారు. "సర్వే చేస్తున్నప్పుడు ముగ్గురు ఉపాధ్యాయులు మరణించారు. కారుణ ప్రాతిపదికన మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.20 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది" అని సిద్ధరామయ్య పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, కర్ణాటక వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్‌పర్సన్ మధుసూదన్ నాయక్ పాల్గొన్నారు.

కర్ణాటకలో 'కులగణన'గా ప్రసిద్ధిగాంచిన రాష్ట్ర సామాజిక విద్యాసర్వేను చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇంతకు ముందు ప్రకటించారు. రాజ్యాంగంలో పొందుపరచినట్లుగా, రాష్ట్రంలోని 7 కోట్ల మందికి సామాజిక న్యాయం చేయడానికి, ప్రతి కుటుంబానికి సమాన అవకాశాలను కల్పించడానికి ఈ సర్వే ఒక కీలకమైన అడుగు అని ఆయన చెప్పారు. కనుక ఈ సర్వేలో పౌరులు పాల్గొనాలని, సర్వేయర్లు అడిగిన అన్ని ప్రశ్నలకు ప్రజలు నిజాయతీగా సమాధానం చెప్పాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

సర్వే సమయంలో అందుబాటులో లేని వారికి అలాగే ఫిర్యాదులను పరిష్కరించడానికి ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్ ఏర్పాటు చేశారు. కర్ణాటక రాష్ట్ర కమిషన్ ఫర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ చట్టం, 1995లోని సెక్షన్ 11(1)ని ఉటంకిస్తూ, జూన్ 12న కర్ణాటక మంత్రివర్గం కొత్త సర్వేను ఆమోదించింది. ఇది ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల జాబితాను సవరించాలని ఆదేశించింది.

# టూరిస్ట్ బస్సుపై పడ్డ కొండచరియలు- 18 మంది మృతి

హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పుర్‌లో ఘోర ప్రమాదం జరిగింది. టూరిస్టు బస్సుపై కొండచరియలు విరిగిపడడంతో ఘటనలో 18 మంది మృతి చెందారు. అనేక మంది గాయపడ్డారు. ప్రమాదం సమయంలో 30-35 మంది బస్సులో ఉన్నట్లు తెలుస్తోంది. శిథిలాల కింద అనేక మంది చిక్కుకుపోయినట్లు సమాచారం. వారిని బయటకు తీసేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హరియాణాలోని రోహ్‌తక్ నుంచి హిమాచల్ లోని ఘుమర్విన్‌కు ప్రైవేటు బస్సు బయలుదేరింది. అయితే ఝండూతా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని బలూఘాట్ ప్రాంతానికి చేరుకోగానే కొండచరియలు విరిగి వాహనంపై పడ్డాయి. బస్సు మొత్తం శిథిలాల కింద చిక్కుకుపోయింది. దీంతో సమాచారం అందుకున్న అధికారులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకున్నారు.హుటాహుటిన సహాయక చర్యలు చేపట్టారు. పలువురిని ప్రాణాలతో బయటకు తీసినట్లు సమాచారం. వెంటనే స్థానికంగా ఉన్న ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. పలువురు చనిపోయిన వార్త తనను తీవ్రంగా కలిచివేసిందని సుఖు తెలిపారు.

"బిలాస్‌పుర్ జిల్లాలోని ఝండూతూ అసెంబ్లీ నియోజకవర్గంలోని బలుఘాట్ (భల్లు వంతెన) సమీపంలో భారీ కొండచరియలు విరిగిపడిన వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. భారీ కొండచరియలు పడిపోవడంతో ప్రైవేట్ బస్సులోని అనేక మంది మరణించిన విషాద వార్త నాకు అందింది. చాలా మంది శిథిలాల కింద చిక్కుకున్నట్లు తెలుస్తోంది. రెస్క్యూ ఆపరేషన్ యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతోంది. పూర్తి యంత్రాలను మోహరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాను. నేను స్థానిక పరిపాలనతో సంప్రదిస్తున్నాను. మొత్తం రెస్క్యూ ఆపరేషన్‌పై అప్డేట్లు అందుకుంటున్నాను" అని ముఖ్యమంత్రి తెలిపారు.అయితే ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ విచారం వ్యక్తం చేశారు. "హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పుర్‌లో కొండచరియలు విరిగిపడిన బస్సు ప్రమాదంలో అనేక మంది



మరణించిన వార్త చాలా విషాదకరం. బాధితుల కుటుంబాలకు నా సంతాపం తెలియజేస్తున్నాను. ప్రియమైన వారిని కోల్పోయాను. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని ముర్ము సోషల్ మీడియాలో తెలిపారు.

"బిలాస్‌పుర్‌లో జరిగిన ప్రమాదం కారణంగా ప్రాణనష్టం సంభవించడం బాధాకరం. ఈ క్లిష్ట సమయంలో బాధిత ప్రజలు, వారి కుటుంబాలతో నా ఆలోచనలు ఉన్నాయి. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. మరణించిన ప్రతి ఒక్కరి కుటుంబసభ్యులకు నుంచి రూ. 2 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నాం. గాయపడిన వారికి రూ. 50,000 అందించనున్నాం" అని మోదీ తెలిపారు. ఈ నేపథ్యంలో పీఎంవో కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.

# బరితెగించిన లష్కరే తోయిబా - ఏకంగా ప్రధాని మోదీకి బెదిరింపులు!

లష్కరే తోయిబా (ఎల్‌ఈటీ) డిప్యూటీ చీఫ్, పహల్గాం ఉగ్రదాడుల సూత్రధారి సైఫుల్లా కసూరి బరితెగించాడు. ఏకంగా భారత ప్రధాని నరేంద్ర మోదీపై బహిరంగ బెదిరింపులకు దిగాడు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌ను 'ఫీల్డ్ మార్షల్'గా పేర్కొంటూ, భారత్‌పై మళ్లీ పహల్గాం తరహా దాడి చేసి, మోదీకి గుణపాఠం నేర్పించాలని కారుకూతలు కూశాడు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది.

"మన సుప్రీం లీడర్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్‌ను 2025 మే 10న చేసినట్లుగా ప్రధాని మోదీకి గుణపాఠం నేర్పించాలని నేను అభ్యర్థిస్తున్నాను. ఎందుకంటే భారత్ జల ఉగ్రవాదం చేస్తోంది. దిల్లీ ఉద్దేశపూర్వకంగా పాక్ నియంత్రించలేని విధంగా నీటిని విడుదల చేస్తోంది. అందువల్లే పాక్‌ను వరదలు ముంచెత్తున్నాయి. దీనికి భారత్‌పై ప్రతీకారం తీర్చుకుంటాం."

– సైఫుల్లా కసూరి, లష్కరే తోయిబా డిప్యూటీ చీఫ్

సెప్టెంబర్ 26న పాక్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ సింధు జలాల ఒప్పందం అంశాన్ని ఐక్యరాజ్య సమితిలో లేవనెత్తారు. భారత్ నిబంధనలకు విరుద్ధంగా సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసిందని ఆరోపించారు. ఇది జరిగిన కొద్ది రోజుల్లోనే లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్ నేతృత్వంలో పనిచేసే కసూరి ఇదే తరహా ఆరోపణలతో, భారత ప్రధానిపై బెదిరింపులకు దిగడం గమనార్హం. ఇది పాక్‌లో రాజకీయ నాయకులు, ఉగ్రవాదులు భారత్‌కు వ్యతిరేకంగా ఏ విధంగా సమన్వయంతో పనిచేస్తున్నారో బట్టబయలు చేసింది.

### పాక్ ఉగ్రవాదం సంగతేంటి?

పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అంతర్జాతీయ వేదికలపై భారత్‌పై విమర్శలు గుప్పిస్తున్నారు. కానీ తమ దేశం పెంచిపోషిస్తున్న ఉగ్రవాదాన్ని ఆపడానికి గురించి ఎక్కడా ప్రస్తావించడం లేదు. ముఖ్యంగా పహల్గాం ఉగ్రదాడి తరువాత, ఆ దేశం టెర్రరిజం నిర్మూలన గురించి ఎలాంటి చర్యలు తీసుకోకపోగా, ఉగ్రవాదులను



బహిరంగంగా ప్రోత్సహిస్తూ వచ్చింది. దీనితో భారత్ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది.

దీనితో భారత్ ఏకపక్షంగా, చట్టవిరుద్ధంగా సింధూ జలాల ఒప్పందాన్ని ఉల్లఘించిందని ఆరోపించింది. ఆ దేశ ప్రధాని ఏకంగా ఐరాసలో తన గోడును వెల్లబుచ్చాడు. అంతేకాదు కశ్మీర్ విషయంలో తన అసలు రంగును బయటపెట్టాడు. "నేను కశ్మీర్ ప్రజలకు అండగా నిలుస్తా. పాకిస్థాన్ వారికి అండగా నిలుస్తుంది. త్వరలోనే కశ్మీర్‌లో భారత్ దౌర్జన్యం ఆగిపోతుందని నేను హామీ ఇస్తున్నాను" అని షెహబాజ్ ఉడత బెదిరింపులకు దిగారు.

### పహల్గాంలో నరమేధం

ఈ ఏడాది ఏప్రిల్ 22న పహల్గాంలో పాక్ ఉగ్రవాదులు చొరబడి హిందూ పురుషులే లక్ష్యంగా దాడులకు తెగబడ్డారు. ఈ ఉగ్రదాడిలో 26 మంది పౌరులు మరణించారు. దీనితో భారత్ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. అంతేకాదు భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాక్, పీఓకేల్లోని ఉగ్రస్థావరాలను, ఉగ్రవాదులను మట్టుబెట్టింది. దీనితో పాక్ నేరుగా భారత్‌పై దాడులకు తెగబడింది. అయితే భారత్ సైన్యం దెబ్బకు తట్టుకోలేక కాళ్లబేరానికి వచ్చింది.

1960 సెప్టెంబర్‌లో ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంలో భారత్, పాక్‌ల మధ్య సింధు జలాల ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం రావి, బియాస్, సట్లెజ్ అనే మూడు నదులపై భారత్‌కుబీ సింధు, జీలం, చీనాబ్ నదులపై పాకిస్థాన్‌కు నియంత్రణ లభించింది. ఇరుదేశాల మధ్య చాలా సార్లు ఉద్రిక్తతలు తలెత్తినప్పటికీ ఈ ఒప్పందం అమలులోనే ఉండేది. కానీ పహల్గాంలో పాక్ ఉగ్రవాదులు నరమేధం సృష్టించడంతో భారత్ దీనిని పూర్తిగా నిలిపివేసింది.

## ఎడిటోరియల్

# నెతన్యాహును బోనులో నిలబెట్టాలి!

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పాలస్తీనా ప్రాంతాన్ని పూర్తిగా ఆక్రమించి యూదు రాజ్యంగా మార్చాలన్నదే లక్ష్యం గా పెట్టుకుని అమెరికా సామ్రాజ్యవాద ఆర్థిక, సైనిక సహకారంతో పాలస్తీనాలో ముఖ్యంగా గాజా ప్రాంతంలో నిరంతరం బాంబుల దాడుల తో వేలాది మంది ప్రాణాలను హరిస్తూ మారణకాండకు కారకుడు మారాడు. ఇజ్రాయెల్ బాంబు దాడుల్లో 2023 నుండి 26 జూన్, -2025 వరకు లక్ష మంది ప్రాణాలు కోల్పోయారని గాజాలోని ఆరోగ్య శాఖ ప్రకటించింది. వీరుకాక భవనాల శిథిలాల కింద లెక్కకు రాని మరణాలు ఎన్నో ఉన్నాయని చెప్పారు. లక్షలాది మంది ఆకలితో అలమటిస్తున్నారు. ఇజ్రాయెల్ బాంబు దాడుల్లో మరణించిన వారిలో మహిళలు, పిల్లలు 70%గా ఉన్నారని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సంస్థ నిర్వహించిన స్వతంత్ర దర్యాప్తు నిర్ధారించింది. గాజాలో సామాన్య పౌరులే గాక, 200 మంది జర్నలిస్టులు, మీడియా కార్యకర్తలు, 233 మంది ఐక్యరాజ్య సమితి సిబ్బంది, వెయ్యి మందికి పైగా వైద్యులు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది కూడా మరణించారు. %ూశ్రీంశీ =ముు% - ప్రాణాలు తీస్తున్న మాయదారి మందులు %ూంజవత్‌ుంవఎవత్% మరిన్ని కనుగొనండి జ్యోతిష్య సేవలు బ్రేకింగ్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఎడిటోరియల్ కాలమ్స్ వ్యాపార వార్తలు ప్రాంతీయ వార్తాపత్రికలు ఇ-పేపర్ సబ్‌స్క్రిప్షన్ టెక్ గాడ్జెట్స్ క్రైమ్ థ్రిల్లర్ పుస్తకాలు తమకు నిలువ నీడలేని యూదులు కొందరు 20 శతాబ్ద ప్రారంభంలో పాలస్తీనాకు వలసవచ్చారు. ఒట్టోమన్ రాజ్యం చివరి కాలంలో ఐరోపానుండి నిరుపేదలుగా వచ్చిన యూదులను మానవతా దృక్పథంతో తమతో ఉండమని పాలస్తీనా ప్రజలు ఆహ్వానించారు. 1901 ఏర్పడిన యూదు నేషనల్ ఫండ్ (జెఎన్ఎఫ్) పాలస్తీనాలోకి యూదుల వలసలు పెద్దఎత్తున జరగటానికి, పాలస్తీనాలో యూదు రాజ్యం ఏర్పడటానికి కారణమైంది. పాలస్తీనా భూములు కొనుగోలు చేయడానికి, యూదు వలసదారులను స్థిరపరచడానికి జెఎన్ఎఫ్ ధనవంతులైన ప్రవాస యూదులకు నిధులు సమకూర్చింది. వేలాది ఎకరాల భూములను యూదులు ఆక్రమించారు. యూదుల వలసతో పాలస్తీనా ప్రాంతంలోని జనాభాలో మార్పు సంభవించాయి. 1920 బ్రిటిష్ ప్రభుత్వం లీగ్ ఆఫ్ నేషన్స్‌కు ఇచ్చిన తాత్కాలిక నివేదిక ప్రకారం పాలస్తీనా జనాభా 7,00,000గా వుంది. వీరిలో 4,80,000 మంది ముస్లిం లు, 77,000మంది క్రైస్తవులు, 77 వేలమంది యూదులు ఉన్నారు. గత 40 సంవత్సరాల్లో లక్షలాది యూదులు పాలస్తీనాకు వలస వచ్చారు. ఫలితంగా యూదులు పాలస్తీనాపై ఆధిపత్యం పోరాటం కొనసాగించారు. %ూశ్రీంశీ =ముు% - యుద్ధభూమిలో అంతరిస్తున్న మతం బ్రిటిష్ సామ్రాజ్యవాదులు తాము సృష్టించిన సమస్యను వారి కుయుక్తులకు అనుగుణంగా కొనసాగించటానికి తాజాగా ఏర్పడిన ఐక్యరాజ్య సమితికి పాలస్తీనా సమస్యను బదిలీ చేశారు. ఐక్యరాజ్య సమితి పాలస్తీనాపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇజ్రాయెల్, పాలస్తీనా రెండు దేశాలుగా ఆ ప్రాంతాన్ని ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది. ఐక్యరాజ్య సమితి విభజన ప్రణాళిక ప్రకారం 56% భూమిని ఇజ్రాయెల్‌కు, 42% భూమిని పాలస్తీనాకు, మిగిలిన జెరూసలేంను ఐక్యరాజ్య సమితి నియంత్రణలో అంతర్జాతీయ నగరంగా పేర్కొంది. ఐక్య రాజ్య సమితి చేసిన పరిష్కారం వాస్తవానికి విరుద్ధంగా వుంది. పాలస్తీనా భూభాగంలోకి వలస వచ్చిన వారికి ఎక్కువ భూమిని కేటాయించడం పాలస్తీనా ప్రజలకు అన్యాయం చేయటమే. అసలు ఇజ్రాయెల్ ఏర్పాటే తప్పు, పాలస్తీనా ప్రాంతాన్ని ఆ ప్రజల రాజ్యంగా చెప్పి, వలస వచ్చిన యూదులను ఆ రాజ్యంలో నివసించే వారిగా నిర్ణయం ప్రకటించి ఉంటే సముచితంగా ఉండేది. పాలస్తీనా అరబ్బులు, అరబ్ లీగ్ (అరబ్ దేశాల కూటమి)లు రెండు ఐక్యరాజ్య సమితి విభజన ప్రణాళికను అంగీకరించలేదు.

# దారీ తెన్నూ లేని పరిస్థితిలో పెట్టుబడిదారీ వ్యవస్థ

ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రయాణిస్తున్న దారి మూసుకు పోయింది. నయా ఉదారవాద వ్యవస్థలో నడిచే ప్రతీ దేశంలోనూ తీవ్రంగా పెరిగిపోయిన ఆదాయాల వ్యత్యాసాలు వ్యవస్థలో మాంద్యం ఏర్పడడానికి దారితీశాయి. ధనికులతో పోల్చితే పేదలకు వచ్చే ఆదాయంలో ఖర్చు చేసే శాతం చాలా ఎక్కువగా ఉంటుంది. అందుచేత ధనిక, పేద తరగతుల ఆదాయాల మధ్య వ్యత్యాసాలు పెరిగితే అప్పుడు ఉత్పత్తి సామర్థ్యం పెరిగినంత వేగంగా వినిమయం పెరగదు. అందువలన వృద్ధి రేటు మందగిస్తుంది. దాని వలన నిరుద్యోగం మరింత పెరుగుతుంది. 2008లో అమెరికాలో రియల్ ఎస్టేట్ బుడగ పేలిపోయినప్పటి నుంచీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఈ పరిస్థితిలోనే ఇరుక్కుపోయింది. రియల్ ఎస్టేట్ బుడగ పెరుగుతున్నంత కాలమూ ఆర్థిక మాంద్యం ఏర్పడకుండా ఆపింది. ఒక్కసారి అది పేలిపోగానే ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఆర్థిక మాంద్యం ఆవరించింది.రెండవ ప్రపంచ యుద్ధం అనంతర కాలంలో ఆర్థిక మాంద్యాన్ని నివారించడానికి రెండు ప్రామాణికమైన పద్ధతులను అనుసరిస్తూ వచ్చారు. ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం మాంద్యాన్ని నివారిస్తుంది. ఆ వ్యయాన్ని భర్తీ చేయడానికి ద్రవ్యలోటుని పెంచడమో లేక సంపన్నుల మీద అదనంగా పన్నులు విధించడమో చేసేవారు. ఆర్థిక వ్యవస్థ విస్తరించాలంటే ఈ రెండు మార్గాలే ఉన్నాయి. కాని, నయా ఉదారవాదం ఈ రెండు మార్గాలలో దేనినీ అనుమతించదు. నయా ఉదారవాద శకంలో పెత్తనం చెలాయిస్తున్న అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి అటు ద్రవ్య లోటునూ పెంచడానికి అనుమతించదు. ఇటు ధనికుల మీద అదనపు పన్నులు విధించడానికీ ఒప్పుకోదు. అందుచేత ఈరోజు పెట్టుబడిదారీ వ్యవస్థ ముందున్న దారి మూసుకుపోయిందంటే అది నయా ఉదారవాదం వలన ఈ వ్యవస్థలో ఏర్పడిన మాంద్యం వల్లనే. అందువల్లే నిరుద్యోగం పెద్ద ఎత్తున పెరిగిపోయింది. ఆ నిరుద్యోగాన్ని నివారించడం ఈ నయా ఉదారవాద చట్రం పరిధి లోపల సాధ్యపడదు. పోనీ, ఈ నయా ఉదారవాద చట్రాన్ని వదిలిపెట్టి పెట్టుబడిదారీ వ్యవస్థలోనే మరొక కొత్త దారి వెతుక్కుందామా అంటే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యం కొనసాగుతూ వున్నంత కాలం అది కూడా సాధ్యం కాదు. ప్రపంచ వ్యాప్తంగా దేశాల ఎల్లలను దాటి స్వేచ్ఛగా పెట్టుబడి సంచరించడానికి ఎటువంటి ఆంక్షలను పెట్టినా, అందుకు అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఒప్పుకోదు.ఇలా పెట్టుబడిదారీ వ్యవస్థ ముందు దారి మూసుకుపోయిన పరిస్థితిని చారిత్రిక నేపథ్యంలో చూడాలి. 19వ శతాబ్దంలో యూరప్ ఖండంలో పెట్టుబడిదారీ వ్యవస్థ చాలా కాలం పాటు ఊపుగా ముందుకు పోయింది. దాదాపు మొదటి ప్రపంచ యుద్ధం జరిగేదాకా ఈ ఊపు కొనసాగింది. ఐతే ఈ వృద్ధి తక్కిన ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుండి, ముఖ్యంగా తమ ఆధీనంలో ఉన్న వలస దేశాల నుండి, వనరులను, ముడిసరుకులను ఎక్కువ భాగం ఉచితంగా దోచుకోవడం మీద ఆధారపడి నడిచింది. ఇంకా పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రవేశించని పూర్వ సమాజాలలోకి చొరబడి అక్కడి మార్కెట్లను కొల్లగొట్టే క్రమంలో పారిశ్రామిక పెట్టుబడి తొలుత బ్రిటన్ నుండి తక్కిన యూరప్ ఖండానికి, ఆ తర్వాత అక్కడి నుండి యూరోపియన్లు ఎక్కువగా వలసలు పోయి ఆక్రమించుకున్న కెనడా, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా దేశాలకు పెట్టుబడిదారీ వ్యవస్థను విస్తరింపజేసింది. ఇలా దాదాపు ఒక శతాబ్దం పాటు కొనసాగిన పెట్టుబడిదారీ వృద్ధి తమ వలస దేశాలు నుండి, అర్ధ వలస దేశాల నుండి ముడి సరుకుల ఎగుమతులను ఊడ్చిపెట్టుకు పోవడంతో, భారతదేశం, చైనా వంటి దేశాల మార్కెట్లు కుదించుకు పోవడంతో నిలిచిపోయింది. ఇలా బైటనుండి ముడి సరుకులను కొల్లగొట్టుకు రావడం, వెనుకబడిన దేశాల మార్కెట్లను ఆక్రమించుకోవడం మీద ఆధారపడి కొనసాగిన పెట్టుబడిదారీ అభివృద్ధి ఆ రెండు రకాల ప్రేరణలూ అంతరించిపోవడంతో మాంద్యంలో పడింది. రెండు ప్రపంచ యుద్ధాల నడిమి కాలంలో చాలా కాలంపాటు కొనసాగిన మహామాంద్యం దీనినే వ్యక్తం చేస్తుంది.రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత కాలంలో పెట్టుబడిదారీ వ్యవస్థకు కొత్త ప్రేరణ లభించింది. అదే ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం. దీనిమీద ఆధారపడి చాలా కాలం పాటు పెట్టుబడిదారీ వృద్ధి కొనసాగింది. దీనినే పెట్టుబడిదారీ దశ "స్వర్ణయుగం" అని అభివర్ణిస్తారు. దాదాపు 1945 నుండి 1980 దశకం దాకా కొనసాగిన ఈ వృద్ధి ఆ తర్వాత, నయా ఉదారవాద విధానాల ప్రవేశంతో ఇబ్బందుల్లో పడింది. ఈ నయా ఉదారవాద విధానాలు ఆర్థిక వ్యవస్థల్లో ప్రభుత్వ ప్రత్యక్ష జోక్యాన్ని అంగీకరించవు. అందుచేత ప్రభుత్వ వ్యయం, ఆర్థిక వ్యవస్థ మీద ప్రభుత్వ నియంత్రణ పరిమితులకు లోనవుతాయి. దాని ఫలితంగా ప్రస్తుతం పెట్టుబడిదారీ వ్యవస్థ చవిచూస్తున్న సంకట స్థితి ఏర్పడింది. ఇప్పుడు నెలకొన్న మాంద్యం 1930ల నాటి మహా మాంద్యం అంత లోతైనది, గాఢమైనది కాదు గాని దానితో పోల్చగల పరిస్థితే ఇప్పుడు ఉంది. ఈ చిక్కు పరిస్థితి నుండి బైటపడే దారి ఇంకా ఎక్కడా కానరావడం లేదు. ఇక్కడ లెనిన్ చెప్పినది మనం దృష్టిలో ఉంచుకోవాలి. "పెట్టుబడిదారీ వ్యవస్థకు అసాధ్యం అన్నది ఏదీ ఉండదు" అని ఆయన చెప్పారు. అదే సమయంలో ప్రస్తుతం పెట్టుబడిదారీ వ్యవస్థ చవిచూస్తున్న సంకట స్థితిని కూడా మనం తక్కువగా చూడకూడదు.ప్రస్తుత పరిస్థితి రెండు రకాలుగా వ్యక్తం ఔతోంది. మొదటిది: ప్రపంచవ్యాప్తంగా నయా ఫాసిజం ముందుకొస్తోంది. ఫాసిజం అనేది రెండు పునాదుల మీద ఆధారపడి పెరుగుతుంది. అత్యంత తీవ్రమైన నిర్బంధం ఒకటైతే, నిస్సహాయులుగా ఉండే ఏదో ఒక మైనారిటీ తరగతి ప్రజల పట్ల-అది మైనారిటీ మతానికి చెందినవారు కాని, మైనారిటీ తెగలకు చెందినవారు కాని-తీవ్ర ద్వేషాన్ని తక్కినవారిలో కలిగించడం రెండవది. ఇలా ద్వేషాన్ని నూరిపోయడం కోసం ఫాసిజం ఆ సమాజంలో అదివరకటి నుంచీ కొనసాగుతున్న హెచ్చుతగ్గులను ఉపయోగించుకుంటుంది. ఆ క్రమంలో తాను గత కాలపు వారసత్వాన్ని పరిరక్షించడానికి పాటుపడుతున్నానన్న అభిప్రాయాన్ని ప్రజల్లో కలగజేస్తుంది. కాని వాస్తవం అందుకు పూర్తి భిన్నంగా ఉంది. ఫాసిజం అనేది పెట్టుబడిదారీ వ్యవస్థలో చాలా కాలం తర్వాత మొలకెత్తిన పెడధోరణి. అదేమీ ప్రాచీన కాలపు వారసత్వాన్ని ప్రతిబింబించదు. మెజారిటీ ప్రజల్లో మైనారిటీ ప్రజల పట్ల అది కలిగించే విద్వేష భావన అప్రయత్నంగా ఆ ప్రజల్లోనుండి తలెత్తినది కానే కాదు. గుత్త పెట్టుబడిదారుల సహాయంతో, వారి ప్రయోజనాలను నెరవేర్చడం కోసం పనిగట్టుకుని, కావాలనే ఈ విద్వేషాగ్నిని ఫాసిజం రాజేస్తుంది. ఇందుకు బదా పెట్టుబడిదారీ వర్గం ఆర్థిక సహాయాన్ని, తన ఆధీనంలో నడిచే మీడియా సంస్థల ద్వారా ప్రచారాన్ని అందిస్తుంది. ఆ తోడ్పాటుతో నయా ఫాసిస్టు గ్రూపులు సమాజ జీవితంలో కేంద్ర స్థానాన్ని చేరుకుంటాయి. విద్వేషాన్ని విరజిమ్ముతాయి. ఈ సంక్షోభ కాలంలో గుత్త పెట్టుబడిదారుల ఆధిపత్యానికి ఎదురయ్యే ఎటువంటి సవాళ్లనైనా తట్టుకోడానికి వీలుగా సమాజంలో ప్రజాభిప్రాయాన్ని దారి మళ్ళిస్తాయి. అణచివేయబడుతున్న తరగతులను నిలువునా చీల్చి, ఆ తరగతులు గుత్త పెట్టుబడి పెత్తనాన్ని సవాలు చేయలేని స్థితిలో పడిపోయేలా చేయడమే నయా ఫాసిజం లక్ష్యం. ఈ సంక్షోభ కాలంలో తారాస్థాయికి చేరిన నిరుద్యోగం ఈ నయా ఫాసిస్టులకు కావలసిన "మూకలను" పోగేయడానికి ఉపయోగపడుతుంది.

అందుకు కావలసిన నిధులను గుత్త పెట్టుబడిదారీ వర్గం ఎటూ సమకూర్చుస్తుంది.1930 దశకంలో మహా మాంద్యం ప్రభావంతో పెట్టుబడిదారీ ప్రపంచం విలవిలలాడుతున్న సమయంలో జరిగింది ఇదే. మళ్లీ ఇప్పుడు కూడా జరుగుతున్నది ఇదే. అప్పటికీ, ఇప్పటికీ తేడా ఏమంటే, ప్రస్తుత కాలంలోని పెట్టుబడిదారీ వ్యవస్థను సంకట స్థితి నుండి బైటపడవేయగల శక్తి ఇప్పటి ఫాసిస్టు శక్తులకు లేదు. అందుకే వాటిని 'నయా' ఫాసిస్టు శక్తులు అంటున్నాం. మహా మాంద్యం కాలంలో అప్పటి ఫాసిస్టు శక్తులు అధికారంలోకి వచ్చిన దేశాల్లో ప్రభుత్వ వ్యయాన్ని విపరీతంగా పెంచివేసి ద్రవ్యలోటును అందుకోసం బాగా పెంచాయి. ఆ ధనంతో సైనిక వ్యయాన్ని బాగా పెంచాయి. అప్పుడు కూడా ఆ యా దేశాల్లోని ద్రవ్య పెట్టుబడి బడ్జెట్ లోని ద్రవ్యలోటును పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. ఐనప్పటికీ, అప్పటి ఫాసిస్టు ప్రభుత్వాలు తమ దేశాలలోని ద్రవ్య పెట్టుబడి వ్యతిరేకతను పక్కకు నెట్టివేసి తమ సైనిక వ్యయాన్ని పెంచుకున్నాయి. అప్పటి ద్రవ్య పెట్టుబడి ప్రధానంగా ఆ యా దేశాల స్థాయిలోనే ఉండడం వల్ల దాని వ్యతిరేకతను ఆ ప్రభుత్వాలు అధిగమించగలిగాయి. కాని వర్తమాన కాలంలో ద్రవ్య పెట్టుబడిని తన వైఖరిని మార్చుకునేలా, ద్రవ్య లోటు పెంపు పట్ల వ్యతిరేకతను వదులుకునేలా చేయగల సత్తా నయా ఫాసిజానికి లేదు. ఎందుకంటే ఇప్పుడు అది అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి అయింది. ఆ విధంగా అది అంతర్జాతీయ స్థాయికి బలపడింది గనుకనే అది సామ్రాజ్యవాద దేశాల నడుమ తలెత్తే వైరాలను సైతం అదుపు చేయగలుగుతోంది.వర్తమాన కాలంలో నయా ఫాసిజం యుద్ధాలలోకి దిగకపోయే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయన్నది వాస్తవం. అందుచేత అది తన అధికారాన్ని నిలబెట్టుకోడానికి మామూలుగా జరిగే ఎన్నికల ప్రక్రియ మీదనే ఆధారపడాలి. ఆ క్రమంలో ఒక్కొసారి ఓటమి చవి చూసి అధికారాన్ని కోల్పోవచ్చు కూడా (స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఎన్నికలు జరిగే పరిస్థితులలో). ఐతే, నయా ఫాసిస్టు శక్తులు ఎన్నికలలో అధికారాన్ని కోల్పోయి ఆ స్థానంలో ఫాసిస్టు-వ్యతిరేక శక్తులు అధికారంలోకి వస్తే, నయా ఉదారవాద సంక్షోభాన్ని అధిగమించడానికి అవి నయా ఉదారవాద వ్యవస్థ నుండి బైటకు రావలసి వుంటుంది (సంక్షోభాన్ని అధిగమించాలంటే ఇది తప్పనిసరి). అలా కాకుండా ఫాసిస్టు-వ్యతిరేక శక్తులు కూడా నయా ఉదారవాద చట్రం పరిధిలోనే పాలన కొనసాగిస్తే అప్పుడు నయా ఫాసిస్టులు మళ్ళీ అధికారంలోకి వస్తారు. అమెరికాలో ట్రంప్ ఆ విధంగానే మళ్లీ అధికారంలోకి వచ్చాడు.నయా ఉదారవాద పెట్టుబడిదారీ వ్యవస్థ ముందున్న దారి మూసుకుపోయిందన్న దానికి మొదటి సూచిక నయా ఫాసిజం బలపడడం అయితే, రెండో సూచిక ట్రంప్ ప్రభుత్వం భారీ స్థాయిలో సుంకాలను విధించడం. నయా ఉదారవాద విధానానికి కీలకమైనది దేశాల ఎల్లలను దాటి పెట్టుబడులు స్వేచ్ఛగా సంచరించగలగడం. ఇప్పుడు కూడా అందుకు ఎటువంటి ఆటంకాలూ ఎదురవడంలేదు. కాని ట్రంప్ ఏకపక్షంగా సుంకాలను భారీగా విధించడం అనేది ఒకమేరకు నయా ఉదారవాద సూత్రాల నుండి వెనక్కి పోవడమే ఔతుంది. స్వేచ్ఛా వ్యాపారం, స్వేచ్ఛగా పెట్టుబడుల ప్రవాహం కొనసాగితే అభివృద్ధి జరుగుతుందని నయా ఉదారవాదం ప్రచారం చేసింది కాని అమెరికాలో ఉపాధి అవకాశాలు ఏమాత్రమూ మెరుగుపడలేదు. ఇప్పుడు ట్రంప్ సుంకాలను పెంచుతున్నది అమెరికాలో ఉపాధి అవకాశాలను పెంచుకోవడం కోసమే. ఐతే సుంకాలను ఇలా భారీగా పెంచినందువలన ఇప్పుడు అమెరికాలో ఉన్న నిరుద్యోగం వాస్తవంగా తక్కిన దేశాలకు ఎగుమతి అవుతుంది. తక్కిన దేశాలను దెబ్బ తీసి అమెరికా తన దేశంలో ఉపాధి అవకాశాలను పెంచుకోడానికి ప్రయత్నిస్తోంది. తక్కిన దేశాలను దెబ్బ తీసి తన ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుచుకోవాలనే ప్రయత్నాలు 1930 దశకంలోని మహా మాంద్యం కాలంలో కూడా జరిగాయి. అప్పుడు ఇతర దేశాలతో పోటీపడి కరెన్సీ మారకపు విలువను తగ్గించుకుని దాని ద్వారా ఎక్కువ మార్కెట్ వాటాను చేజిక్కించుకోవాలని ప్రయత్నించారు. కాని ఆ ప్రయత్నం సఫలం కాలేకపోయింది.అది అమెరికా కాబట్టి ఏకపక్షంగా నయా ఉదారవాద వ్యవస్థ చట్రం నుండి ఇలా పాక్షికంగా వెనక్కి తగ్గి సుంకాలను పెంచడం జరిగింది. అదే వేరే ఏ ఇతర దేశమైనా ఇదే పని చేసి వుంటే అది ఈ పాటికి "మదుపుదారుల విశ్వాసాన్ని" కోల్పోయి వుండేది. అంటే ఆ దేశం నుండి పెట్టుబడులు బైటకు నిష్క్రమించి వుండేవి. అదే జరిగితే అప్పుడు ఆ దేశపు కరెన్సీ విలువ అమాంతం కుప్పకూలి వుండేది. అమెరికన్ డాలర్‌కు ఇప్పటికీ ఎంత శక్తి ఉందంటే, అది నయా ఉదారవాద చట్రం నుండి పాక్షికంగా వెనక్కి పోయినా, ఆ డాలరు విలువ యూరోతో పోల్చితే ఒక సంవత్సరం కాలంలో కేవలం 4.57 శాతం మాత్రమే తగ్గింది. ట్రంప్ ప్రభుత్వం ఆశించినంత మేరకు అమెరికాలో ఉపాధి అవకాశాలు పెరగకపోవచ్చు. తక్కిన దేశాలు ఎటువంటి ప్రతీకార చర్యలూ చేపట్టకపోయినా, దిగుమతి సుంకాలను భారీగా పెంచినందువలన అలా దిగుమతయ్యే సరుకుల ధరలు పెరిగి అమెరికాలో ద్రవ్యోల్బణం పెరుగుతుంది. ఆ మేరకు అధిక సుంకాల ద్వారా అమెరికాకు కలిగే రక్షణకు పరిమితి ఏర్పడుతుంది. కాని ఆ అమెరికా విధించిన అధిక సుంకాలు తక్కిన ప్రపంచంలో సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేయడం ఖాయం (ఈ అధిక సుంకం తాకిడిని తట్టుకోడానికి తక్కిన దేశాలు తమ ఆర్థిక వ్యూహాలలో ఏవైనా మార్పులు చేయగలిగితే తప్ప. అలా చేయగలిగే అవకాశాలు కూడా తక్కువే).పెట్టుబడిదారీ విధానం ఎప్పుడూ తాను స్వేచ్ఛకు, ప్రజాస్వామ్యానికి ప్రతినిధిని అని చెప్పుకుంటుంది. అటువంటి వ్యవస్థలో నయా ఫాసిస్టు శక్తులు అధికారంలోకి రావడం అంటే అది ఆ పెట్టుబడిదారీ సంక్షోభం తీవ్రతను సూచిస్తుంది. అదే విధంగా అమెరికా తక్కిన దేశాల మీద సుంకాల యుద్ధాన్ని చేపట్టడం కూడా. మూడవ ప్రపంచ దేశాలను ఏదో ఒక విధంగా పీల్చడం అమెరికాకు మామూలే అయినప్పటికీ, తన సహచర సామ్రాజ్యవాద దేశాల మీద సైతం ఇప్పుడు అమెరికా సుంకాల యుద్ధాన్ని సాగిస్తున్నదంటే అది ఎంత దిక్కు తోచని స్థితిలో పడిపోయిందో స్పష్టం అవుతోంది. ఈ రెండు తీవ్ర ధోరణులూ (నయా ఫాసిజం, ట్రంప్ సుంకాల యుద్ధం) పెట్టుబడిదారీ వ్యవస్థ ఎంత తీవ్ర సందిగ్ధ స్థితిలో పడి కొట్టుకుంటున్నదో తెలియజేస్తున్నాయి.

# ఏకపక్ష తొలగింపులు!

బీహార్‌లో వివాదాస్పదమైన ఓటరు జాబితా ప్రత్యేక సవరణ(సర్)ను పూర్తి చేసిన ఎన్నికల సంఘం 47 లక్షల మందిని తొలగించి తుది ఓటరు జాబితాను ప్రకటించడం దారుణం. ఆరు శాతం ఓటర్లను తొలగించడం అసాధారణమే! అది కూడా సర్‌ను వ్యతిరేకించిన ఇండియా బ్లాక్ పార్టీల నాయకత్వంలో ప్రజా నిరసనలు, సుప్రీంకోర్టులో కేసు నడిచి ఎన్నికల సంఘానికి ధర్మాసనం కొన్నిసార్లు మొట్టికాయలు వేసిన తరువాత కూడా ఈ స్థాయిలో తొలగింపులంటే ప్రజాగ్రహం, కోర్టు చీవాట్లు లెక్కలోకి ఇసి ఇంకెన్ని లక్షల మంది ఓటర్లను తొలగించేదో కదా! సర్ ప్రక్రియకు ముందు బీహార్‌లో 7.89 కోట్ల మంది ఓటర్లు ఉంటే, అందులో 65.63 లక్షల మంది ఓటర్లను తొలగించి 7.24 కోట్లతో ముసాయిదా ప్రకటించింది. వీరిలో మరణించిన, నకిలీ పత్రాలు సమర్పించిన వారిని, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్ల చిరునామాలను సవీకరించినట్టు ఇసి తెలిపింది. సర్ ప్రక్రియలో కొత్త ఓటర్ల పేర్లను కూడా జాబితాలో చేర్చినట్టు పేర్కొంది. కానీ ఈ వాదన సత్యదూరం. ఎందుకంటే ముసాయిదా కన్నా 17.87 లక్షల మంది ఓటర్లు పెరిగినా వీరిలో 16.56 లక్షలకు పైగా యువత కొత్తగా ఓటర్ రిజిస్ట్రేషన్ కోసం ఫారం-6ను సమర్పించినవారే. పెరిగినదాంట్లో 93 శాతం మంది యువ ఓటర్లు ఉన్నారు. కనుక కొత్త ఓటర్లను తొలగించిన 65.63 లక్షల ఓటర్లలో సవీకరించినా లేక సుప్రీం చెప్పాక అంగీకరించిన ఆధారాలతో చేర్చినవి అనుకున్నా అవి కేవలం ఒక లక్షకు అటు ఇటు మాత్రమే వుంటాయి. ఇదీ ఇసి నిర్వాకం.సర్ పేరిట ప్రజల హక్కులను హరించొద్దని, ఓటర్ల జాబితాను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా సవీకరించాలని ఇసిని కోరుతూ కేరళ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానించడం స్వాగతించదగినది. ముఖ్యమంత్రి పినరయి విజయన్ సోమవారం ప్రవేశపెట్టిన తీర్మానానికి పాలక ఎల్‌డిఎఫ్, ప్రతిపక్ష యుడిఎఫ్ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం హర్షణీయం. సర్ చేపడుతున్న సమయం, 2002 జాబితాను ఆధారంగా వినియోగించాలనే నిర్ణయం, ఓటర్ల కోసం నిర్దేశించిన అర్హత షరతులపై అసెంబ్లీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. మైనారిటీ కమ్యూనిటీలు, మహిళలు, పేద కుటుంబాలు, ఎస్‌సి, ఎస్‌టి తెగలు, ఎన్‌ఆర్‌ఐ కేరళీయ ఓటర్ల హక్కును సర్ నిరాకరించవచ్చునని తీర్మానంలో పేర్కొంది. కేరళలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయని, 2026లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, ఈ సమయంలో సర్ చేపట్టాలనే ఇసి ఎత్తుగడ దురుద్దేశంతో కూడుకున్నదన్న విమర్శ సహేతుకమే! ఇసి నిర్ణయం జాతీయ పౌర రిజిస్టర్ (ఎన్‌ఆర్‌సి)ను అమలు చేయడానికి పరోక్ష మార్గమంటూ తీర్మానం ఆందోళన వ్యక్తం చేయడం సబబైనది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించవున్న నేపథ్యంలో.. సర్ వాయిదా వేయాలని సర్‌ను వాయిదా వేయాలన్న డిమాండ్ శత శాతం సమర్థనీయం. సర్ రాజ్యాంగ చెల్లుబాటు సుప్రీంకోర్టు పరిశీలనలో ఉన్నప్పటికీ.. ఎన్నికలు సమీపిస్తున్న కేరళ, తమిళనాడు, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల్లో దాన్ని అమలు చేయదలచుకున్న ఇసి చూపుతున్న అత్యుత్సాహం అమాయకపు చర్యగా అనుకోలేం. పౌరసత్వ సవరణ చట్టాన్ని పునరుద్ధరించవచ్చునన్న ఆందోళన ఉంది. వినియోగించడం, పౌరసత్వాన్ని మత ఆధారితంగా చేయడానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న పెద్ద సవాలుగా భావించవలసి వుంటుంది. 1987 తర్వాత జన్మించిన వ్యక్తుల వారి తల్లిదండ్రుల్లో ఎవరికైనా పౌరసత్వానికి సంబంధించిన ఆధారాలను సమర్పించాలనే షరతు వయోజన ఓటు హక్కును విస్మరిస్తుంది. 2003 తర్వాత జన్మించిన వ్యక్తులు ఇద్దరు తల్లిదండ్రుల పౌరసత్వ ఆధారాలను సమర్పించాలి. సుప్రీంకోర్టు గట్టిగా ఆదేశించిన తరువాత మాత్రమే ఆధార్ కార్డును ప్రాతిపదికగా అంగీకరించిందంటే ఓటర్లను జాబితాలకు దూరం చేయడానికి ఇసి ఎంతలా యత్నిస్తుందో విదితమవుతోంది. రికార్డులను రూపొందించలేకపోయారనే సాకుతో ఓటర్ల జాబితా నుండి వ్యక్తులను మినహాయించడం రాజ్యాంగం హామీ ఇచ్చిన వయోజన ఓటు హక్కును తిరస్కరించడమే. అక్టోబర్ 7వ తేదీ నుండి జరగనున్న సుప్రీంకోర్టులో తుది వాదనల అనంతరం సర్ చట్టబద్ధత విషయం తేలనుంది. ప్రస్తుతం సాగుతున్న ఎన్నికల కమిషన్ బీహార్ సందర్శన తర్వాత ఏ క్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్ ప్రకటించవచ్చని వార్తలొస్తున్నాయి.

# భారీగా పెరిగి భారత్ బొగ్గు ఎగుమతులు!
## ఏ దేశానికి అమ్ముతుంది? ఎంత ఆదాయ వస్తుందంటే..?



2024-25లో భారతదేశ బొగ్గు ఎగుమతులు 23.4 శాతం పెరిగి రికార్డు స్థాయికి చేరుకున్నాయి. ఇది రూ.1,828.2 కోట్ల ఆదాయాన్ని సృష్టిస్తూ దేశ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుంది. నేపాల్, బంగ్లాదేశ్ వంటి పొరుగు దేశాలకు ఎగుమతులు పెరుగుతున్నాయి. ఇంధన స్వయం సమృద్ధిని లక్ష్యంగా చేసుకుని, దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహిస్తూ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం భారత ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.భారతదేశ బొగ్గు ఎగుమతులు గణనీయంగా పెరిగాయి. ప్రభుత్వ డేటా ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఎగుమతులు 23.4 శాతం పెరిగి 1.908 మిలియన్ టన్నులకు (%మీ%) చేరుకుంటాయని అంచనా. ఇది 2023-24లో 1.546 %మీ%గా ఉంది. ఈ గణాంకాలు తాత్కాలికమే కానీ భారత్ ఇప్పుడు ప్రపంచ బొగ్గు మార్కెట్‌లో తన పట్టును బలోపేతం చేసుకునే దిశగా పయనిస్తోందని ఈ లెక్కలు స్పష్టంగా చెబుతున్నాయి. భారీ ఆదాయంవిలువ^రంగా 2024-25లో బొగ్గు ఎగుమతులు రూ.1,828.2 కోట్లు కాగా, గత సంవత్సరం రూ.1,643.4 కోట్లుగా ఉన్నాయి. భారత్ బొగ్గు ఎగుమతుల ద్వారా గణనీయమైన ఆదాయం పొందుతుందని లెక్కలే స్పష్టం చేస్తున్నాయి.

నేపాల్, బంగ్లాదేశ్, భూటాన్ వంటి పొరుగు దేశాలకు మన దేశం బొగ్గును ఎగుమతి చేస్తుంది. ఒక అధ్యయనం ప్రకారం భారతదేశం దాని పొరుగు దేశాలకు సుమారు 15 మిలియన్ టన్నుల బొగ్గును ఎగుమతి చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. బొగ్గు ఎగుమతులను ప్రోత్సహించడం, దేశీయ ఉత్పత్తిని పెంచడం, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం ద్వారా దేశాన్ని ఇంధన స్వయం సమృద్ధిగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. నివేదికల ప్రకారం.. భారతదేశం బంగ్లాదేశ్‌కు 8 మిలియన్ టన్నుల బొగ్గును, మయన్మార్‌కు 3 మిలియన్ టన్నులను, నేపాల్‌కు 2 మిలియన్ టన్నులను, ఇతర దేశాలకు 2 మిలియన్ టన్నుల బొగ్గును ఎగుమతి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. భారతదేశం తన దేశీయ అవసరాలను తీర్చడానికి బొగ్గును కూడా తవ్వుతుంది.

ఎగుమతులు ఆర్థికాభివృద్ధికి సహాయపడతాయి

బొగ్గు ఉత్పత్తి, ఎగుమతులు పెరగడం వల్ల ప్రభుత్వ ఆదాయం పెరగడమే కాకుండా కొత్త ఉపాధి అవకాశాలు కూడా ఏర్పడతాయి. అంతేకాకుండా ఇది భారతదేశ ఆర్థిక వృద్ధికి గణనీయంగా దోహదపడుతుంది. బొగ్గు దిగుమతులను తగ్గించడం, ఎగుమతులను పెంచడం భారతదేశ ఇంధన భద్రతకు కీలకమైన అడుగు. దేశీయ బొగ్గుపై ఆధారపడటాన్ని పెంచడం ద్వారా, ప్రపంచ మార్కెట్‌లో ధరల హెచ్చుతగ్గుల ప్రభావం నుండి దేశం తనను తాను రక్షించుకోగలదు.

# వ్యాపారం

## మీ అకౌంట్లో రూ.2000 పడ్డాయా? లేదంటే..
## ఎందుకు పడలేదో ఇలా చెక్ చేసి తెలుసుకోండి!



ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 21వ విడత స్థితిని ఆన్‌లైన్‌లో తనిఖీ చేయండి. అధికారిక వెబ్‌సైట్‌లో మీ లబ్ధిదారుడి స్థితిని పరిశీలించండి. 'ఆమోదం' అయితే త్వరలో డబ్బు జమ అవుతుంది. 'పెండింగ్' లేదా 'తిరస్కరణ' అయితే, బ్యాంకు, ఆధార్ వివరాలను సరిచూసుకోండి లేదా వ్యవసాయ శాఖను సంప్రదించండి.%ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన 21వ విడత తదుపరి విడత వచ్చే అవకాశం ఉంది. ఈ విషయంలో ఈ పథకం లబ్ధిదారులు తదుపరి విడతకు అర్హులో కాదో తెలుసుకోవాలనుకుంటున్నారు. దీన్ని తనిఖీ చేయడానికి ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలి. దీని తర్వాత లబ్ధిదారుడి స్థితి ఎంపికపై క్లిక్ చేయాలి. దాని తర్వాత రిజిస్ట్రేషన్ నంబర్ లేదా మొబైల్ నంబర్‌ను నమోదు చేయాలి. ఈ దశను అనుసరించి వివరాలను నమోదు చేసి ఆపై గెట్ డేటా ఎంపికపై క్లిక్ చేయాలి.మీ పేరు పక్కన "అప్రూవల్" అని మీరు చూడగలిగితే, వాయిదా త్వరలో మీ ఖాతాకు జమ అవుతుందని అర్థం. అయితే, "పెండింగ్" లేదా "రిజక్టెడ్" కనిపిస్తే, వాయిదా ఏదో కారణం చేత నిలిపివేయబడిందని అర్థం. అటువంటి సందర్భంలో మీరు దాని వెనుక ఉన్న కారణాన్ని కనుగొని అవసరమైన దశలను పూర్తి చేయాలి. కిసాన్ యోజన 21వ విడత మీ ఖాతాకు జమ కాకపోతే, మీరు ముందుగా వెబ్‌సైట్‌లో మీ బ్యాంక్ ఖాతా, ఆధార్ నంబర్‌ను తనిఖీ చేయాలి. ఆధార్ నంబర్ లేదా బ్యాంక్ వివరాలలో లోపాల కారణంగా చెల్లింపులు బ్లాక్ చేయబడిన అనేక సందర్భాలు ఉన్నాయి. సమీపంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం లేదా % కేంద్రంలో ఫిర్యాదు చేసే అవకాశం కూడా ఉంది.వ్యవసాయ శాఖ కార్యాలయం లేదా కేంద్రంలోని అధికారులు మీ వివరాలను నవీకరిస్తారు. ప్రత్యామ్నాయంగా, లబ్ధిదారులు తమ వాయిదా స్థితి గురించి పూర్తి సమాచారాన్ని పొందడానికి ప్రధాన మంత్రి కిసాన్ హెల్ప్‌లైన్ నంబర్ 155261 లేదా 1800115526 కు కూడా కాల్ చేయవచ్చు. దేశ జనాభాలో 50 శాతానికి పైగా వ్యవసాయం లేదా దానికి సంబంధించిన కార్యకలాపాలపై ఆధారపడి ఉన్నారని గమనించాలి. చాలా మంది రైతులు తమ ఇంటి ఖర్చులను సౌకర్యవంతంగా భరించడానికి వ్యవసాయం ద్వారా తగినంత సంపాదించలేకపోతున్నందున, వ్యవసాయ కార్యకలాపాలలో రైతులకు సహాయం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజనను ప్రారంభించింది.

# : టీమిండియాకు గౌతమ్ గంభీర్ గ్రాండ్ ట్రీట్.. ఢిల్లీలో విందు భోజనం.. ఆటగాళ్లకు స్పెషల్ పార్టీ ఎందుకంటే ?







భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం వెస్టిండీస్‌తో రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో ఆడుతోంది. అహ్మదాబాద్‌లో జరిగిన మొదటి టెస్ట్‌లో భారత్ అద్భుత విజయం సాధించిన తర్వాత, రెండో టెస్ట్ మ్యాచ్ కోసం టీమిండియా ఢిల్లీకి చేరుకుంది. ఈ నేపథ్యంలో ఢిల్లీకి చెందిన, భారత జట్టు చీఫ్ కోచ్గా ఉన్న గౌతమ్ గంభీర్, టీమ్‌లోని ఆటగాళ్లందరికీ తన ఇంట్లో స్పెషల్ డిన్నర్ పార్టీ ఇవ్వాలని నిర్ణయించుకున్నారు.భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం వెస్టిండీస్‌తో రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో ఆడుతోంది. అహ్మదాబాద్‌లో జరిగిన మొదటి టెస్ట్‌లో భారత్ అద్భుత విజయం సాధించిన తర్వాత, రెండో టెస్ట్ మ్యాచ్ కోసం టీమిండియా ఢిల్లీకి చేరుకుంది. ఈ నేపథ్యంలో ఢిల్లీకి చెందిన, భారత జట్టు చీఫ్ కోచ్గా ఉన్న గౌతమ్ గంభీర్, టీమ్‌లోని ఆటగాళ్లందరికీ తన ఇంట్లో స్పెషల్ డిన్నర్ పార్టీ ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. అక్టోబర్ 10న రెండో టెస్ట్ ప్రారంభం కానున్న నేపథ్యంలో బుధవారం ఈ విందు భోజనం ఏర్పాటు చేయనున్నారు.

ఇది ఎలాంటి అధికారిక కార్యక్రమం కాకుండా ఆటగాళ్ల మధ్య సరదాగా గడపడానికి ఏర్పాటు చేసిన అనధికారిక పార్టీ. గంభీర్ ఢిల్లీలోని తన లగ్జరీ ఇంట్లో, గార్డెన్ ఏరియాలో ఈ విందు భోజనాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అయితే, ఈ విందు మొత్తం వాతావరణంపై ఆధారపడి ఉంటుంది. ఒకవేళ ఢిల్లీలో వర్షం పడితే, ఈ పార్టీని రద్దు అయ్యే అవకాశం ఉంది. గంభీర్ తన స్వస్థలమైన ఢిల్లీలో టీమిండియాకు ట్రీట్ ఇవ్వడం ఆటగాళ్ల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు.

వెస్టిండీస్‌తో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగింది. ఈ మ్యాచ్‌లో టీమ్ ఇండియా అద్భుతంగా ఆడి, ఇన్నింగ్స్, 140 పరుగుల తేడాతో వెస్టిండీస్‌ను ఓడించింది. టాస్ గెలిచిన వెస్టిండీస్ మొదట బ్యాటింగ్ ఎంచుకుని కేవలం 162 పరుగులకే ఆలౌట్ కాగా, భారత్ 5 వికెట్ల నష్టానికి 448 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో కూడా వెస్టిండీస్ కేవలం 146 పరుగులకే పరిమితమై, ఘోరంగా ఓటమి పాలైంది.వెస్టిండీస్ సిరీస్ ముగిసిన వెంటనే టీమిండియా త్వరలో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. అక్కడ భారత్ వైట్-బాల్ సిరీస్‌లలో ఆడనుంది. ముందుగా అక్టోబర్ 19 నుంచి మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ప్రారంభమవుతుంది. ఆ తర్వాత, అక్టోబర్ 29 నుంచి ఐదు మ్యాచ్‌ల టీ20 అంతర్జాతీయ సిరీస్ జరగనుంది. ఇప్పటికే ఈ రెండు సిరీస్‌లకు భారత జట్లను కూడా ప్రకటించారు. ముఖ్యంగా, అక్టోబర్ 31న మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ లో జరగబోయే భారత్-ఆస్ట్రేలియా టీ20 మ్యాచ్‌కు సంబంధించిన అన్ని టికెట్లు ఇప్పటికే పూర్తిగా అమ్ముడైపోయాయని క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది.

# క్రీడలు

## సచిన్ కుటుంబంలో వదినా మరదల్ల సందడి మామూలుగా లేదు..





సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్ , కాబోయే కోడలు సానియా చందోక్ మధ్య మంచి బంధం ఉంది. సచిన్ కూతురు, కోడలు మధ్య ఉన్న ప్రేమ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. సారా టెండూల్కర్, సానియా చందోక్ కలిసి కుక్కలతో ఆడుతూ కనిపించారు.భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ఇంట్లో అతి త్వరలో పెళ్లి బాజాలు మోగనున్నాయి. సచిన్ కొడుకు అర్జున్ టెండూల్కర్ ఇటీవల సానియా చందోక్ తో నిశ్చితార్థం చేసుకున్నారు. ఈ క్రమంలో సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్, కాబోయే కోడలు సానియా చందోక్ మధ్య చాలా మంచి అనుబంధం ఏర్పడింది. వీరిద్దరి మధ్య ఉన్న ప్రేమను, అల్లరిని తెలియజేసే ఒక వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కుక్కలతో సరదాగా ఆడుకుంటున్న ఈ వీడియోను సారా టెండూల్కర్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పంచుకున్నారు.

సారా, సానియా మధ్య బలమైన అనుబంధానికి ప్రధాన కారణం వారిద్దరికీ జంతువుల పట్ల ఉన్న ప్రేమ అని చెప్పవచ్చు. వైరల్ అవుతున్న వీడియోలో వీరిద్దరూ కుక్కలకు ప్రేమను పంచుతూ ఆనందంగా గడుపుతున్నారు. సచిన్ టెండూల్కర్ కాబోయే కోడలు అయిన సానియా చందోక్, మిస్టర్ పాస్ అనే సంస్థను స్థాపించారు. ఈ సంస్థ కుక్కలకు వైద్యం చేయడంతో పాటు, వాటిని చూసుకునే పనిని కూడా చేస్తుంది.

## నోబెల్ వెనుకున్న చరిత్ర ఏమిటి? ఆల్ఫ్రెడ్ నోబెల్‌కు అంత సంపద ఎక్కడిది? విజేతలను ఎలా ఎంపిక చేస్తారు?



ప్రపంచంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన నోబెల్ బహుమతి విజేతలను వచ్చే వారమే ప్రకటించనున్నారు. వచ్చే సోమవారం (అక్టోబరు 6) నుంచి అక్టోబరు 13 వరకు విజేతల ప్రకటన ప్రక్రియ కొనసాగనుంది. వైద్య రంగం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, సాహిత్యం, ఆర్థిక శాస్త్రం, శాంతి విభాగాల్లో అత్యుత్తమ సేవలు అందిస్తున్న వారిని, గొప్ప ఆవిష్కరణలు చేసిన సైంటిస్టులను నోబెల్ బహుమతులకు ఎంపిక చేస్తారు. వీరంతా ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, మదర్ థెరెసా లాంటి విశ్వ విఖ్యాత నోబెల్ గ్రహీతల సరసన చేరుతారు. ఇంతకీ నోబెల్ ప్రైజ్‌ల చరిత్ర ఏమిటి? ఈ బహుమతులకు అర్హులైన వారి పేర్లను ఎలా నామినేట్ చేస్తారు? విజేతలను ఎలా ఎంపిక చేస్తారు? ఈ ఏడాది ఏయే తేదీల్లో ఏయే నోబెల్ ప్రైజ్‌లను ప్రకటించనున్నారు? అనే వివరాలతో కథనమిది.నోబెల్ బహుమతులను ఆల్ఫ్రెడ్ నోబెల్ స్థాపించారు. ఆయన స్వీడన్ రాజధాని స్టాక్‌హోంలో 1833 అక్టోబరు 21న జన్మించారు. ఆల్ఫ్రెడ్ నోబెల్ ఒక రసాయన శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్త. 'డైనమైట్' అనే శక్తివంతమైన పేలుడు పదార్థాన్ని ఆవిష్కరించింది ఈయనే. ఓ ప్రత్యేక రసాయన సమ్మేళనంలో నైట్రో గ్లిజరిన్‌ను కలపడం ద్వారా డైనమైట్‌ను ఆల్ఫ్రెడ్ నోబెల్ తయారు చేశారు. డైనమైట్ సహా వివిధ ఆవిష్కరణలపై ఆయన దాదాపు 355 పేటెంట్లు తీసుకున్నారు. ఈ పేటెంట్లను పెద్దపెద్ద కంపెనీలకు విక్రయించడం ద్వారా భారీ సంపదను ఆల్ఫ్రెడ్ నోబెల్ కూడబెట్టారు. ఈ సంపదను ఓ ప్రఖ్యాత రష్యా ఆయిల్ కంపెనీ సహా ఎన్నో మైనింగ్ కంపెనీలు, నౌకాయాన కంపెనీలు, ఆయుధ తయారీ కంపెనీల్లో పెట్టుబడి పెట్టారు. నేటికీ ఈ పెట్టుబడుల నుంచి ఏటా భారీ ఆదాయం వస్తోంది. బ్రెయిన్ స్ట్రోక్‌తో 1896 డిసెంబరు 10న 63 ఏళ్ల వయసులో ఆల్ఫ్రెడ్ నోబెల్ చనిపోయారు. అయితే చనిపోవడానికి ఏడాది ముందు(1895లో) ఆయన ఒక వీలునామా రాశారు. అపారమైన తన సంపదను నిర్వహించడానికి, దాని నుంచి కొంత భాగాన్ని వెచ్చించి ఏటా నోబెల్ బహుమతులను ప్రదానం చేసేందుకు 'నోబెల్ ఫౌండేషన్'ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ వీలునామాలో ఆల్ఫ్రెడ్ నోబెల్ ప్రస్తావించారు. మానవాళి మనుగడకు, ఉన్నతికి దోహదం చేసే ఆవిష్కరణలు, సేవలు చేసే వారికి నోబెల్ బహుమతులను ఇవ్వాలని ఆయన సూచించారు.

**'నోబెల్ ఫౌండేషన్' ఆస్తుల విలువ తెలుసా?**

ఆల్ఫ్రెడ్ నోబెల్ వీలునామా ప్రాతిపదికన 1900 సంవత్సరం జూన్ 29న నోబెల్ ఫౌండేషన్ ఏర్పాటైంది. ఆల్ఫ్రెడ్ నోబెల్ చనిపోయే సమయానికి, నోబెల్ ఫౌండేషన్ పరిధిలోని ఆయన ఆస్తుల విలువ రూ.29.34 కోట్లు. 2024 సంవత్సరం వచ్చేసరికి ఆయన సంపదల విలువ బాగా పెరిగిపోయి ఏకంగా రూ.2,300 కోట్లకు చేరడం విశేషం. తొలిసారిగా 1901 సంవత్సరంలో వైద్యరంగం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, సాహిత్యం, శాంతి విభాగాల్లో నోబెల్ బహుమతులను ప్రదానం చేశారు. 1968 సంవత్సరంలో స్వీడన్ కేంద్ర బ్యాంకు సిఫారసు మేరకు ఆర్థిక శాస్త్రాన్ని కూడా ఈ బహుమతుల జాబితాలో చేర్చారు. అందుకే ఆర్థిక శాస్త్ర నిపుణులకు ప్రదానం చేసే బహుమతి సాంకేతికంగా 'నోబెల్' కాదని కొందరు అభిప్రాయపడుతుంటారు.

**నోబెల్ విజేతల ఎంపిక ప్రక్రియలో ఎన్నో రూల్స్**

వైద్య రంగం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, సాహిత్యం, ఆర్థిక శాస్త్రం, శాంతి విభాగాల్లో నోబెల్ బహుమతులకు అర్హులను ఎంపిక చేసేందుకు నిపుణులతో ప్రత్యేక కమిటీలు ఉంటాయి. ఇవి 'నోబెల్ ఫౌండేషన్' పర్యవేక్షణలో పనిచేస్తాయి. నోబెల్ విజేతలను ఎంపిక చేసే అంశంపై ఈ కమిటీలు కూలంకషంగా చర్చిస్తాయి. అర్హులలో ఎవరిని ఎంపిక చేయాలనే దానిపై ఆచితూచి నిర్ణయాన్ని తీసుకుంటాయి. నోబెల్ బహుమతి కోసం నామినేట్ అయిన వ్యక్తులు, సంస్థల పేర్లను ఈ కమిటీలు అధికారికంగా ప్రకటించవు. నామినేట్ అయిన వారి వివరాలపై నోబెల్ కమిటీల్లోని నిపుణులు రాబోయే 50 ఏళ్ల వరకు బయట మాట్లాడటాన్ని, చర్చించడాన్ని నోబెల్ ఫౌండేషన్ బ్యాన్ చేసింది. అందుకే వారు దీనిపై ఎక్కడా చర్చించరు. అయితే నోబెల్ బహుమతి కోసం నామినేషన్లను పంపుకున్న వ్యక్తులు, సంస్థలు తమ వివరాలను బహిరంగంగా ప్రకటించుకోవచ్చు. ఏ ఒక్క వ్యక్తి కూడా తనను తాను నోబెల్ బహుమతికి నామినేట్ చేసుకోలేడు. అయితే అతడు/ఆమె పేరును ఇతరులు నామినేట్ చేయవచ్చు. నోబెల్ ప్రైజ్ కమిటీలోని సభ్యులు కూడా అర్హులైన వారి పేర్లను నామినేట్ చేయొచ్చు. కానీ కమిటీ సభ్యులు ఈ సమాచారాన్ని 50 ఏళ్ల వరకు బహిర్గతపర్చకూడదు. వివిధ విభాగాలకు చెందిన నోబెల్ ప్రైజ్ కమిటీలు విభిన్న రకాలుగా విజేతలను ఎంపిక చేస్తాయి. మొత్తం మీద మానవాళికి ప్రయోజనకరంగా ఉండే సేవలు, ఆవిష్కరణలు చేసే వారికే పెద్దపీట వేస్తారు.

**శాంతి బహుమతి ప్రదానం ఓస్లోలో- మిగతావన్నీ స్టాక్‌హోంలోనే!**

గడిచిన సంవత్సరంలో ప్రపంచ శాంతి కోసం ఎనలేని కృషి చేసిన వారిని ఈ ఏడాదిలో నోబెల్ బహుమతి కోసం ఎంపిక చేస్తుంటారు. దీన్ని నార్వే రాజధాని ఓస్లోలో ప్రదానం చేస్తారు. ఆర్థిక శాస్త్రంతో పాటు సైన్సుకు సంబంధించిన అన్ని రంగాల నోబెల్ బహుమతులను ఆల్ఫ్రెడ్ నోబెల్ జన్మస్థలం స్వీడన్ రాజధాని స్టాక్‌హోంలోనే అందజేస్తారు. చాలా ఏళ్ల క్రితం జరిగిన సైన్సు ఆవిష్కరణలకు ఎంతో ఆలస్యంగా నోబెల్ బహుమతులు లభించిన దాఖలాలు ఎక్కువే ఉన్నాయి. ఏటా ఈ ప్రైజ్‌లకు పోటీ ఎక్కువగా ఉండటం వల్ల ఇలా జరుగుతుంటుంది.

**2025లో ఏ తేదీన ఏ నోబెల్ ప్రైజ్ ప్రకటన?**

సోమవారం రోజు (అక్టోబరు 6న) స్టాక్‌హోంలోని కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్ నోబెల్ వైద్యశాస్త్ర బహుమతిని ప్రకటిస్తుంది.

మంగళవారం రోజు (అక్టోబరు 7న) నోబెల్ భౌతిక శాస్త్ర బహుమతిని ప్రకటిస్తారు.

బుధవారం రోజు (అక్టోబరు 8న) నోబెల్ రసాయన శాస్త్ర బహుమతిని ప్రకటిస్తారు.

గురువారం రోజు (అక్టోబరు 9న) నోబెల్ సాహిత్య బహుమతిని ప్రకటిస్తారు.

శుక్రవారం రోజు (అక్టోబరు 10న) నోబెల్ శాంతి బహుమతిని ప్రకటిస్తారు.

అక్టోబరు 13న నోబెల్ ఆర్థిక శాస్త్ర బహుమతిని ప్రకటిస్తారు.

విజేతలకు ఈ ఏడాది డిసెంబరు 10న నోబెల్ బహుమతులను ప్రదానం చేస్తారు. ఎందుకంటే ఆ రోజునే ఆల్ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి జరుగుతుంది.

నోబెల్ విజేతలకు దాదాపు రూ.10 కోట్ల నగదు పారితోషికంతో పాటు 18 క్యారట్ల గోల్డ్ మెడల్, డిప్లొమాను ప్రదానం చేస్తారు.

ఒక నోబెల్ బహుమతికి గరిష్ఠంగా ముగ్గురు వ్యక్తులు లేదా సంస్థలను సంయుక్తంగా ఎంపిక చేసే అవకాశం కూడా ఉంటుంది.

ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతి వస్తుందా?

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విషయానికొస్తే, ఆయన నోబెల్ శాంతి బహుమతిని ఆశిస్తున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు ట్రంప్ బహిరంగంగానే వెల్లడించారు. వివిధ ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలను ఆపిన ఘనత తనకు ఉందని చెప్పుకున్నారు. 2018 నుంచి ఇప్పటి వరకు అమెరికా రాజకీయ ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థలతో పాటు పాకిస్థాన్, ఇజ్రాయెల్ లాంటి దేశాలు ట్రంప్ పేరును నోబెల్ శాంతి బహుమతి కోసం సిఫారసు చేశాయి.

# ఇజ్రాయెల్‌కు అమెరికా 21.7 బిలియన్ డాలర్ల సైనిక సాయం!

రెండేళ్ల క్రితం గాజాపై సైనిక చర్యను మొదలుపెట్టిన ఇజ్రాయెల్‌కు అగ్రరాజ్యం ఇప్పటి వరకు సైనిక సాయం కింద 21.7 బిలియన్ డాలర్లు అందజేసినట్లు ఓ నివేదిక పేర్కొంది. అమెరికా సాయం లేకుండా హమాస్‌పై ఇజ్రాయెల్ రెండేళ్ల పాటు దాడులు చేసే పరిస్థితిలో ఉండేది కాదని అభిప్రాయపడింది. అటు ఈజిప్టులో ఇజ్రాయెల్- హమాస్ మధ్య పరోక్ష చర్చలు ప్రారంభమయ్యాయి. హమాస్‌తో యుద్ధం ముగించడానికి దగ్గరగా ఉన్నామని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తెలిపారు.గాజాపై ఇజ్రాయెల్ సైనిక చర్య చేపట్టి నేటితో రెండేళ్లు పూర్తయ్యాయి. తొలుత ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపుదాడి చేసి వెయ్యి మందికిపైగా బలితీసుకుంది. ప్రతిగా నెతన్యాహు సర్కార్ హమాస్ అంతమొందించడమే లక్ష్యంగా దాడులు మొదలుపెట్టింది. ఈ క్రమంలో అమెరికా నుంచి ఇజ్రాయెల్‌కు భారీ సైనిక సాయం అందింది. మాజీ అధ్యక్షుడు జో బైడెన్, ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హయాంలో దాదాపు 21.7 బిలియన్ డాలర్ల విలువైన సైనిక సాయం ఇజ్రాయెల్‌కు అందిందట. మరింత సాయం అందించిందనుందట.

బైడెన్ హయాంలో అమెరికా, ఇజ్రాయెల్‌కు 17.9 బిలియన్ డాలర్ల విలువైన సైనిక సాయాన్ని అందించినట్లు సదరు నివేదిక పేర్కొంది. ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక 3.8 బిలియన్ డాలర్లు అందించినట్లు వెల్లడించింది. అగ్రరాజ్యం మద్దతు లేకుండా ఇజ్రాయెల్ రెండేళ్ల పాటు హమాస్‌పై దాడులు చేసి ఉండేది కాదని ఆ నివేదిక అభిప్రాయపడింది. మధ్య ఆసియాలో భద్రత, సైనిక ఆపరేషన్ల కోసం రెండేళ్లలో అమెరికా 10 బిలియన్ డాలర్లకు పైగా వ్యయం చేసిందని మరో నివేదిక పేర్కొంది. యెమెన్‌లోని హూతీ రెబల్స్, ఇరాన్‌లోని అణుస్థావరాలపై దాడుల కోసం ఆ నిధులను వెచ్చిందని తెలిపింది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ప్రణాళిక తొలి దశ అమలుపై హమాస్-ఇజ్రాయెల్ మధ్య పరోక్ష చర్చలు ఈజిప్టులో ప్రారంభమయ్యాయి. హమాస్ బృందానికి ఖలీల్ అల్ హయ్యా నేతృత్వం వహిస్తుండగా, ఇజ్రాయెల్ బృందానికి నెతన్యాహు సన్నిహితుడు రాన్ డెర్మర్ నాయకత్వం వహిస్తున్నారు. బందీల విడుదల, మొదటి దశ కాల్పుల విరమణ సహా తొలి దశలోని అనేక అంశాలపై ఇజ్రాయెల్-హమాస్ ఒక అంగీకారానికి వచ్చాయని ఈజిప్టునకు చెందిన ఓ అధికారి



తెలిపారు. అమెరికా, ఈజిప్టు, ఖతార్ మధ్యవర్తిత్వంతో ఈ చర్చలు జరుగుతున్నాయి. గాజాతో యుద్ధం ముగించడానికి దగ్గరగా ఉన్నామని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అన్నారు. అయినా హమాస్ ఇంకా నాశనం కాలేదని వ్యాఖ్యానించారు. గాజాలో ప్రారంభమైన యుద్ధం అక్కడే ముగుస్తోందన్నారు. 2023 అక్టోబరు 7న హమాస్ చేసిన దాడులతో ఇజ్రాయెల్ పనైపోయిందని అందరూ భావించారని తెలిపారు. కానీ ఊహించని విధంగా ఇంకా బలపడిందని నెతన్యాహు పేర్కొన్నారు.

# పుతిన్‌కు ప్రధాని మోదీ బర్త్‌డే విషెస్

## రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఫోన్ చేసిన ప్రధాని మోదీ



రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్‌లో మాట్లాడారు. పుతిన్‌కు 73వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ద్వైపాక్షిక అజెండా పురోగతిపై ఇరువురు నేతలు సమీక్షించారు. భారత్-రష్యా విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నట్లు పునరుద్ఘాటించారు. భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సదస్సు డిసెంబర్‌లో భారత్ వేదికగా జరగనుంది. ఈ సందర్భంగా పుతిన్‌కు స్వాగతం పలికేందుకు ఎదురు చూస్తున్నట్లు మోదీ తెలిపారు.రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్ పర్యటన ఇప్పటికే ఖరారైంది. భారత్-రష్యా శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు ఆయన ఈ డిసెంబర్ నెలలో 5- 6 తేదీల్లో ఇండియాకు రానున్నారు. అగ్రరాజ్యం అమెరికా ప్రతీకార సుంకాలతో విరుచుకుపడుతున్న తరుణంలో, పుతిన్ భారత్ పర్యటనకు రానుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. భారత్-రష్యా శిఖారాగ్ర సమావేశంలో ద్వైపాక్షిక అంశాలపై చర్చిస్తారని సమాచారం. ఈ పర్యటన ద్వారా రక్షణ ఒప్పందాలు, ఇంధన రంగంలో సహకారం, వాణిజ్య సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి. రష్యా నుంచి ఎస్- 400 క్షిపణి వ్యవస్థల సరఫరా, ఇంధన ఒప్పందాలు, ఉక్రెయిన్ సంక్షోభం వంటి అంశాలపై చర్చలు జరిగే అవకాశం ఉంది. భారత్- రష్యా వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఈ సమావేశం మరో కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

భారత ప్రధాని నరేంద్ర మోదీ, పుతిన్ గతేడాది రెండుసార్లు సమావేశమయ్యారు. జులైలో జరిగిన శిఖరాగ్ర సమావేశంలో భాగంగా మోదీ రష్యాకు వెళ్లగా, అక్టోబర్‌లో కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సులో వీరిద్దరూ మరోసారి భేటీ అయ్యారు. చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులో కూడా ఇరువురు నేతలు సమావేశమై ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్యం, రక్షణ సహకారంతో సహా పలు కీలక అంశాలపై చర్చించారు.కొద్ది రోజుల క్రితం, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని పుతిన్ ప్రశంసించారు. ప్రధాని మోదీని జ్ఞానవంతుడైన నాయకుడుగా అభివర్ణించారు. మోదీ ఎల్లప్పుడూ తన దేశం గురించే ఆలోచిస్తారని అన్నారు. సోచీలో జరిగిన వాల్డై డిస్కషన్ క్లబ్ సదస్సులో మాట్లాడుతూ పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు.'భారత ప్రజలు మా సంబంధాలను ఎప్పటికి మరిచిపోరు. భారత్‌తో మాకు ఎప్పుడూ సమస్యలు లేదా ఉద్రిక్తతలు లేవు. ప్రధాని మోదీ నా స్నేహితుడు. ఆయన చాలా తెలివైన వ్యక్తి. జాతీయవాద దృక్పథం కలిగిన నాయకుడు. తన దేశం కోసం ముందుగా ఆలోచించే నాయకుడు' అంటూ పుతిన్ కొనియాడారు. అంతేకాదు అమెరికా ఒత్తిడిని పట్టించుకోకుండా రష్యా నుంచి భారత్ చమురు దిగుమతులు కొనసాగించడాన్ని పుతిన్ అభినందించారు. 'అమెరికా విధించిన ప్రతీకార సుంకాల వల్ల భారత్‌కు కలిగే నష్టాన్ని, రష్యా నుంచి క్రూడ్ దిగుమతులు సమతుల్యం చేస్తాయి. అదే సమయంలో భారత్ స్వతంత్ర దేశంగా ప్రతిష్ఠను పొందుతుంది. రష్యా చమురు కొనుగోళ్లను భారత్ ఆపితే 9 నుంచి 10 బిలియన్ అమెరికన్ డాలర్ల నష్టాన్ని చవిచూడాల్సి వస్తుంది. ఏ విదేశీ ఒత్తిడికి ప్రధాని నరేంద్ర మోదీ తలొగ్గరని, భారత గౌరవం, వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తిని కాపాడుతారని విశ్వసిస్తున్నా. నాకు ప్రధాని మోదీ బాగా తెలుసు. అలాంటి నిర్ణయం ఆయన ఎప్పుడూ తీసుకోరు' అని పుతిన్ అన్నారు.

# భారీగా పెరిగి భారత్ బొగ్గు ఎగుమతులు! ఏ దేశానికి అమ్ముతుంది? ఎంత ఆదాయ



ఈ సందర్భంగా తమ దేశంలో దొరికే అరుదైన ఖనిజాలతో కూడిన ఓ పెట్టెను ట్రంప్‌నకు బహుకరించారు. ఈ ఖనిజాల్లో పాక్‌లో లభించే అరుదైన రంగురాళ్లు ఉన్నాయి. ఈ విషయానికి సంబంధించిన చిత్రాన్ని వైట్ హౌస్ విడుదలచేసింది. అయితే, ఆ పర్యటన సందర్భంగా.. అరేబియా సముద్రం తీరంలో పాక్ భూభాగంలో ఓ భారీ ఓడరేవును నిర్మించుకోండంటూ ట్రంప్‌కు పాక్ పాలకులు ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. బలూచిస్తాన్‌లో గ్వాదర్ జిల్లాలోని పాస్నీ పట్టణంలో ఈ పోర్టు నిర్మించాలని కోరినట్లు సమాచారం. ఇరాన్ %-% అఫ్గానిస్తాన్ సరిహద్దుల్లోని ఈ వ్యూహాత్మక ప్రాంతంలో పోర్టు నిర్మాణంతో పాకిస్తాన్‌లోని అరుదైన ఖనిజాల తరలింపు సులభతరం కావటమే గాక తన ప్రత్యర్థి దేశమైన ఇరాన్‌కు పక్కలో బల్లెంలా మారవచ్చని అమెరికా.. వ్యూహంగా కనిపిస్తోంది. తన వ్యూహంలో పాకిస్తాన్‌ను ఓ పావుగా అమెరికా వాడుకుంటోంది. పాకిస్తాన్‌లో 17 రకాల రేర్ ఎర్త్ మెటల్స్ నిక్షేపాలున్నాయి. వీటిని వెలికితీయడం పాక్‌కు ఆర్థికంగా తలకు మించిన భారమే. ఫైటర్ జెట్స్, గైడెడ్ క్షిపణులు, ఎలక్ట్రిక్ కార్లు, స్మార్ట్ ఫోన్లలో ఈ ఖనిజాలను ఉపయోగిస్తుంటారు. ఇటీవల యూఎస్‌కు చెందిన స్ట్రాటజిక్ మెటల్స్ సంస్థ 500 మిలియన్ డాలర్లు పాక్‌లో పెట్టుబడి పెట్టేందుకు ఓకే చెప్పింది. దీనిపై పాక్ సైన్యానికి చెందిన ఫ్రాంటియర్ వర్క్స్ సంస్థతో ఎంవోయు కుదుర్చుకుంది. ఇందులో భాగంగా అమెరికా కంపెనీ పాకిస్తాన్‌లో పాలీ మెటాలిక్ రిఫైనరీని ఏర్పాటు చేయనుంది. ఈ ఒప్పందంతో పాక్ నేతలు ఆనందంతో పొంగిపోతున్నారు. తమ ఆర్థిక సమస్యలు తీరిపోతాయని ఆశిస్తున్నారు. అదే సమయంలో భారత్ మీద కోపంగా ఉన్న అమెరికా అధ్యక్షుడిని తమవైపు తిప్పుకోవచ్చనే వ్యూహంతో పాక్ పాలకులు అడుగులు వేస్తున్నారు. భారత ప్రభుత్వం నిర్మిస్తున్న చాబహార్ పోర్టుకు 300 కిలోమీటర్ల దూరంలోనే అమెరికా పోర్టు రానుంది. ఈ ఓడరేవు భారత్‌కు అత్యంత కీలకం. పాకిస్తాన్‌తో సంబంధం లేకుండా అఫ్గానిస్తాన్, సెంట్రల్ ఆసియాకు నౌకలు రాకపోకలు సాగించవచ్చు. చాబహార్ కోసం 2024లో భారత్, ఇరాన్‌లు ఒప్పందంపై సంతకాలు చేశాయి. అయితే ఒకవైపు అమెరికా పెట్టుబడులను స్వీకరిస్తూ.. మరోవైపు ఇప్పటికే చైనాతో దోస్తీచేస్తూ ప్రాజెక్టుల్లో పాలుపంచుకుంటున్న పాకిస్తాన్ వైఖరిని చైనా ఏవిధంగా స్వాగతిస్తుందో వేచిచూడాల్సిందే.